Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9398191920.

సంపుటి : 01 సంచిక : 189 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శనివారం 02-08-2025 పేజీలు :12 వెల :2/-

## కెటీఆర్, జగదీష్ రెడ్డిలకు హైకోర్టులో భారీ ఊరట



హైదరాబాద్: ఫేక్ వీడియోలు సృష్టించి ప్రచారం చేశారని ఎంఎల్సి తీన్మార్ మల్లన్న(చింతపండు నవీన్) ఎంఎల్సి ఎన్నికల సమయంలో కెటిఆర్, జగదీష్ రెడ్డిపై ఫిర్యాదు చేయగా, మేడిపల్లి పోలీసులు అప్పట్లో కేసు నమోదు చేశారు. ఈ కేసు కొట్టి వేయాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, జగదీష్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. శుక్రవారం ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన ధర్మాసనం కెటిఆర్, జగదీష్ రెడ్డిపై నమోదైన కేసును కొట్టివేసింది. పోలీసులు తప్పుడు సెక్షన్లు నమోదు చేశారని, పోలీసులు నమోదు చేసిన సెక్షన్లకు ఎలాంటి ఆధారాలు లేవని కెటిఆర్, జగదీశ్వర రెడ్డి తరపున న్యాయవాది వాదనలు వినిపించారు. సుదీర్ఘ విచారణ అనంతరం ఫేక్ వీడియోలపై ఎలాంటి ఆధారాలు లేవని కేసును కొట్టివేస్తూ ధర్మాసనం తీర్పు వెలువరించింది.

## ఫార్మా భూముల్లో ఫాసిస్ట్ పడగ



హైదరాబాద్ : కాంగ్రెస్ అంటేనే మోసం, ద గా, నయవంచన అన్న నిజం ఫార్మా సిటీ భూముల వ్యవహారంతో మరోసారి తెలిసిందని బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టిఆర్ విమర్శించారు. అధికారంలోకి వస్తే ఫార్మా సిటీని ర ద్దుచేసి భూములను తిరిగి ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభు త్వం, ఇతర అవసరాలకు వాటి ని మళ్లించడం అత్యంత నీచమైన చర్య అని మండిపడ్డారు. అధికారం ఉం దన్న అహంకారంతో ప్రజల అనుమతి లేకుండా భూముల సర్వే జరపాలనుకోవడం ఫాసిస్టు చర్య అని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మా భూము లు మాగ్గావాలె అని మర్లవడ్డ రైతులపై అక్రమ కేసులు పెడుతున్న రేవంత్ రాక్షసత్వాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఫార్మా రైతులను నిలువునా ముంచి అనుముల అన్నదమ్ముల కోసమే ఫ్యూచర్ సిటీని రేవంత్ రెడ్డి నిర్మిస్తున్నారని కెటిఆర్ విమర్శించారు. అడుగడుగునా

మిగతా 2లో

## జర్నలిజం ముసుగులో

# అరాచకం



- క్షీణిస్తున్న జర్నలిస్టుల విశ్వసనీయతపై సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన
- నిజమైన జర్నలిస్టులు ఆత్మపరిశీలన చేసుకోవాలని పిలుపు
- జర్నలిజం ముసుగులో కొందరు దేశద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆరోపణ
- ప్రభుత్వ పనితీరుపై విమర్శలను స్వీకరిస్తామని, తప్పులు సరిదిద్దుకుంటామని వెల్లడి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గతంలో జర్నలిస్టులను ఎంతో గౌరవించేవాళ్లం. వారి నుంచి సలహాలు, సూచనలు తీసుకుని ఎంతో హోంవర్క్ చేసి మాట్లాడేవాళ్లం. కానీ నేటి వింత పోకడల వల్ల ఆ పరిస్థితి మారింది. కొందరు సోషల్ మీడియా ముసుగులో పాకిస్థాన్ ఏజెంట్లుగా పనిచేస్తూ దేశ భద్రతకే ప్రమాదకరంగా మారుతున్నారు" అని హెచ్చరించారు. ఇలాంటి చర్యలను అరికట్టకపోతే సమాజానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు.ప్రజా సమస్యల పట్ల నిబద్ధతతో పనిచేసే పత్రికలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. "మసాలా వార్తలు, గాసిప్‌లు రాసే వాణిజ్య పత్రికలకు దీటుగా 'నవ తెలంగాణ' పత్రికకు కూడా ప్రభుత్వ ప్రకటనలు సమానంగా ఇవ్వాలి" అని అక్కడే ఉన్న మంత్రికి ఆయన సూచించారు. ప్రజాపక్షం వహించే మీడియా సంస్థలను బ్యాలెన్స్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో కమ్యూనిస్టుల పాత్రను ఆయన ఉప్పుతో పోల్చారు. "ఏ వంటకంలో ఎన్ని మసాలాలు వేసినా ఉప్పు లేకపోతే రుచి రాదు. అలాగే ప్రజా సమస్యలపై ఎర్రజెండా గొంతు వినిపించినప్పుడే ప్రజలకు నమ్మకం కలుగుతుంది" అని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం మంచి పనులు చేస్తే మైకులో చెప్పాలని, తప్పులు చేస్తే చెవిలో చెప్పకపోయినా పర్వాలేదని, పత్రికల్లో రాస్తే వాటిని స్వీకరించి సరిదిద్దుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిసి పనిచేస్తే ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన ఆకాంక్షించారు.

హైదరాబాద్: సీనియర్ పాత్రికేయులు రాసిన విశ్లేషణలు మాకెంతో ఉపయోగపడతాయని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి

మిగతా 2లో

జర్నలిజం ముసుగులో కొందరు దేశద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆరోపణ ప్రభుత్వ పనితీరుపై విమర్శలను స్వీకరిస్తామని, తప్పులు సరిదిద్దుకుంటామని వెల్లడి ప్రస్తుతం రాజకీయ నాయకుల విశ్వసనీయత ఎంత వేగంగా పడిపోతోందో, జర్నలిస్టుల విశ్వసనీయత కూడా అదే స్థాయిలో పడిపోతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు సొంతంగా పత్రికలు, ప్రసార సాధనాలు ఏర్పాటు చేసుకోవడమే ఈ దుస్థితికి కారణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 'నవ తెలంగాణ' దినపత్రిక ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, నిజమైన జర్నలిస్టులు ఇకనైనా ఒక లక్ష్మణరేఖ గీసుకోవాలని, జర్నలిజం ముసుగులో అరాచకం సృష్టిస్తున్న వారిని వేరుచేయాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు.



## ఆపరేషన్ సిందూర్' తర్వాత పాక్ కొత్త వ్యూహం...

జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలను పునరుద్ధరించేందుకు పాకిస్థాన్ మరోసారి భారీ కుట్రకు తెరలేపింది. భారత బలగాల దాడుల్లో దెబ్బతిన్న ఉగ్రవాద శిబిరాలను తిరిగి నిర్మిస్తోందని, ఇందుకోసం పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)ను వేదికగా చేసుకుందని భారత ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) సంచలన నివేదిక వెల్లడించింది. పీవోకేలో దాదాపు 15 కొత్త ఉగ్ర శిబిరాలు, చొరబాట్లకు ఉపయోగించే ల్యాంచ్ ప్యాడ్‌లను నిర్మిస్తున్నట్లు స్పష్టం చేసింది.
గత ఏప్రిల్‌లో పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' పాకిస్థాన్‌లోని ఉగ్రవాద నెట్‌వర్క్‌ను తీవ్రంగా దెబ్బతీసింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా బహవల్‌పూర్‌లోని జైషే మహ్మద్ ప్రధాన కార్యాలయం, మురిద్కేలోని లష్కరే తోయిబా శిక్షణా కేంద్రం వంటి కీలక స్థావరాలను భారత బలగాలు ధ్వంసం చేశాయి. ఈ నష్టం నుంచి తేరుకునేందుకు పాక్ ఆర్మీ, నిఘా సంస్థ ఐఎస్ఐ ఇప్పుడు కొత్త వ్యూహంతో ముందుకు సాగుతున్నాయని ఐబీ నివేదిక పేర్కొంది.ఈసారి ఉగ్ర శిబిరాలను పాత ప్రదేశాల్లో కాకుండా పాకిస్థాన్ సైనిక స్థావరాలకు సమీపంలో నిర్మిస్తున్నారు. భారత బలగాలు సులభంగా దాడి చేయలేని ప్రాంతాలను ఎంచుకుంటున్నారని నిఘా వర్గాలు తెలిపాయి. అంతేకాకుండా, భారత నిఘా ఏజెన్సీల రాడార్లకు చిక్కకుండా ఉండేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుతున్నారు. శిబిరాల్లో ఉగ్రవాదుల సంఖ్యను కూడా పరిమితం చేస్తున్నారు. ప్రతి క్యాంపు లేదా ల్యాంచ్ ప్యాడ్‌లో

మిగతా 2లో



2లో

## ఫాల్కన్ స్కామ్‌లో ఆస్తులు అటాచ్

- బిజెపి కోసం ఇసి ఓట్ల చోరీ
- రుజువు చేయడానికి ఆటంబాంబు లాంటి ఆధారాలు మాదగ్గర ఉన్నాయి

## అణుబాంబులాంటి ఆధారాలున్నాయి



న్యూఢిల్లీ : కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి విరుచుకుపడ్డారు. బీజేపీ కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించిన ఆయన , దాన్ని రుజువు చేసేందుకు తమ వద్ద అణుబాంబు లాంటి ఆధారాలు ఉన్నాయని చెప్పారు. ఈ ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. రాహుల్ మాటలను పట్టించుకోవాల్సిన పనిలేదని తెలిపింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవర ణ (ఎస్ఐఆర్) ప్రక్రియ చేపట్టిన సంగతి తెలిసిందే. అనంతరం ముసాయిదా ఓటరు జాబితాను ఈసీ శుక్రవారం వి డుదల చేసింది. అయితే ఈ ప్రక్రియను ముందునుంచీ వ్య తిరేకిస్తున్న కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. " రాష్ట్ర స్థాయి నుంచి ఓట్ల చౌర్యం జరుగుతోందని మేం ఎప్పటి నుంచో అనుమానిస్తున్నాం. మధ్యప్రదేశ్, మహారాష్ట్రతోపాటు లోక్‌సభలో ఎన్నికల్లోనూ అక్రమాలు జరిగాయి.ఓటరు సవరణ చేపట్టి కోట్లాది మంది కొత్త ఓటర్లను అదనంగా చేరుస్తున్నారు. దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేస్తే

మిగతా 2లో



2

## భారత్ సహా 70 దేశాలపై సుంకాల మోత అమలు



2

## సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నిక

# జర్నలిజం ముసుగులో అరాచకం..

తెలిపారు. వార్తా కథనాలను నిశితంగా గమనిస్తూ ఉంటానని అన్నారు. బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నవ తెలంగాణ దినపత్రిక పదో వార్షికోత్సవాల్లో సిఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ ప్రసంగించారు. పరిపాలనపై పట్టు సాధించాలంటే విశ్లేషణలు చదవాలని, అన్ని అంశాలు ఒకే చోట క్రోడీకరించి విశ్లేషణలు రాయడం ఎంతో ఉపయోగకరమని తెలియజేశారు.తప్పు చేసేవాళ్లను గద్దె దించడంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారని చెప్పారు. అబద్ధాల ప్రాతిపదికన రాజకీయాలు చేయకూడదని నిర్ణయించుకున్నానని, ఎవరైనా బాగా నమ్మితేనే.. మోసం చేస్తారని పేర్కొన్నారు. కమ్యూనిస్టులు ఉప్పులాంటి వారు..ఎన్ని మసాలాలు ఉన్నా.. ఉప్పు లేకపోతే వంటకు రుచి రాదని, సమస్యలు పరిష్కారం కోసం కమ్యూనిస్టులు పోరాడతారని ప్రశంసించారు.

# అణుబాంబులాంటి ఆధారాలున్నాయి

ఈసీ గురించి బయటపడింది. ఆర్నెలల పాటు మేం సొంతంగా దర్యాప్తు జరిపి ఆటమ్ బాంబు లాంటి ఆధారాలను గుర్తించాం. ఆ బాంబు పేలిన రోజు ఎన్నికల సంఘం దాక్కోవడానికి అవకాశమే ఉండదు " అని కాంగ్రెస్ ఎంపీ ఆరోపించారు. బీజేపీ కోసమే ఈసీ ఈ ఓట్ల చోరీకి పాల్పడుతోందని రాహుల్ మండిపడ్డారు. "ఇది దేశ ద్రోహం కంటే తక్కువేం కాదు. దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఏ ఒక్కరినీ మేం వదిలిపెట్టేది లేదు. అధికారులు రిటైర్ అయినా, ఎక్కడ దాక్కొన్నా మేం కనిపెడతాం" అని విపక్ష నేత హెచ్చరించారు.

ఆ మాటలు పట్టించుకోవద్దు : ఈసీ

ఓట్ల చౌర్యంపై రాహుల్‌తోపాటు విపక్షాలు చేస్తోన్న ఆరోపణలు కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రంగా ఖండించింది. అవన్నీ నిరాధార ఆరోపణలేనని తేల్చి చెప్పింది. ఇలా రోజూ వచ్చే బెదిరింపులను తాము పట్టించుకోబోమని తెలిపింది. రాహుల్ లాంటి వారు చేస్తోన్న బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను పట్టించుకోనక్కర్లేదని తమ అధికారులకు చెప్పామని ఈసీ స్పష్టం చేసింది. పారదర్శకంగా పనిచేస్తూనే ఆరోపణలను విస్మరించాలని అధికారులకు సూచించింది.

# భారత్ సహా 70 దేశాలపై సుంకాల మోత అమలు

%భారత్‌పై అమెరికా పాతిక శాతం సుంకాలకు ఆమోద ముద్ర ఖరారు సంబంధిత కీలక వివరణాత్మక ప్రకటనను వైట్‌హౌస్ అధికార వర్గాలు విడుదల చేశాయి. ట్రంప్ ప్రకటించినట్లు ఆగస్టు 1 నుంచి (శుక్రవారం) భారత్‌పై సుంకాలు, పెనాల్టీలు అమలులోకి వచ్చాయి. వైట్‌హౌస్ నుంచి కార్యనిర్వాహక ఉత్తర్వులను వెలువరించారు. ప్రపంచవ్యాప్తంగా పలుదేశాల నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే సరుకులపై ఏ స్థాయిలో సుంకాలు ఉంటాయనేది వివరించారు. ఈ క్రమంలోనే భారతదేశంపై పాతిక శాతం టారీఫ్‌ల విధింపు ప్రస్తావన ఉంది. దాదాపుగా 70 దేశాలపై ట్రంప్ భారీ సుంకాలు తుది గడువు తరువాత అమలులోకి వచ్చాయి. పరస్పర సవరిత టారీఫ్ రేట్ల పేరిట కార్యనిర్వాహక ఆదేశాలు వెలువరించారు. భారత్‌పై పాతిక శాతం సుంకాల మోతలో ట్రంప్ ప్రకటిత పెనాల్టీ విషయం ఇప్పటి ఉత్తర్వులలో పొందుపర్చలేదు.

ఆగస్టు 1 కొత్త సుంకాలవిధింపు తేదీ. ఇక ఈ మేరకు వసూళ్లు ఈ నెల 7వ తేదీ నుంచి చేపడుతారు. అయితే అమెరికాకు ఇంతకు ముందుగానే రవాణాకు అనుమతి తీసుకుని రవాణా దశలో ఉన్న భారతీయ సరుకులపై అక్టోబర్ 5 వరకూ తాజా సుంకాల భారం పడదని వెల్లడించారు. పలు సరుకులు సముద్ర మార్గాల ద్వారా రవాణా దశలో ఉన్నాయి. వీటికి అమెరికాలో ఏ స్థాయి సుంకాలతో అనుమతించాల్సి ఉంటుంది? అంతకు ముందటి ఆర్డర్ల పరిస్థితి ఏమిటీ? అనే విషయాలు ఇప్పుడు యుఎస్ కస్టమ్స్ అధికారులకు చిక్కులు తెచ్చిపెట్టేలా ఉన్నాయని ఆసియా సొసైటీ పాలసీ ఇనిస్టూట్ (ఎఎస్‌పిఐ) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ , అమెరికా మాజీ వాణిజ్య సహాయక ప్రతినిధి వెండీ కట్లర్ తెలిపారు. భారత్‌పై తమ నిరసనను ట్రంప్ ఎప్పుడూ ఎక్కువగా తన ట్రూత్ సోషల్ మీడియా స్పందనల ద్వారా వెలువరిస్తున్నారు.

అధికారిక ముద్ర వీటికి ఏ మేరకు ఉంటుందనేది కీలకంఅని కట్లర్ తెలిపారు. దాదాపుగా ఈ నెల చివరి వరకూ వచ్చే భారతీయ సరుకులకు పాత సుంకాలే ఉంటాయని, ఈ మేరకు వెసులుబాట్లు కల్పించే వీలుందని భారతీయ ఎగుమతుల సంస్థల సమాఖ్య (ఫిఫో) డైరెక్టర్ జనరల్ అజయ్ సహాయ్ చెప్పారు.మొత్తం మీద ఈ నెల 7 వరకూ పలు సరుకులపై అదనపు భారం పడకపోవచ్చు అన్నారు. ఇక తాజా సుంకాల తరుణంలో సరుకులను పొందే పలు అమెరికా కంపెనీలు కూడా చిక్కులు ఎదుర్కొంటాయి. వాటికి సరఫరాలపై క్రమేపీ అనిశ్చితత నెలకొనే అవకాశం కూడా ఉంది.

# ఫార్మా భూముల్లో ఫాసిస్ట్ పడగ

అన్నదాతలు మర్లపడుతున్నా, ఏకంగా ఎంఎల్ఎల ఇళ్లు ముట్టడిస్తున్నా ముఖ్యమంత్రి రేవంత్‌కి బుద్ధి రావడం లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. చట్టప్రకారం భూములను తిరిగి పొందే హక్కు ఉన్న రైతులతో ప్రభుత్వం ఎందుకు చర్చించడం లేదని ప్రశ్నించారు. ఓవైపు ఫార్మా సిటీ రద్దు చేస్తున్నట్టు ప్రకటించి, మరోవైపు కొనసాగిస్తామని హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన రేవంత్ ప్రభుత్వం, అటు ప్రజలను, ఇటు న్యాయస్థానాలను మోసం చేసిందని అన్నారు. ఫార్మా సిటీ రద్దయితే తమ భూములు తిరిగి వస్తాయని ఆశపడ్డ రైతుల నోట్లో మట్టికొడుతున్న రేవంత్ రెడ్డికి కర్రుగాల్చి వాతపెట్టేందుకు అన్నదాతలు సిద్ధంగా ఉన్నారని కెటిఆర్ హెచ్చరించారు.

లగచర్ల గిరిజన రైతుల భూములు, కంచె గచ్చిబౌలి అటవీ భూములు, అనుముల బ్రదర్స్ కోసం ఇప్పుడు ఫార్మాసిటీ అన్నదాతల భూములను చెరబట్టే పన్నాగాల దాకా..రేవంత్ పాపాల పుట్ట రోజురోజుకూ పెరిగిపోతూనే ఉందని కెటిఆర్ అన్నారు. అబద్ధపు హామీలు ఇవ్వడం, యథేచ్ఛగా చట్టాలను ఉల్లంఘించడం, ప్రశ్నించిన వారిని వేధించడం, సిగ్గులేకుండా భూ కబ్జాలు చేయడమే మూల స్తంభాలుగా రేవంత్ ప్రభుత్వ పాలన నడుస్తుందని మండిపడ్డారు. అంతరించి పోయాయని అనుకున్న రాబందులు కాంగ్రెస్ నేతల రూపంలో తెలంగాణ ప్రజలను పీక్కు తింటున్నాయని చెప్పారు. దోస్తులకు దోచిపెట్టేందుకు చీకటి ఒప్పందాలతో తెరపైకి తెచ్చిన ఫ్యూచర్ సిటీకి అక్రమంగా భూములు కేటాయిస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. భూములు తిరిగి ఇచ్చేవరకు రైతుల పక్షాన బిఆర్ఎస్ ఉద్యమిస్తుందని కెటిఆర్ స్పష్టం చేశారు.

# 100 రోజుల్లో 12 మంది ఉగ్రవాదులు హతం

%పహల్గాం ఉగ్రదాడి తర్వాత భద్రతా బలగాలు ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలను ముమ్మరంగా నిర్వహిస్తున్నాయి. వరుస ఆపరేషన్లలో ఉగ్రవాదులను మట్టుపెడుతున్నాయి. ఆ దాడి జరిగి100 రోజులు కాగా, ఇప్పటివరకు 12 మంది ఉగ్రవాదులను భద్రతా బలగాలు హతమార్చాయి. వారిలో ఆరుగురు పాకిస్థానీ ఉగ్రవాదులు ఉన్నారని, సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మిగిలిన ఆరుగురికి కూడా జమ్ముకశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాద దాడులతో సంబంధం ఉందని పేర్కొన్నాయి. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడి జరిగింది. దానికి ప్రతీకారంగా మే7న ఆపరేషన్ సింధూర్ ప్రారంభించి భారత్ బదులిచ్చింది. తరువాత ఉగ్రవాదులను జల్లెడ పట్టేందుకు పలు ఆపరేషన్లు నిర్వహించింది. వాటిలో మహాదేవ్ ఎంతో కీలకమైంది. ఆ ఆపరేషన్‌లో పహల్గా ఘటన బాధ్యులు హతమయ్యారని కేంద్రం ప్రకటించింది.మరోవైపు శివశక్తి ఆపరేషన్‌లో మరో ఇద్దరు హతమయ్యారు. మే 15న షోపియాన్ లోకి కెల్లర్ అడవుల్లో మరో ముగ్గురు , నాదెర్ ప్రాంతంలో ఇంకో ముగ్గురు ఉగ్రవాదులను మట్టుపెట్టారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పహల్గాం కుట్రదారులను, ఆపరేషన్ మహాదేవ్ ద్వారా నాటి ఊచకోతలో పాల్గొన్న ముష్కరులను హతమార్చామని



ఇటీవల పార్లమెంట్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ సిందూర్‌లో భారత దళాలు, సరిహద్దు నుంచి 100 కిమీ దూరంలో ఉన్న పాక్ లక్ష్యాలపై దాడి చేశాయని చెప్పారు. మనబలగాలు విసిరిన పంజా దెబ్బకు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. పహల్గాం సంఘటనకు ముందు పీఓకే లోని 42 లాంచ్ ప్యాడ్లలో 110 నుంచి 130 మంది వరకు ఉగ్రవాదులు ఉన్నారని నిఘా వర్గాలు వెల్లడించాయి. కశ్మీర్‌లో 70 నుంచి 75 మంది చురుగ్గా ఉన్నారని , జమ్ము, రాజౌరీ, పూంచ్‌ల్లో 60 నుంచి 65 మంది ఉగ్రవాదుల కదలికలను గుర్తించినట్టు పేర్కొన్నాయి.

# ముఖ గుర్తింపుతో టీచర్ల హాజరు



హైదరాబాద్ :రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు ముఖ గుర్తింపు (ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం (ఎఫ్ఆర్ఎస్)) హాజరు విధానం శుక్రవారం నుంచి అమలులోకి వచ్చింది. పా ఠశాల విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వర్తిం చే ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందికి తొలి రోజు ఎఫ్ఆర్ఎస్ వి ధానంలో హాజరు నమోదు చేసుకున్నారు. విద్యాశాఖ పరిధిలో ప్ర భుత్వ పాఠశాలలు మొత్తం 24,973 ఉండగా అందులో బోధన, బో ధనేతర సిబ్బంది కలిపి మొత్తం 1,28,760 మంది ఉన్నారు. కాగా శుక్రవారం ముఖ గుర్తింపు హాజరు యాప్(ఎఫ్ఆర్ఎస్) ద్వారా 96,327 (75 శాతం) మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో 89,922 (93.3 శాతం) మంది తమ హాజరును ముఖ గుర్తింపు హాజరు యాప్ ద్వారా నమోదు చేసుకున్నారు. కొన్ని జిల్లాలను పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసి అమలు చేశారు. ఆయా చోట్ల సత్ఫలితాలు ఇవ్వడంతో అన్ని జిల్లాల్లో చేపట్టాలని నిర్ణయించారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికే విద్యార్థులకు ముఖ గుర్తింపు హాజరు తీసుకుంటున్నారు. అందుకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ (డిఎస్‌ఇ ఎఫ్ఆర్ఎస్) యాప్‌ను వినియోగిస్తున్నారు. ఇదే యాప్ ద్వారా హెచ్‌ఎంలు, టీచర్ల, నాన్ టీచింగ్ ఉద్యోగుల ముఖ గుర్తింపు హాజరు అమలు చేస్తున్నారు. హెచ్‌ఎంలు తమ సెల్‌ఫోన్‌లోని డిఎస్‌ఇ యాప్‌లో టీచర్ మాడ్యూల్ టీచర్లకు, నాన్‌టీచింగ్ మాడ్యూల్‌లో నాన్‌టీచింగ్ సిబ్బందికి రిజిస్ట్రేషన్ చేయాలి. ఫొటో తీసి వారి వివరాలు, పాఠశాల సమయం తదితర వివరాలు అప్‌లోడ్ చేయాలి. రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక టీచర్లు, నాన్‌టీచింగ్ సిబ్బంది తమతమ సెల్‌ఫోన్లలో సంబంధిత యాప్‌లో ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ తీసుకోవచ్చు.

## ఆపరేషన్ సిందూర్' తర్వాత పాక్ కొత్త వ్యూహం...

20 నుంచి 25 మందికి మించి ఉగ్రవాదులు ఉండకుండా జాగ్రత్త పడుతున్నారు.ఈ కుట్రలో భాగంగా లష్కరే తోయిబా, జైషే మహ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి ఉగ్ర సంస్థలన్నీ కలిసికట్టుగా పనిచేస్తున్నాయని, పాక్ అధికారులు వీటికి పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిసింది. పాకిస్థాన్‌లో కొత్తగా ఉగ్రవాదుల రిక్రూట్‌మెంట్‌ను భారీగా చేపట్టినప్పటికీ, జమ్మూకశ్మీర్‌లో స్థానికులను నియమించుకోవడం మాత్రం వారికి కష్టంగా మారింది. భారత ఏజెన్సీలు అప్రమత్తంగా ఉండటంతో స్థానిక నియామకాలు పూర్తిగా నిలిచిపోయాయి.

'ఆపరేషన్ సిందూర్' ఇంకా కొనసాగుతోందని, పాకిస్థాన్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ప్రధాని నరేంద్ర మోదీ గతంలోనే హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పీవోకేలో పెరుగుతున్న ఉగ్ర కదలికలపై భారత భద్రతా దళాలు పూర్తి అప్రమత్తతతో ఉన్నాయి.

## ఫాల్కన్ స్కామ్‌లో ఆస్తులు అటాచ్

హైదరాబాద్ : ఫాల్కన్ స్కామ్ కేసులో ఇడి దూకుడు పెం చింది. ఈ కేసులో క్యాపిటల్ ప్రొటక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌పై ఇడి దర్యాప్తులో భాగంగా రూ.18.14 కోట్ల విలువైన 12 స్థిరాస్తులను అటాచ్ చేస్తున్నట్లుగా ఇడి పేర్కొంది. అమర్‌దీప్ కుమార్ నేతృత్వంలోని మెస్స ర్స్ క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ రూ.792 కోట్లు మోసం చేసినట్లుగా ఇడి విచారణలో గుర్తించింది. ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ పేరిట క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ప్రజలను మోసం చేసినట్లుగా ఇడి అభియోగాలను మోపింది. మోసపూరితంగా పొందిన నిధులతో నిందితులు అనేక కంపెనీల ఈక్విటీ షేర్లలో పెట్టుబడిగా ఉపయోగించారని, కంపెనీలకు రుణాలు, ప్రైవేట్ జెట్ విమానం కొనుగోలు, క్యాసినోలలో పెట్టుబడులు పెట్టారని అమర్‌దీప్ కుమార్, అతడి కుటుంబసభ్యుల పేరిట స్థిరాస్తులు కొనుగోలు చేశారని ఇడి దర్యా ప్తులో తేలింది. ఇడి అటాచ్ చేసిన స్థిరాస్తులు అమర్‌దీప్ కుమార్, అతడి కుటుంబసభ్యులు, మెస్సర్స్ రెట్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్, మెస్సర్స్ రెట్ హెర్బల్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట ఉన్నాయి.మార్చి 7వ తేదీన సోదాలు నిర్వహించిన సందర్భంగా అమర్‌దీప్ కుమార్ కొనుగోలు చేసిన ప్రైవే ట్ జెట్ 'హాకర్ 800ఎ'ను ఇడి స్వాధీనం చేసుకుంది. ఫాల్కన్ కంపెనీ దేశవ్యాప్తంగా 7056 మంది నుంచి దాదాపు 4,215 కోట్లను సేకరించింది. అయితే వీటిలో 792 కోట్లు 4065 మందికి తిరిగి చెల్లించక పోవడంతో మోసం జరిగినట్లు తేలింది. ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ యాప్ అభివృద్ధి చేశారు. నకిలీ డీల్స్, నకిలీ రసీదులు, నకిలీ ఒప్పందాలు! మొత్తం నకిలీ స్కెచ్‌తోనే డబ్బులు వసూలు చేశారు. తొలుత హైదరాబాద్‌లో కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాత వాటిని ఆర్థిక నేరాల విభాగానికి అప్పగించారు. తర్వాత కేసును సిఐడికి అప్పగించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఫాల్కన్ కంపెనీపై 8 కేసులు నమోదై ఉన్నాయి. అసాధ్యమైన లాభాలు వాగ్దానం చేసే ఆన్‌లైన్ స్కీమ్‌లను నమ్మవద్దని పోలీసులు చెబుతున్నారు. సాంకేతికతను వాడుకుంటూ మోసాలు చేసే వాటిని ముందుగానే గుర్తించాలంటున్నారు. డబ్బు పెట్టుబడి పెట్టే ముందు ధృవీకరణ చేయడం తప్పనిసరి అంటున్నారు హెచ్చరిస్తున్నారు.

## సెక్రెటేరియేట్ సందర్శకులకు ఈ -పాస్



రాష్ట్ర సచివాలయంలోకి సందర్శకుల ఎంట్రీకి ఈ -పాస్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ విధానం విజిటర్ ఈ పాస్ మేనేజ్ మెంట్ సిస్టమ్ ఈ రోజు నుంచి అమలులోకి వచ్చింది. ఇకపై సచివాలయంలోకి నిత్యం ఎంత మంది సందర్శకులు ప్రవేశిస్తున్నారు, ఏఏ ప్రభుత్వ శాఖల వద్దకు ఎంత మంది సందర్శకులు వెళ్తున్నారనే వివరాలు స్పష్టం అయ్యే అవకాశం ఉంది. కొత్త సచివాలయం నిర్మాణం పూర్తి అయ్యాక గత ప్రభుత్వం సచివాలయంలోకి సందర్శకులను, మీడియా ప్రతినిధులను అనుమతించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎల్బీ స్టేడియంలో ప్రమాణ స్వీకారం రోజు నుంచి సచివాలయంలో మీడియాను, సందర్శకులను అనుమతిస్తున్నారు. అయితే ఇటీవల కాలంలోసచివాలయంలోకి సందర్శకుల తాకిడితో పాటు వాహనాల రాకపోకల సంఖ్య గణనీయంగా పెరిగిపోయింది. వాహనాలను భద్రతా తనిఖీలు నిర్వహించడం కూడా గగనంగా మారింది. అందరూ విఐపిలకు సంబంధించిన వారు కావడం వల్ల వారి వాహనాలను నిలిపితేనే కసురుకునే పరిస్థితులను భద్రతాసిబ్బంది ఎదుర్కొంటున్నారు. సచివాలయంలో మంత్రులఅ వద్దకు వచ్చే పెద్దలు కొందరు వాహన భద్రత ప్రమాణాలు పాటించకపోవడం గమనార్హం. ఎవ్వరిని నొప్పించకుండా భద్రతా సిబ్బంది తమ విధులను నిర్వహిస్తున్నప్పటికీ అప్పుడప్పుడు మంత్రుల పేషీల నుంచి వారికి మందలింపులు ఎదుర్కొనక తప్పడంలేదు. సచివాలయంలో పార్కింగ్ స్థలానికి మించి వాహనాల సంఖ్య ఎక్కువగా ఉండడం వల్ల సచివాలయం భద్రతాసిబ్బందికి కూడా ఇబ్బందికరంగా మారింది.

## సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నిక

%భారత 17వ ఉపరాష్ట్రపతి ఎన్నిక సెప్టెంబర్ 9న జరుగుతుంది. కేంద్ర ఎన్నికల సంఘం ఉపరాష్ట్రపతి ఎన్నికల షెడ్యూల్ ను శుక్రవారం నాడు ప్రకటించింది. జగదీప్ ధన్కడ్ తన పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో ఈ ఎన్నికల ప్రకటన విడుదలైంది. ఉప రాష్ట్రపతి ఎన్నికల నోటిఫికేషన్ ఆగస్టు 7న జారీ అవుతుంది. ఆగస్టు 21న నామినేషన్ దాఖలుకు చివరి తేదీ. ఆగస్టు 22న నీమినేషన్లను పరిశీలిస్తారు. ఆగస్టు 25వ తేదీ వరకూ నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చు. సెప్టెంబర్ 9న ఎన్నిక జరుగుతుంది. అదేరోజు ఓట్ల లెక్కింపు పూర్తి చేసిన ఫలితాన్ని ప్రకటిస్తారు. 1952 రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికల చట్టం, రాజ్యాంగం ప్రకారం ఎన్నికల కమిషన్ ఉపరాష్ట్రపతి పదవి ఏ కారణంగా

నైనా ఖాళీ అయిన పక్షంలో వీలైనంత త్వరగా భర్తీ చేయాల్సి ఉంది.ఈ ఎన్నికల కోసం ఎలక్టోరల్ కాలేజీలో 788 మంది పార్లమెంటు సభ్యులు ఉన్నారు. వీరిలో 233 మంది ఎన్నికైన వారు, 12 మంది నామినేటెడ్ రాజ్యసభ సభ్యులు, 543 మంది ఎన్నికైన లోక్ సభ సభ్యులు ఉన్నారు.రాజ్యసభలో ఐదు ఖాళీలు, లోక్ సభలో ఒక ఖాళీ కారణంగా ఎలక్టోరల్ కాలేజీ సభ్యుల సంఖ్య 782కు చేరుకుంది. ఒక సభ్యుడికి ఒక ఓటు ఉంటుంది. ప్రతి ఓటుకూ సమాన విలువ ఉంటుంది. ఎన్నికలు దామాషా ప్రాతినిధ్య వ్యవస్థ ద్వారా నిర్వహించబడతాయి.

## లోకేష్ సాగు నీటి జలాలపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు: హరీష్ రావు

హైదరాబాద్: బనకచర్ల ప్రాజెక్టును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డుకోవట్లేదని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు (%ఝితీఅంష్ర ఞశీ%) తెలిపారు. బనకచర్లపై ఎపి ప్రభుత్వం బలవంతంగా ముందుకెళ్తుందని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్ లో హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ..బనకచర్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెదవులు మూసుకున్నాయని విమర్శించారు. బనకచర్ల ప్రాజెక్టు కట్టి తీరుతామని ఎపి మంత్రి నారా లోకేష్ అంటున్నారని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి, కేంద్రం చేతిలో ఉందన్న ధైర్యంతో ఎపి ప్రభుత్వం ఉందని ఎద్దేవ చేశారు. బనకచర్ల ప్రాజెక్టు సిఎం, మంత్రులు ఎందుకు నోరు విప్పట్లేదు? అని హరీష్ రావు ప్రశ్నించారు. ఎపితో రేవంత్ సర్కార్ లోపాకారి ఒప్పందం చేసుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.సాగు నీటి జలాలపై అవగాహన లేకుండా లోకేష్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రేవంత్ ను చూసుకునే లోకేష్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. కాళేశ్వరం అడ్డుకునేందుకు ఎపి సిఎం చంద్రబాబు కేంద్రానికి ఏడుసార్లు లేఖలు (%వావజవఅ శ్రీవ్‌వతీం జవత్‌వతీ%) రాశారని తెలియజేశారు. ఎవరడ్డు వచ్చినా బనకచర్ల- గోదావరి ప్రాజెక్టును అడ్డుకొని తీరుతాం అని బనకచర్ల- గోదావరి ప్రాజెక్టును ఎలా అడ్డుకోవాలో తమకు తెలుసు అని అన్నారు. తాము ప్రాంతీయ విద్వేశాలు రెచ్చగొడుతున్నామని అంటున్నారని ధ్వజమెత్తారు. గతంలో బాబ్లీ, ఆల్మటికి వ్యతిరేఖంగా గతంలో చంద్రబాబు కొట్లాడారని, గతంలో చంద్రబాబు కొట్లాడింది విద్వేషాలు రెచ్చగొట్టడానికేనా? అని హరీష్ రావు ప్రశ్నించారు.

## అక్రమ మైనింగ్‌పై వికారాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్ కొరడా - ఐదు ట్రాక్టర్లు, రెండు జేసీబీలు సీజ్ చేశామన్న జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి...



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..వికారాబాద్ జిల్లాలోని పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లాల్ సింగ్ తండా శివారులో అక్రమ ఎర్ర రాయి తవ్వకాలపై జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు ఈ రోజు మెరుపు దాడి చేసి అక్రమంగా తవ్విన ఎర్ర రాయిని కర్ణాటక రాష్ట్రానికి తరలించడానికి సిద్ధంగా ఉన్న ఐదు ట్రాక్టర్లు, తవ్వకాలకు ఉపయోగిస్తున్న రెండు జేసీబీలను జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకొని సీజ్ చేసి, వారిపై పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి తెలిపారు

ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక, రాతి, మట్టి, ఇతర ఖనిజాలను అక్రమంగా తవ్వడం, తరలించడం తీవ్రమైన నేరమని హెచ్చరించారు. అటువంటి కార్యకలాపాలకు పాల్పడేవారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి, తక్షణమే స్పందించి మానవత్వం చాటుకున్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్





సత్యమేవ జయతే .వికారాబాద్‌వికారాబాద్ నియోజకవర్గంలోని ధారూర్ లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ముగించుకుని అనంతగిరి గుట్ట మీదుగా వికారాబాద్ వస్తున్న స్పీకర్ ప్రసాద్ కుమార్ గారికి అనంతగిరి గుట్ట దిగువన బైక్ యాక్సిడెంట్ అయి రోడ్డు పక్కన పడి ఉన్న వ్యక్తిని గుర్తించి వెనువెంటనే కాన్వాయ్ ను ఆపి వాహనం దిగారు. బాధితుడిని పరామర్శించి అవసరమైన ప్రథమ చికిత్స అందించాలని తన సెక్యూరిటీ సిబ్బందికి సూచించారు.అంంబులెన్స్ ను పిలిపించి గాయపడ్డ వ్యక్తిని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని స్థానిక పోలీసులను స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు ఆదేశించారు.ప్రమాద ఘటన చూసిన వెంటనే సభాపతి గారు కాన్వాయ్ ను ఆపడం, ఆయన స్పందించిన తీరు, బాధితుడికి ఆస్పత్రిలో మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించడాన్ని చూసిన ప్రత్యక్ష సాక్షులు సభాపతి గారిని ప్రశంసించారు.

## చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి.



సత్యమేవ జయతే/హత్నూర: చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు హత్నూర ఎస్ఐ శ్రీధర్ రెడ్డి తెలిపారు. వివరాల ప్రకారం జూలై 30న హత్నూర మండలం కాసాల గ్రామ శివారులోని జోగిపేట్-నర్సాపూర్ ప్రధాన రోడ్డుపై గుర్తు తెలియని వాహనం బిక్షాటన చేస్తున్న గుర్తుతెలియని వ్యక్తిని ఢీ కొని తీవ్ర రక్తస్రావం కావడడంతో సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని,పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు తెలిపారు. మృతుడు దౌల్తాబాద్ లో భిక్షాటన చేసుకుంటూ తిరిగేవాడని, మృతుడి వయసు సుమారు 60 సం,లు గీతల టీ షార్టు లుంగీ ధరించి ఉన్నట్లు పేర్కొన్నారు.కాసాల గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వప్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# చిరు వ్యాపారులకు న్యాయం చేయండి...కార్పోరేటర్ జగన్

### = మున్సిపల్ అధికారులకు సూచించిన కార్పోరేటర్..

సత్యమేవ జయతే ,ఆగస్ట్ 01, కుత్బుల్లాపూర్ ప్రతినిధి:కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట డివిజన్, రాజీవ్ గృహకల్ప సముదాయానికి సంబందించిన చిరు వ్యాపారులు తమ జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న చిన్న చిన్న వ్యాపార (డబ్బాలు) షాపులను తొలగించొద్దని శుక్రవారం స్థానిక కార్పోరేటర్ కొలుకుల జగన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత 15 సంవత్సరాలుగా రాజీవ్ గృహకల్ప సముదాయానికి సంబంధించిన ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ కుటుంబాలకు చెందిన నిరుపేదలు రాజీవ్ గృహకల్ప స్థలం సర్వేనెంబర్ 348/1 లో వార్డ్ కార్యాలయం పక్కన, మసీదుకు ఎదురుగా గల స్థలంలో తమ జీవనోపాధి కోసం చిన్న చిన్న వ్యాపార (డబ్బాలు) షాపులను ఏర్పాటు చేసుకొని చిరు వ్యాపారాలు చేసుకుంటూ తమ కుటుంబాలను పోసించుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. కాని ప్రస్తుతం జిహెచ్ఎంసి అధికారులు షాపులకు ఇబ్బంది కలుగకుండా చేపట్టిన ప్రహరీ గోడ నిర్మాణపనులను అర్ధాంతరంగా ప్లాన్ మార్చి (డబ్బాలు) షాపులను తొలగించి ప్రహరీ గోడ నిర్మించే ప్రయత్నం చేస్తున్నందున ఆలా తొలగిస్తే చిరువ్యాపారులు తమ జీవనోపాధి కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డునపడే పరిస్థితి నెలకొంటుందన్నారు. కాబట్టి అట్టి



పనులను వెంటనే నిలిపివేసి, చిరువ్యాపారుల(డబ్బాలు) షాపులను తొలగించకుండా వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఎధావిధిగా గత ప్లాన్ ప్రకారం నిర్మిస్తున్న ప్రహరీగోడా పనులను కొనసాగించాలని అధికారులకు సూచించారు.చిరు వ్యాపారాలను యెధావిధిగా కొనసాగించుకుని తమ జీవనాన్ని కొనసాగించుకునే విధంగా మునిసిపల్ అధికారులు సహకరించాలని కోరారు. అందుకు మున్సిపల్ అధికారులు సానుకూలంగా స్పందించి



తప్పకుండా చిరువ్యాపారులకు ఇబ్బంది కలుగకుండా వారి (డబ్బాల) షాపుల వెనకనుండి గత ప్లాన్ ప్రకారం ప్రహరీ గోడ నిర్మిస్తామని, వారికి న్యాయం జరిగేవిదంగా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జీకే నాయకులు, సంక్షేమ సంఘం నాయకులు, చిరువ్యాపారులు ధర్మారపు అంజయ్య, భాన్స్వాడ వెంకటేష్, నాగభూషణం, ఇస్తారీ, నర్సింహా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత లేకుండా చూడాలి..

### - పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష

సత్యమేవ జయతే - పెద్దపల్లి పెద్దపల్లి : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో యూరియా కొరత లేకుండా చూడాలని పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని చిన్న కల్వల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి తగు సూచనలు, సలహాలు చేశారు. యూరియాకు సంబంధించి మార్క్ఫెడ్ వారికి ఎప్పటిది అప్పుడు డ్యూస్ లేకుండా చూసుకొని సంబంధిత వ్యవసాయ అధికారులకు సూచించారు.

ఇప్పటివరకు సంఘంలో 5500 బస్తాలు అమ్మకం జరగగా ఇంకా ఆగస్టు మాసంలో 4500 బస్తాలు అవసరమని సంఘ సీఈవో రమేష్ , ఏవో నాగార్జున కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో అట్టి స్టాకు విడుతల



వారీగా రైతుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సరఫరా చేయాలన్నారు. రైతులు పాసుబుక్కులు తీసుకువచ్చి ఎకరానికి ఒక బస్తా చొప్పున తీసుకువెళ్లాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివ్యదర్శనరావు, ఎంపీవో సమ్మిరెడ్డి, మండల అసిస్టెంట్ అగ్రికల్చర్ ఆఫీసర్, రైతులు గుర్రం అజయ్, గండి సాయి, కలవల శంకర్, మావురపు సాగర్ రెడ్డి తో పాటు హమాలీలు, సంఘ సేల్స్ మెన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంచార్జితోనే ఇనాగురేషన్.. ప్రోటోకాల్ మరిచి అంగన్వాడీ భవనం ప్రారంభం..




సత్యమేవ జయతే - ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట : మండలంలోని పలు అధికారిక కార్యక్రమాలను కలెక్టర్ సందీప్‌కుమార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డితో కలిసి నిర్వహించడంపై ప్రోటోకాల్ అనేది లేకుండా కార్యక్రమం నిర్వహించారా అని పలువురు ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు.

శుక్రవారం మండల కేంద్రంలోని కిషన్‌దాస్పేటలోని అంగన్‌వాడీ నూతన భవనం, ఎంజేపీ కళాశాలలో అన్‌అకాడమీ ఆన్‌లైన్ క్లాసులను ఇద్దరు కలిసి ప్రారంభించారు. అయితే మండలంలో ప్రజాప్రతినిధిగా ఉన్న సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, పీఏసీఎస్ చైర్మన్‌గా ఉన్న గుండారపు కృష్ణారెడ్డికి సమాచారం కూడా లేకపోవడంతో వారు అసహనం వ్యక్తం చేశారు. దీనిపై జిల్లా సంక్షేమాధికారి పీ. లక్ష్మీరాజంను వివరణ కోరగా నూతన అంగన్‌వాడీ భవన నిర్మాణాలపై గుంతలు తవ్వారు %-% నిర్మాణం మరిచారు పేరిట రాజన్నపేటలో నిలిచిన అంగన్వాడీ పాఠశాల నిర్మాణం లాంటి వార్తల నేపథ్యంలో పూర్తయి ఉన్న భవనాన్ని ప్రారంభించుకునేందుకు తీసుకున్న నిర్ణయమని మిగతా భవనాల నిర్మాణలు త్వరలోనే పూర్తవుతాయని సదరు భవనాల ప్రారంభానికి అందరికి సమాచారమిస్తామని తెలిపారు

## ఏఐ టూల్స్‌పై అవగాహన పెంచుకోవాలి

### - కలెక్టర్ కోయ శ్రీహర్ష



సత్యమేవ జయతే - పెద్దపల్లి పెద్దపల్లి : ఉపాధ్యాయులు ఏఐ టూల్స్‌పై అవగాహన పెంచుకొని, ప్రాథమిక పాఠశాలలో ప్రతి రోజు పిల్లలకు ఏఐ ల్యాబ్‌లో కనీసం 20 నిమిషాలు హాజరయ్యే విధంగా షెడ్యూల్ రూపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. కలెక్టరేట్‌లో మెరుగైన విద్య అమలుపై శుక్రవారం రామగుండం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. పిల్లలకు మెరుగైన విద్య అందించేందుకు తీసుకోవాల్సిన చర్యల పై ఉపాధ్యాయుల నుంచి సలహాలు, సూచనలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థిలో కనీస విద్యా ప్రమాణాలు పెంపొందించటానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.విద్యాప్రమాణాలు పెంచేందుకు ఏఐ టూల్స్‌వినియోగంపై ఉపాధ్యాయులు అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతి పాఠశాలలో 30 శాతం విద్యార్థులు చురుగ్గా ఉంటారని, ఉపాధ్యాయులు శ్రద్ధ పెడితే మరో 40 శాతం పెరిగే అవకాశముందని పేర్కొన్నారు. ఎఫ్ఆర్ఎస్ విధానం వల్ల ఉపాధ్యాయుల చాలా వరకు పని భారం తగ్గుతుందని, పాఠశాల సంబంధించి సంపూర్ణ వివరాలు యూఐడీసీ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. సమావేశంలో డీఈవో డీ మాధవి, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మానం



సత్యమేవ జయతే - నిజామాబాద్ నిజామాబాద్ : నిజామాబాద్ జిల్లా కోటగిరి గ్రామానికి చెందిన పీ గౌతమ్ కృష్ణ, కర్నె భిశ్వజిత్ ఇద్దరు విద్యార్థులు సైనిక్, నవోదయ ప్రవేశ పరీక్ష లో ప్రతిభ కనబరిచినందుకు కోటగిరి జై కిసాన్, ఆదర్శ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో చావిడి పెద్ద హనుమాన్ మందిరం లో శుక్రవారం విద్యార్థులకు సన్మానం చేశారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ చిన్న వయసులోనే బాగా చదువుకొని ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. ఇలాగే భవిష్యత్తులో కూడా బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. నవోదయ లో సీటు సాధించిన పీ గౌతమ్ కృష్ణ కు, సైనిక్ స్కూల్లో సీటు సాధించిన కర్నె భిశ్వజిత్ ఈ సందర్భంగా శాలువా పూలమాలతో విద్యార్థులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోటగిరి జై కిసాన్ మున్నూరు కాపు సంఘం, ఆదర్శ మున్నూరు కాపు సంఘం నిర్వాహకులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం.. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్...



వికారాబాద్ జిల్లా... సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట్ 1 వ తరగతి ప్రవేశం కోసం అర్హులైన షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ గారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు వికారాబాద్ జిల్లాకు చెందిన వారై ఉండాలని మరియు ఒక కుటుంబంలో ఒక విద్యార్థికి కి మాత్రమే ప్రవేశం కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లాకు మొత్తం 02 సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. గ్రామీణ షెడ్యూల్డ్ కులాల వారి వార్షిక ఆదాయం 1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల వారి వార్షిక ఆదాయం 2 లక్షలకు మించకుండా ఉండాలని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు 01. 6.2018 నుండి 31. 05.2019 మద్యన జన్మించిన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ధరఖాస్తూ ఫారాలు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం రూమ్ నెంబర్ 10 కలెక్ట రేట్ కార్యాలయంలో వికారాబాద్ పొందగలరు. పూర్తి చేయబడిన నిర్ణీత ధరకాస్తు పారంను సంబంధిత ధ్రువపత్రములతో సమర్పించుటకు చివరి తేది. 08.08.2025 పూర్తి వివరాలకు 9573859268 నెంబర్ ను సంప్రదించాలని కోరారు..

### ఎఐసిసి రాష్ట్రవ్యవహారాల ఇన్ చార్జీ మీనాక్షి నటరాజన్. ను మర్యాద పూర్వకంగా కలిసి న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్...



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా....పరిగి నియోజకవర్గంలో జనహిత పాదయాత్ర మరియు శ్రమదానం కార్యక్రమాల కోసం విచ్చేసిన ఎఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జీ మీనాక్షి నటరాజన్ గారిని, పిసిసి అధ్యక్షుడు బి మహేష్ కుమార్ గౌడ్ గారిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఆయన వెంట వికారాబాద్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధారూర్ లో రేషన్ కార్డులను పంపిణీ చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్...





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా....ధారూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు మంజూరైన నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్. మాట్లాడుతూ కెసిఆర్ 10 సంవత్సరలో 1 రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు అన్ని అన్నారు. మన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి ఆలోచన చేసి ప్రతి పేద వారికీ రేషన్ కార్డు ఇవ్వాలని ఆలోచన చేశాడు అన్ని అన్నారు. ఈ కార్యక్రమం లో దారుర్ మండలం అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : మూసీ కబ్జా పై గోషామహల్ రిపోర్టర్ సుభాష్ కృష్ణ రాసిన కథనాలు పెను సంచలనంగా మారిన విషయం... హైడ్రా.. రెవెన్యూ యంత్రాంగాలు స్పందించి కూల్చివేసిన విషయమూ తెలిసిందే . ఇందుకుగాను మన చైర్మన్ అంజయ్య సర్ ప్రత్యేకంగా సుభాష్ ను సన్మానించారు . ఇది మనందరికీ గౌరవం. ప్రతి రిపోర్టర్ ఇలాగే మంచి కథనాలు రాస్తారని ...రాయాలని ఆశిస్తూ...

## కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలు మా గుండెల్లో ఉంటారు...















### తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ గారు,టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్...

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా. పరిగి లో కొనసాగుతున్న “జనహిత పాదయాత్ర” లో భాగంగా ఈరోజు పరిగి పట్టణంలోని ఎస్ గార్డెన్ లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం పరిగి ఎమ్మెల్యే%డ%డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ గారు స్వయంగా చెరకుతో నూలు వడిలి కార్యకర్తలను ఉత్సాహపరిచారు. ‘చరక’ ద్వారా స్వదేశీ ఉద్యమాన్ని గుర్తు చేస్తూ, స్వయం ఉపాధికి అది చిహ్నమని ఆమె పేర్కొన్నారు. లి
చరక ఉపయోగించే విధానాన్ని వివరించారు. చెరక వాడకంతో వచ్చే ఆత్మనిర్భరత, సమాజానికి ఉపయోగాలు వివరించారు. చేనేత వస్త్రాలు వాడడం వల్ల ఆరోగ్యానికి మేలు కలుగుతుందని,స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం దేశ ఆర్థికతకు బలమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు గారు,ప్రచార కమిటీ చైర్మన్ శ్రీ మధు యాష్కీ గారు మరియు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం భవనానికీ 50 లక్షలు..





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా:వికారాబాద్ పురపాలక సంఘం పరిధిలో 50 లక్షల సిడిపి ఎమ్మెల్సీ నిధులతో నూతనంగా నిర్మించే కురుమ సంఘం భవనాన్నికి వికారాబాద్ శాసనసభ్యులు రాష్ట్ర శాసనసభపతి గడ్డం ప్రసాద్ కుమార్ శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ కుర్మ సంఘం భవన నిర్మాణానికి ఎస్డిఎఫ్ నిధుల నుండి కోటి రూపాయలను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.
శంకుస్థాపన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, పంచాయత్ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్ కుమార్, ఆర్టిఏ సభ్యులు జాఫర్, మాజీ ఎమ్మెల్సీ, కుర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎగ్గే మల్లేశం, గొర్రె కాపరుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సదానందం, కుర్మ సంఘం నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

## అర్హులందరికీ రేషన్ కార్డులను అందజేస్తాం

**- ఎమ్మెల్యే కోవ లక్ష్మి**

సత్యమేవ జయతే – ఆదిలాబాద్ ఆదిలాబాద్ : అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ చేస్మాని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి , ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం రాజుల్ గూడ ఫంక్షన్ భవనంలో రేషన్ కార్డులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ కార్డుల పంపిణీ నిరంతరం కొనసాగుతుందని అన్నారు. నీతి అయోగ్‌లో నార్నూర్ మండలం అభివృద్ధి శాఖ ముందుకెళ్లిందని సంతృప్తిని వ్యక్తం చేశారు.
ఎమ్మెల్యే కోవాలా లక్ష్మి గాదిగూడ మండలంలో రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అంతకుముందు నార్నూర్ మండలంలోని ఖైరదట్వా గ్రామంలో మోహ లడ్డు యంత్రాన్ని ప్రారంభించారు. స్థానిక ప్రాథమిక పాఠశాలను సందర్శించి సౌకర్యాలు, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. నార్నూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించారు.
భీంపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో సీవీ రామన్ సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభించారు. అంగన్‌వాడీ టీచర్లకు ఆట పరికరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, అదనపు జిల్లా కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సోలోని చాబ్రా, సీఈవో జితేందర్ రెడ్డి, డీఆర్‌డీవో పీడీ రాథోడ్ రవీందర్, గ్రంథాలయ జిల్లా చైర్మన్ మల్లెపు నర్సయ్య, వ్యవసాయ జిల్లా అధికారి శ్రీధర్ స్వామి, ఎంపీడీవో రాథోడ్ గంగా సింగ్,ఐసీడీఎస్ పీడీ మిల్కా, తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి లాభాల నుంచి 35 శాతం వాటాను కార్మికులకు చెల్లించాలి



సత్యమేవ జయతే – ఆదిలాబాద్ ఆదిలాబాద్ : ఈ ఏడాది సింగరేణి లాభాలను వెంటనే ప్రకటించి 35శాతం వాటాను కార్మికులకు చెల్లించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలోని కాసిపేట గని 2 ఇంక్లైన్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని గని మేనేజర్ లక్ష్మీ నారాయణకు అందజేశారు.
ఏఐటీయూసీ పిట్ సెక్రెటరీ గొల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికులకు సొంత ఇంటి పథకాన్ని అమలు చేయాలని, మెడికల్ చార్జ్ పేరిట కార్మికుల నుంచి వసూలు చేసిన డబ్బులను తిరిగి చెల్లించాలని కోరారు. ఇక ముందు కూడా రికవరీలు నిలిపివేయాలన్నారు. కాసిపేట 2 ఇంక్లైన్లో రెస్ట్ హాల్స్ లాకర్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని, నాణ్యమైన పని ముట్లు, బాట కంపెనీ బూట్లు, హ్యాండ్ బ్లౌజులు కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిట్ కమిటీ ఉపాధ్యక్షులు కొండపల్లి నర్సయ్య, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ బొద్దుల వెంకటేష్, కమిటీ సభ్యులు జావీద్, దేవులపల్లి శ్రీనివాస్, కొమరయ్య, రవి, సాగర్, లింగమూర్తి, అంజద్ ఖాన్, లక్ష్మీ నారాయణ, నరేష్, సోమేశ్వర్, మణికంత, మనోజ్ యాదవ్, మహేష్, కిరణ్, కార్మికులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో భాగ్యనగర్ హైదరాబాద్ ప్రముఖ యాదవ సంఘం



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : భాగ్యనగర్ హైదరాబాద్ ప్రముఖ యాదవ సంఘం సంస్థాపకులు శ్రీ అశోక్ యాదవ్ మరియు ప్రముఖ బిల్డర్ శ్రీ ప్రసాద్ యాదవ్ గారి ఆహ్వానం మేరకు గొల్ల పద్మావతి గోల్ల ప్రసాద్ గారి ప్రథమ పుత్రిక శ్రీ దివ్యను చిట్టిబోయిన సరస్వతి చిట్టిబోయిన రవీందర్ యాదవ్ ప్రథమ పుత్రుడు గజేందర్ యాదవ్ వివాహ వేడుక జెడి కన్వెన్షన్ శంషాబాద్ లో నిర్వహించారు. చిట్టిబోయిన అశోక్ కుమార్ యాదవ్, చిట్టిబోయిన లలిత బాయి, ప్రకాశ్ యాదవ్ ఆహ్వానం మేరకు వివాహ మహోత్సవానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు జేఏసీ చైర్మన్ శ్రీ బేరి రామచంద్ర యాదవ్ మరియు మంత్రివర్యులు శ్రీకృష్ణ యాదవ్ గారు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. శంషాబాద్ జెడి కన్వెన్షన్ హాల్లో మల్లిక గార్డెన్ లో జరిగిన బిల్డర్ గొల్ల ప్రసాద్ గొల్ల పద్మావతి గారి ప్రథమ పుత్రిక వివాహోత్సవానికి బీసీ ఐక్యవేదిక బేరి రామచంద్ర యాదవ్, మాజీ మంత్రివర్యులు శ్రీకృష్ణ యాదవ్ గారు, మాజీ ఎంపీపీ రాములు యాదవ్ గారు, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ జర్నలిస్ట్ పాండు యాదవ్ , సాయిలు హాజరై వధూవరులను నిండు నూరేళ్లు హాయిగా చల్లగా బ్రతకాలని ఆశీర్వదించడం జరిగింది. ముఖ్యంగా అశోక్ యాదవ్ గారు మరియు బిల్డర్ ప్రసాద్ గారు వారి బంధువులు మిత్రవర్గం అందరినీ ఆహ్వానిస్తూ స్వాగతం పలుకుతూ వేదికపై కనిపించారు. వివాహ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. బ్యాండ్ మేళాలతో పాటల సందడి మహిళా మణులు కోలాటాలు యువత క్రేజీ ఆటలు , బాల బాలికల ఆరాటంచూడ ముచ్చటగా స్టేజ్ మొత్తం కిటకిటలాడుతూ వివాహం ఘనంగా గొప్పగా జరిగింది. హైదరాబాద్ పుర ప్రముఖులు ,
33 జిల్లాల నుండి ఎంతోమంది పెద్దలు ప్రముఖ రాజకీయ నాయకులు యాదవ సోదర సోదరీమణులు బంధువులు మిత్రులు మరియు అమ్మాయి అబ్బాయి వాళ్ళ ఆహ్వానితులు అశేష జనం బంధువులు హాజరై వధూవరులను ఆశీర్వదించడం గొప్ప విశేషం. హాజరైన ప్రముఖులు పెద్దలు యాదవ బంధువులందరూ వధూవరులను దీవిస్తూ భగవంతుడు చల్లగా చూడాలని కోరడం జరిగింది . ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు కృష్ణ యాదవ్ జాతీయ యాదవ్ మహాసభ కార్యదర్శి అయిలబోయిన రమేష్ యాదవ్ గారితో పాటు బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ ఆంధ్ర ప్రదేశ్ బిసి సమాఖ్య ప్రధాన కార్యదర్శి డబ్బు కొట్టు హరిబాబు కుమార్ యాదవ్, వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్ పాండు యాదవ్ మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మాజీ ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు బంధుమిత్రులు పెద్దలు, అభిమానులు అందరు హాజరై వధూవరులను ఆశీర్వదించి భోజన తాంబూలాలను నూట ఒక్క వంటకాలను ఆస్వాదిస్తూ స్వీకరించి ఆనందంగా పాల్గొనడం జరిగింది. వధూవరుల జంట చూడ ముచ్చటగా పెళ్లి అంగరంగ వైభవంగా గొప్ప ఘనంగా జరిగింది.

## పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి..

### - టీటీయూ రాష్ట్ర అధ్యక్షుడు మునిగాల మణిపాల్ రెడ్డి



సత్యమేవ జయతే – కరీంనగర్ కరీంనగర్ : ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని టీటీయూ రాష్ట్ర అధ్యక్షుడు మునిగాల మణిపాల్ రెడ్డి
డిమాండ్ చేశారు. మండలంలోని సుందరగిరి గ్రామ పరిధిలోనీ ఇప్పలపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కక్కెర్ల వెంకటమల్లు పదవీ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

పదవీ విరమణ పొందుతున్న కక్కెర్ల వెంకటమల్లు 36 సంవత్సరాల ఉద్యోగం జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదురుకొని విద్యార్థులకు విద్యాబుద్ధులు అందించి వారి కుటుంబ సభ్యులను కూడా ఉన్నత విద్యావంతులుగా చేసినాడని కొనియాడారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఐదు డిఏలు, పి ఆర్ సి, మెడికల్ రియంబర్స్మెంట్, పెన్షనర్ల ఆర్థిక సమస్యలు, వారికి అందించేటటువంటి నగదునుసౌకర్యాలు వెంటనే పరిష్కరించాలని అన్నారు.

పదవి విరమణ పొందిన వారు ప్రభుత్వ నుంచి వచ్చే పెన్షన్ పై ఆధారపడతారని, వారు దాచుకున్న జీపీఎఫ్, గ్రాటివిటీ ఇయర్ కు సంబంధించిన పెన్షనర్లకు తొందరగా అందించాలని అన్నారు. పెండింగ్ సమస్యలను త్వరగా పరిష్కరించి, 50% పి ఆర్ సి ని ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అప్పటివరకు కనీస వేతనాలు అమలు చేయాలని అన్నారు. అలాగే సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలం వేతనాన్ని, వాళ్లకి ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## మాల సంగం : రోస్టర్ విధానాన్ని రద్దు చేయాలని.. మాల సంఘం ఆధ్వర్యంలో నిరసన



సత్యమేవ జయతే – నిజామాబాద్ నిజామాబాద్ : విద్యా, ఉద్యోగ రంగంలో రోస్టర్ విధానాన్ని రద్దు చేయాలని, విద్యా ఉద్యోగ రంగంలో సమాన రిజర్వేషన్ కల్పించాలని మాల సంఘం డివిజన్ అధ్యక్షుడు మీర్జాపురం చిన్న సాయన్న డిమాండ్ చేశారు. రోస్టర్ విధానాన్ని నిరసిస్తూ కోటగిరి మండల కేంద్రంలో శుక్రవారం మాల సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు చిన్న సాయన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాల మాదిగలకు కలిపి 15శాతం రిజర్వేషన్ కల్పించిందని కానీ ఇందులో మాలలకు కేవలం ఐదు శాతం రిజర్వేషన్ కల్పించి, విద్యా ఉద్యోగ రంగంలో రోస్టర్ పాయింట్ అమలు చేసి మాల కులస్తులకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. రోస్టర్ పాయింట్ విధానాన్ని రద్దు చేసి మాలలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యా ఉద్యోగ రంగంలో సమాన రిజర్వేషన్ కల్పించాలన్నారు.లేని యెడల మాల సంఘం ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం మండల అధ్యక్షులు దండు భూమేష్, డివిజన్ కార్యవర్గ సభ్యులు పుప్పల సైదయ్య, రాములు, పాల గంగారం కాలె సాయిలు,మారుతి, లక్ష్మణ్, గంగారాం కిషన్, విఠల్ తదితరులు ఉన్నారు.

# భారత మూల వాసుల ఫోరం (ఎన్ఎఫ్ఐ) కొండాపూర్ మండల ఉపాధ్యక్షునిగా : యం నవీన్

### - భారత మూల వాసుల ఫోరం (ఎన్ఎఫ్ఐ) సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బత్తుల విక్రమ్ గారు బాధ్యతలు అప్పగించారు

సత్యమేవ జయతే – కొండాపూర్కొండాపూర్ : భారత ములవాసుల ఫోరం(ఎన్ఎఫ్ఐ) కొండాపూర్ మండల ఉపాధ్యక్షునిగా యం నవీన్ ను నియమిస్తూ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బత్తుల విక్రమ్ గారు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ దేశంలోని ములవాసుల అభివృద్ధి, వారి సంస్కృతిని కాపాడుకోవడం కోసం కృషి చేస్తుందని అన్నారు. యువతలో చైతన్యం కోసం కృషి చేయాలని అన్నారు. – యం నవీన్ గారు మాట్లాడుతూ భారత ములవాసుల ఫోరం (ఎన్ఎఫ్ఐ) కమిటిలను ప్రతి గ్రామంలో, మరియు కొండాపూర్ మండలంలో త్వరలోనే పూర్తిచేస్తామన్నారు. అలాగే మరెన్నో వారి సంస్కృతిని కాపాడుకోవడం కోసం కృషి నా వంతు కృషిని చేస్తా అన్నారు. తనను నియమించిన సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బత్తుల విక్రమ్ గారికి కృత్ఞతలు తెలిపారు.



## నిర్లక్ష్యంపై సస్పెన్షన్ వేటు..!.. అటెండెన్స్ యాప్లో సీఎం ఫోటో అప్లోడ్..




### అధికారులకు దొరికిపోయిన పంచాయితీ కార్యదర్శి

### - సస్పెండ్ చేస్తూ కలక్టర్ ఉత్తర్వులు జారీ

సత్యమేవ జయతే – ధర్మపురి ధర్మపురి : డైలీ సానిటేషన్ రిపోర్ట్(డీఎస్ఆర్) యాప్లో తన లైవ్ ఫోటోను అప్లోడ్ చేసి హాజరు నమోదు చేయాల్సిన పంచాయితీ కార్యదర్శి డీఎస్ఆర్ యాప్లో తన ఫోటోకు బదులు ఏకంగా సీఎం రేవంత్ రెడ్డి క్యాప్చర్ ఫోటోను అప్లోడ్ చేసి దొరికిపోయాడు. ఇంతటి నిర్లక్ష్య ధోరణి పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సదరు పంచాయితీ కార్యదర్శి పై జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సస్పెన్షన్ వేటు వేశారు. వివరాలిలా ఉన్నాయి.
పంచాయితీరాజ్ చట్టం నియమాల ప్రకారం.. ప్రతీ పంచాయితీ కార్యదర్శి ప్రతీ రోజూ గ్రామపంచాయితీల్లో పారిశుధ్య పనులు పర్యవేక్షించడానికి ఉదయం 7గంటల లోపు విధులకు హాజరై పంచాయితీలో పర్యటించాల్సి ఉంటుంది. అలాగే నూతనంగా ప్రవేశపెట్టిన డీఎస్ఆర్ యాప్లో పంచాయితీ కార్యదర్శులు వారి గ్రామపంచాయితీ భవన పరిసర ప్రాంతాల్లో రిజిస్ట్ అయినటువంటి జియో కో- ఆర్డినేట్స్ లొకేషన్లో ప్రతీరోజు డీఎస్ఆర్ యాప్ నందు తన లైవ్ ఫోటో అప్లోడ్ చేసి హాజరు నమోదు చేయవలసి ఉంటుంది. అయితే జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చందయ్యపల్లి గ్రామపంచాయితీ కార్యదర్శి టీ రాజన్న జూన్ మాసంలో డీఎస్ఆర్ యాప్లో తన లైవ్ ఫోటో అప్లోడ్ చేసి హాజరు నమోదు చేయాల్సిఉండగా%ొ% తన ఫోటోకు బదులు సీఎం రేవంత్రెడ్డి ఫోటోను క్యాప్చర్ చేసి అప్లోడ్ చేశాడు. అధికారులు ఏం పరిశీలిస్తారులే.. అనుకున్నాడో తెలీదుకానీ ఏకంగా సీఎం ఫోటోనే క్యాప్చర్ చేసి అప్లోడ్ చేశాడు. కానీ అధికారులు జూన్ మాసానికి సంబంధించిన డిఎస్ఆర్ యాప్ ను పరిశీలించగా ఈ దారుణం బయటపడింది. అయితే దీనిపై సదరు కార్యదర్శి వివరణ కోరుతూ' గురువారం కలెక్టర్ సత్యప్రసాద్ జారీ చేసిన షోకాజ్ నోటీస్ కు సరైన సమాధానం సమర్పించకపోవడంతో శుక్రవారం కార్యదర్శి రాజన్నను విధుల నుండి సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# కార్మిక సంక్షేమమే ఏఐటీయూసీ ఎజెండా



సత్యమేవ జయతే – ఖమ్మం ఖమ్మం : కార్మిక సంక్షేమమే ఏఐటీయూసీ జెండా, ఎజెండా అని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్కుమార్ అన్నారు. శుక్రవారం సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే 5 గని వద్ద ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి హుమాయూన్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్కుమార్ మాట్లాడుతూ.. జేఎంఈటీ నియామకం సమయంలో ఒక సంవత్సరంలో సర్టిఫికెట్ సమర్పించని వారిని యాజమాన్యం తొలగించిందని, ఈ సమస్యపై గత నెల 24న ఆర్ఎల్సీలో చర్చించామని, వారికి త్వరలోనే నియామక ఉత్తర్వులు లభిస్తాయని తెలిపారు.
గతంలో కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి ఎలాంటి ఆర్థిక సాయం అందేది కాదని, కానీ ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా ఎన్నికైన తర్వాత యాజమాన్యంతో, బ్యాంకులతో చర్చించి, ప్రమాదంలో మరణించిన ప్రతి కార్మికుడి కుటుంబానికి రూ.1.20 కోట్లు వచ్చేలా సాధించినట్లు చెప్పారు. అదేవిధంగా సహజ మరణం పొందిన కార్మికుడి కుటుంబానికి కూడా రూ.25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశామని, దీనికి కూడా సానుకూలంగా స్పందన వచ్చిందని వెల్లడించారు. ఇది ఏఐటీయూసీ కృషి ఫలితమే అని పేర్కొన్నారు.
– యువ కార్మికులు ఏఐటీయూసీలో చేరిక
యూనియన్ చేసే కార్యక్రమాలకు ఆకర్షితులై పీవీకే 5 గనిలో పలువురు యువ కార్మికులు ఏఐటీయూసీలో చేరారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్కుమార్ మాట్లాడుతూ.. యూనియన్ యువ కార్మికులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య, సివిల్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్, పిట్ వైస్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి సాయి పవన్, వీ కే వర్క్ షాప్ పిట్ కార్యదర్శి మధు కృష్ణ, ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి కమల్, బుక్య రమేశ్, కుర్ర రమేశ్, బివి రమణ, సందీప్, శ్రీనాథ్, ప్రసాద్, శ్రీధర్, సతీశ్, మహేశ్, ఆఫీస్ బేరర్ సందబోయిన శ్రీనివాస్, కె.రామచందర్, నారాయణ, ఎస్. రమేశ్, గంగారాం, విక్రమ్, సంజయ్, సోమేశ్, సుభాశ్, క్రాంతి, వి.సుమన్, ధర్మారావు, రవి, అక్బర్ బాషా, మధు, మనీష్, శ్రీనివాస్, తరాల బాబురావు, సుధాకర్, పుష్ప, రోహిత్, జానీ, ఎల్ రామచందర్, సంతానం పీవీకే గని కార్మికులు పాల్గొన్నారు.

## వీకేఓసీ పనులను త్వరగా ప్రారంభించాలని జీఎం షాలెం రాజుకు వినతి



సత్యమేవ జయతే – ఖమ్మం ఖమ్మం : వీకేఓసీ పనులను త్వరగా ప్రారంభించి, ఇతర ప్రాంతాలకు డిప్యుటేషన్పై వెళ్లిన కార్మికులను వెనక్కి తీసుకురావాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజును ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్కుమార్ కోరారు. శుక్రవారం జీఎం షాలెం రాజుతో వీరు సమావేశమై పలు సమస్యలపై చర్చించారు. ఓవర్ బర్డెన్ పనులు మాత్రమే ప్రైవేట్ సంస్థలకు ఇచ్చి, బొగ్గు తవ్వకం పనులను సింగరేణి సంస్థే నిర్వహించాలని కోరారు. పీవీకే గని కార్మికులకు ప్రాధాన్యం ఇచ్చి, వారి సీనియారిటీ ప్రకారం సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్లను వీకేఓసీలో సర్దుబాటు చేయాలన్నారు. వర్క్షాప్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని, క్యాంటీన్, ఆర్ఓ ప్లాంట్, ఫోర్క్ లిఫ్టర్ వాహనాలను సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు.సమస్యలపై జనరల్ మేనేజర్ షాలెం రాజు సానుకూలంగా స్పందించారు. త్వరలో షావల్ యంత్రాలు వస్తాయని, వీకేఓసీ పనులు ప్రారంభించి బొగ్గు ఉత్పత్తి పెంచుతామని తెలిపారు. డిప్యుటేషన్పై వెళ్లిన కార్మికులను కూడా వెనక్కి పిలిచి ఇక్కడే సర్దుబాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే, కార్మికులకు పని ప్రదేశాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని, వారి సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కొత్తగూడెం ఏరియా ఇన్ఛార్జి బ్రాంచ్ కార్యదర్శి గట్టయ్య, సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరాస్వామి, పీవీకే పిట్ కార్యదర్శి హుమాయూన్, సివిల్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్, వీ కే వర్క్ షాప్ పిట్ కార్యదర్శి మధు కృష్ణ, ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్, కమల్ పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై గుంతలను పూడ్చాలని ధర్నా



సత్యమేవ జయతే – కొత్తగూడెం కొత్తగూడెం : కొత్తగూడెం నియోజకవర్గంలోని జాతీయ రహదారిపై భారీ వర్షాల కారణంగా ఏర్పడిన గుంతలను తక్షణమే పూడ్చాలని సీపీఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో జాతీయ రహదారుల కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామవరం గోధుమ వాగు బ్రిడ్జిపై ఏర్పడిన గుంతల వల్ల వర్షం నిండిపోయి వాహనదారులు, ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. నేషనల్ హైవే అధికారులు నామ మాత్రంగా ఇసుక, కంకర వేసి గుంతలు నింపడం వల్ల ప్రయోజనం లేదన్నారు. శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. గుంతలలో నీరు నిల్వ వల్ల వాహనదారులు అరచేతిలో ప్రాణం పెట్టుకుని ప్రయాణించాల్సిన అవసరం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. అదే విధంగా ముర్రేడు వాగుపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని, జాతీయ రహదారి నిర్మాణ పనులు మధ్యలో వదిలేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి మునిగడప వెంకటేశ్వర్లు, నేరెళ్ల రమేశ్, జిల్లా సమితి సభ్యులు భుక్యా శ్రీనివాస్, ధర్మరాజు, విజయకుమార్, పోలోజు చారి, కూరపాటి సుధాకర్ పాల్గొన్నారు.

# డోర్నకల్ నా గడ్డ.. సత్యవతి రాథోడ్ అడ్డా..

## - తేల్చిచెప్పిన మాజీ మంత్రి



సత్యమేవ జయతే – మహబూబాబాద్మహబూబాబాద్ : సుప్రీంకోర్టు తీర్పుతో మూడు నెలల అనంతరం ఉప ఎన్నికలు తథ్యమని, బీఆర్ఎస్ శ్రేణులు ఉప ఎన్నికల సిద్ధంగా ఉండాలని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ పిలుపునిచ్చారు. డోర్నకల్ నియోజకవర్గం సీరోల్ మండలంలోని మన్నెగూడెం గ్రామంలో జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి, సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని బీఆర్ఎస్ స్వాగతిస్తున్నది. సుప్రీం తీర్పుతో కాంగ్రెస్ నాయకుల వెన్నులో వణుకు పుట్టింది. రానున్న మూడు నెలల కాలంలో 10 నియోజకవర్గాల్లో జరిగే ఉప ఎన్నికలకు మా పార్టీ సిద్ధం అవుతుంది. ఈ దిశగా పని చేద్దామని కార్యకర్తలకు సత్యవతి రాథోడ్ పిలుపునిచ్చారు.

కోర్టు తీర్పుతో అంతిమంగా సత్యం ధర్మం గెలిచింది. గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో గిరిజనులకు స్వర్ణ యుగం అని, అనేక ఏళ్లుగా ఎదురుచూసిన తాండలను గ్రామ పంచాయితీలుగా ఏర్పాటుచేసి, 6 శాతం ఉన్న రిజర్వేషన్ 10 శాతానికి పెంచుకున్నామన్నారు. డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధిపై, గిరిజన సమాజానికి స్థానిక ఎమ్మెల్యే , గిరిజన శాఖ మంత్రి 20 నెలల్లో మీరు చేసిన అభివృద్ధి ఏంటని ప్రశ్నిస్తే, సమాధానం చెప్పకుండా దాటవేస్తూ, మా పార్టీ విషయాలు మాట్లాడుతున్న ఎమ్మెల్యేను కోరుతున్న కుటుంబం అన్నాక చిన్న చిన్న సమస్యలు ఉంటాయి. వాటిని మేము పరిష్కరించుకుంటాం అది మీకు అవసరం లేదు మీరు నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలి, మీరు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలి అని మేము మళ్ళీ అడుగుతున్నామ్. డోర్నకల్ అనేది నా గడ్డ.. సత్యవతి రాథోడ్ అడ్డా.. నేను ఇక్కడే పుట్టాను, ఇక్కడే పెరిగాను, ఇక్కడే చదువుకున్నాను, ఇక్కడే పెళ్లి చేసుకున్నాను, ఇక్కడే ఎమ్మెల్యే అయ్యాను, నా భర్త చనిపోతే కూడా ఆ యొక్క కార్యక్రమం ఈ గడ్డమీదనే పూర్తి చేసుకున్నాను. మంత్రిగా ఇక్కడ నుండే పరిపాలన సాగించాను, జిల్లాలో ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టాను, అలాంటి నాకు డోర్నకల్ రావడానికి ఎవరి దయాదాక్షిణ్యాలు పర్మిషన్ కానీ అవసరం లేదని తెలియాచేస్తూ మీ మాటలను ఖండిస్తున్నానని సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు.

బిఆర్ఎస్ పార్టీని, నన్ను విమర్శిస్తే మీరు పెద్దవాళ్లు అవుతామని అనుకునే మీ అనాలోచితం నిర్ణయం సరికాదు.

మీరు ఎమ్మెల్యేగా డోర్నకల్ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారు కాబట్టి గిరిజనాభివృద్ధి కి మీరేం చేశారు? మీకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని డోర్నకల్ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని, మీ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ, భద్రాచలం ఎమ్మెల్యే ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని కేంద్రానికి విన్నవించారు, అది మీ పార్టీ నిర్ణయమా లేక భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు నిర్ణయమా? ముందు అది చెప్పాలి, మీ పార్టీలో డబుల్ స్టాండ్ పనిచేస్తుంది, రాష్ట్రంలో లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వలేదు, గిరిజనులకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అన్యాయాన్ని ఎండగట్టి ప్రశ్నించాలి. డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ మీరంటే నాకు గౌరవం ఉంది. ఆ యొక్క గౌరవాన్ని మీరు తగ్గించుకోవద్దని నేను కోరుతున్నానని సత్యవతి రాథోడ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, సొసైటీ చైర్మన్ కొండపల్లి సీతారాం రెడ్డి, మన్యు ప్యాట్నీ, బొడ శ్రీను, తేలూరి శ్రీను, వీరస్వామి, ముత్తయ్య, రుద్ర శీను, ఆకులూరి వెంకన్న, కొత్త వీరబాబు, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల కొరతను పరిష్కరించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు రాస్తారోకో



సత్యమేవ జయతే – మహబూబ్నగర్మహబూబ్నగర్ : మండలంలోని ఖానాపూరం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను తీర్చాలని కోరుతూ విద్యార్థులు రాస్తారోకోను నిర్వహించారు. అనుగొండ రోడ్డుపై విద్యార్థులు రాస్తారోకో చేయడంతో ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది.

పాఠశాలలో 160 మంది విద్యార్థులకు ముగ్గురు టీచర్లు ఉండగా వీరిలో ఒకరు ఉన్నత విద్యకోసం సెలవు పై , మరొకరు అనారోగ్య సమస్యతో డిప్యూటేషన్పై ఇతర జిల్లాకు వెళ్లడంతో ఒక్కరే పనిచేస్తున్నారు. మరో ఇద్దరిని డిప్యూటేషన్పై పాఠశాలకు పంపినప్పటికీ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సరిపోవడం లేదంటూ మంది విద్యార్థులు, తల్లిదండ్రులు రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు.ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలవపేతం చేస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీలు ఇవ్వడమే కాని ఉపాధ్యాయులను నియమించడంలో ఘోరంగా విఫలం చెందారని ఆరోపించారు. 160 మంది విద్యార్థులకు 5గురు ఉపాధ్యాయులు, ఒక ప్రధానోపాధ్యాయుడు ఉండాల్సి ఉండగా కేవలం ముగ్గురితోనే సరిపుచ్చుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కర్ని క్లస్టర్ హెడ్మాస్టర్ వెంకటయ్య గౌడ్ రాస్తారోకో వద్దకు చేరుకుని తల్లిదండ్రులకు నచ్చజెప్పడంతో రాస్తారోకోను విరమించారు.

## గురుకుల పాఠశాలలు, హాస్టళ్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు : కలెక్టర్ బీఎం




సత్యమేవ జయతే – జోగులాంబ గద్వాల్ జోగులాంబ గద్వాల్ : జిల్లాలోని గురుకులాలు, సంక్షేమ శాఖల వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ హెచ్చరించారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశం హాల్లో రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టల్స్ నిర్వహణపై జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉండవల్లి జ్యోతిబా పూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలలో జరిగిన ఘటన పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచించారు. ఈ ఘటనలో డిప్యూటీ వార్డెన్, సూపర్వైజర్లను సస్పెండ్ మరో ఇద్దరికి మెమో ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. పాఠశాలలో విద్యార్థుల సంక్షేమం కోసం మండల స్థాయి అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అన్ని మండలాలకు జిల్లా స్థాయి స్పెషల్ అధికారులను నియమించామని, ప్రతి నెలా కనీసం రెండు సార్లు పాఠశాలలు సందర్శించి అక్కడి విద్యా, భద్రతా, మౌలిక వసతులైన త్రాగునీరు, మరుగుదొడ్లు, ఇతర అవసరాలను సమీక్షించాలని సూచించారు.

తహసీల్దారులు, ఎంపీడీవోలు తమ పరిధిలోని వసతి గృహాలలో తనిఖీలు నిర్వహిస్తూ అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు వెంటనే స్పందించాలన్నారు. ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆహార కమిటీ పర్యవేక్షణలో ప్రతి రోజు భోజన నాణ్యతను పరిశీలించి, ఇద్దరు విద్యార్థుల సంతకాలతో రికార్డులు నిర్వహించాలని ఆదేశించారు. వసతి గృహాలలో ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే తహసీల్దార్, ఎంపీడీవో, పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ, జిల్లాలో ఎలాంటి సంఘటన జరిగినా పోలీసు శాఖ అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. అధికారుల నిర్లక్ష్యం, ఇతర వ్యక్తుల ప్రమేయం వల్ల విద్యార్థులు రోడ్లపైకి వచ్చారని అన్నారు . పాఠశాలలు, వసతి గృహాలలో అనధికార వ్యక్తులు, ముఖ్యంగా మహిళల హాస్టల్లో ప్రవేశించకుండా కఠిన నిబంధనలు పాటించాలన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు,ఆర్డీవో అలివేలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు , స్పెషల్ ఆఫీసర్స్, విద్యా శాఖ అధికారులు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల ప్రిన్సిపాళ్లు , ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఫార్మాసిటీని రద్దు చేయాలని మీనాక్షి నటరాజన్కు వినతి



సత్యమేవ జయతే – రంగారెడ్డి రంగారెడ్డి : ఫార్మా బాధిత రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఫార్మా వ్యతిరేక పోరాట కమిటీ సమన్వయ కర్త కవుల సరస్వతి అన్నారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ను ఫార్మా బాధిత రైతులతో కలిసి ఆమెకు వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా సరస్వతి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. అధికారంలోకి వస్తే ఫార్మాసిటీని రద్దు చేస్తామని, ఫార్మా భూములను రైతులకు తిరిగి ఇస్తామని చెప్పి అధికారంలోకి రాగానే రైతులను కాంగ్రెస్ పూర్తిగా విస్మరించిందన్నారు.

రైతుల నుంచి భూములు తీసుకోవద్దని కోర్టు ఆదేశించినప్పటికి, అధికారులు కోర్టు ఆర్డర్ను దిక్కరిస్తూ భూములకు సర్వే చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఫార్మాసిటీకి ఇవ్వని 2500ల ఎకరాల భూములకు సంబంధించి కోర్టులో స్టే ఉండగానే ప్రభుత్వం పోలీసుల పహారా నడుమ సర్వే చేస్తూ రైతులను అధికారులు భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. రైతుల వద్ద నుంచి బలవంతంగా భూములను సేకరించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. అధికారులు ఎంత ప్రయత్నించినా ఫార్మాసిటీకి భూములిచ్చేదిలేదని ఆమె తెలిపారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఫార్మాసిటీ జీఓను అధికారికంగా పూర్తిగా రద్దు చేసి, రైతుల భూములకు అన్ని హక్కులు కల్పించి, రైతుల భూములను తిరిగి రైతులకు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన విధంగా ఇక్కడ కూడా భూ సేకరణను రద్దు చేయాలని కోరారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఫార్మా బాధిత రైతులకు న్యాయం జరిగేలా చూడాలని మీనాక్షి నటరాజన్ను కోరారు. రైతులకు న్యాయం జరిగేవరకు ఫార్మా వ్యతిరేఖ పోరాట కమిటి ఆధ్వర్యంలో పోరాడుతామని ఆమె స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఫార్మా వ్యతిరేక పోరాట కమిటి సభ్యులు కానమోని గణేష్, కుందారపు నారాయణ, రైతులు, తదితరులన్నారు.

## జేఎన్ఎస్లో తాత్కాలిక స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యేలు



సత్యమేవ జయతే – హనుమకొండ హనుమకొండ : హనుమకొండలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో(జేఎన్ఎస్) స్పోర్ట్స్ స్కూల్ కమ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ని తాత్కాలికంగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. స్కూల్ ఏర్పాటు కోసం ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్రెడ్డి, కేఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయి శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యటించి వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేడియం ఆవరణలో ఉన్న హాస్టల్ భవనాలు, ఇండోర్, ఔట్డోర్ క్రీడా మైదానాలను పరిశీలించి చేపట్టాల్సిన మరమ్మతులు, కల్పించాల్సిన సదుపాయాలను అధికారులకు సూచించారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యార్థులకు క్రీడా సదుపాయాలు ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డీవైఎస్వో గుగులోతు అశోక్‌కుమార్ స్టేడియంలో వసతి సౌకర్యాలపై వారికి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. ఈ ఆగస్టు నుంచే స్పోర్ట్స్ స్కూల్ తాత్కాలిక ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని గుర్తించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించినట్లు తెలిపారు.

బీసీసీఐని సంప్రదించి క్రికెట్ స్టేడియం నిర్మాణానికి నిధులు, స్పోర్ట్స్ స్కూల్ కంసెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్స్‌అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ అజీజ్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## రూ.4 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఆర్ఐ



సత్యమేవ జయతే – మహబూబ్‌నగర్ : జిల్లాలో ఏసీబీ దాడులు కలకలం సృష్టిస్తున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ తహసీల్ కార్యాలయం పై ఏసీబీ అధికారులు శుక్రవారం దాడి చేసి

రూ. 4వేలు లంచం తీసుకుంటున్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బాలసుబ్రమణ్యంను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

కల్యాణ లక్ష్మి పథకం కింద లబ్ధిదారుడు దరఖాస్తు చేసుకోగా ఆర్ఐ రూ.4వేలను డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా ఏసీబీ డీఎస్పీ నేతృత్వంలో అధికారులు శుక్రవారం దాడులు చేసి ఆర్ఐను పట్టుకున్నారు. ప్రభుత్వ విధుల్లో ఉంటూ అధికార దుర్వినియోగం, అవినీతి అక్రమాలకు పాల్పడ్డారంటూ ఆర్ఐపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి జ్యూడిషియల్ రిమాండ్‌కు పంపినట్లు ఏసీబీ అధికారులు వివరించారు. పబ్లిక్ సర్వెంట్ ఎవరైనా అవినీతి, అక్రమాలకు పాల్పడితే టోల్ ఫ్రీ నంబర్ 1064 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు.

## నల్లగొండ జిల్లాలో 106 మంది బాల కార్మికుల రెస్క్యూ

### - ఎస్పీ శరత్ చంద్ర పవార్



సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం ద్వారా నల్లగొండ జిల్లాలో రికార్డు స్థాయిలో బాల కార్మికులకు విముక్తి కల్పించినట్లు ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ఒక్క జూలై నెలలో 90 కేసుల్లో 106 మంది బాల కార్మికులను రెస్క్యూ చేసి కౌన్సిలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించామన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను శుక్రవారం ఆయన ఓ ప్రకటనలో వెల్లడించారు.

నల్లగొండ జిల్లా పరిధిలోని మూడు సబ్ డివిజన్లలో ఎస్పీ నేతృత్వంలో పోలీస్ శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్‌మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్‌మెంట్, ఇతర విభాగాల అధికారుల సమన్వయంతో టీమ్ లుగా ఏర్పడి ఒక్క జూలై నెలలోనే 106 మంది పిల్లలను రెస్క్యూ చేశారు. వీరిలో 94 మంది బాలలు, 12 మంది బాలికలు ఉన్నారు. వీరంతా ఎక్కువగా బీహార్, చత్తీస్‌గఢ్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు.

– బాలలతో పనులు చేయించుకుంటే కఠిన చర్యలు

బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని ఎస్పీ అన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలలతో పనులు చేయిస్తున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. వీధి బాలలను, బాల కార్మికులను చూసినప్పుడు, డయల్ 100 లేదా 1098 లేదా స్థానిక పోలీస్ వారికి సమాచారం అందించాలని పేర్కొన్నారు.

## రెవెన్యూ అధికారుల చేతివాటం..

## మునిపల్లిలో జోరుగా డబుల్ రిజిస్ట్రేషన్ల దందా



సత్యమేవ జయతే – మునిపల్లి

మునిపల్లి : సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలో భూముల డబుల్ రిజిస్ట్రేషన్ల దందా మూడు పువ్వులు ఆరుకాయలుగా జోరుగా కొనసాగుతుంది. ముంబై జాతీయ రహదారికి మునిపల్లితో పాటు కంకోల్,మేళసంఘం, ఖమ్మంపల్లి, గొర్రెగట్టు, పెద్ద గోపులారం, అంతరం గ్రామాల్లో డబుల్ రిజిస్ట్రేషన్ల భూముల అమ్మకాల వ్యాపారం స్పీడుగా దూసుకుపోతుంది.

గతంలో భూములు కొన్న వారు మ్యూటేషన్‌కు దరఖాస్తు చేసుకోవడంలో ఆలస్యం కావడమే ఆసరగా చేసుకుని మండలంలోని కొంతమంది రియల్ వ్యాపారులు తహసీల్ కార్యాలయంలో అధికారులతో ముందస్తు బేరం కుదుర్చుకుంటే తెల్లారే ఎవరికీ ఎలాంటి అనుమానం రాకుండా రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పూర్తి చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి 30 కిలోమీటర్ల దూరంలో లేని మునిపల్లి మండలంలో జోరుగా డబుల్ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నట్లు సంబంధిత ఉన్నత అధికారులకు సమాచారం ఉన్నప్పటికీ అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలకు దారితీస్తుంది. ఇటీవల మండల కేంద్రమైన మునిపల్లితో పాటు పెద్దగోపులారం, పెద్దచెల్మడ గ్రామాల్లో డబుల్ రిజిస్ట్రేషన్లు జరిగినట్లు పలువురు బాధితులు తహసీల్ కార్యాలయానికి వచ్చి సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేశారు.

– బుగ్గరామన్న చెరువు సైతం రిజిస్ట్రేషన్..

జిల్లాలోనే పేరుగాంచిన బుగ్గ రామన్న చెరువును గత నాలుగు సంవత్సరాల క్రితం మునిపల్లి తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన ప్రవీణ్ కుమార్ కొంతమంది రియల్ వ్యాపారులతో చేతులు కలిపి చెరువును రియల్ వ్యాపారులకు రిజిస్ట్రేషన్ చేయడం రెవెన్యూ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బుగ్గ రామన్న చెరువు రిజిస్ట్రేషన్ చేసిన రెవెన్యూ అధికారులపై విచారణ చేపట్టి సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల వాసులు కలెక్టర్‌ను కోరుతున్నారు.

– డబుల్ రిజిస్ట్రేషన్ లకు భలే డిమాండ్

ముంబై జాతీయ రహదారికే అతి దగ్గరలో ఉన్న భూములను టార్గెట్ చేసిన కొంతమంది రియల్ వ్యాపారులు ఎకరాకు సుమారు రూ. 5 లక్షల వరకు ముట్టజెప్పుతున్నట్లు పలువురు రియల్ వ్యాపారులు పేర్కొన్నారు. వచ్చే దాంట్లో రెవెన్యూ అధికారులకే సగం పోతుందని కొందరు డబుల్ రిజిస్ట్రేషన్‌కు వెనకడుగు వేస్తున్నట్లు సమాచారం. వక్ఫ్ భూములు సైతం రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. వక్ఫ్ భూములు కాపాడవలసిన రెవెన్యూ అధికారులు ఆడిందే ఆట.. పాడిందే పాటగా వ్యవహరిస్తున్నారని మండల వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో డబుల్ రిజిస్ట్రేషన్స్ నిలిపివేయాలని కోరుతూ పెద్దగాపులరాము రైతులు రెవెన్యూ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

## సందడిగా పంట పొలాలు.. బోరుబావుల వద్ద వరి నాట్లు ముమ్మరం



సత్యమేవ జయతే – సిద్దిపేట సిద్దిపేట : సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలో బోరు బావుల వద్ద వరి నాట్లు ఊపందుకున్నాయి. మండలం వ్యాప్తంగా 18,300 ఎకరాల సాగు విస్తీర్ణం ఉండగా.. 6.500 ఎకరాల్లో రైతులు పత్తి పంటను సాగు చేశారు. మరో 5,300 ఎకరాల్లో వరి పంట సాగుపై రైతులు దృష్టి సారించారు. గత వారం రోజులగా బోరుబావుల వద్ద వరి నాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

స్థానిక కూలీలతో పాటు బీహార్ నుంచి వచ్చిన కూలీలు కూడా వరి నాట్లు వేస్తున్నారు. కేవలం బోరు బావులు ఉన్న రైతులే వరి పంటపై దృష్టి సారించారు. మండలంలో1,300 ఎకరాల్లో మొక్కజొన్న వేయగా మరో 300 ఎకరాల్లో కూరగాయ పంటలను సాగు చేస్తున్నారు.

ఎలాంటి సాగునీటి వనరులులేని రైతులు పత్తి పంట వైపు మొగ్గు చూపుతున్నారు. మండల వ్యాప్తంగా వరి నాట్లు జోరుగా సాగుతున్నాయి. అందుకు అనుగుణంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పలు సలహాలు సూచనలు క్షేత్రస్థాయిలో పర్యటించి సూచిస్తున్నారు. యూరియా కొరత ఉండడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. అయినప్పటికీ పంటలు సాగులో నిమగ్నమయ్యారు. మల్లన్న సాగర్. కొండపోచమ్మ ప్రాజెక్టుల ద్వారా కాలువల ద్వారా నీరు అందించి గొలుసు కట్ట చెరువులను నింపితే వరి సాగు మరింత ఎక్కువగా సాగు అవుతుండేదని రైతులు పేర్కొంటున్నారు. కాల్వలు పూర్తి చేసినప్పటికీ నీటిని విడుదల చేయకపోవడంతో వర్షాలు సమృద్ధిగా లేకపోవడంతో బోరు బావులు లేని రైతులు పత్తి మొక్కజొన్న పంటలపై ఆధారపడి జీవిస్తున్నారు. గొలుసు కట్టు చెరువులు నింపితే పంటలు బాగా పండేవని రైతులు వాపోతున్నారు.

## స్థానిక ఎన్నికల్లో బిసిలదే హవా

### - అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌కు ఓటమి తప్పదు

### - సంగారెడ్డి బిసి నాయకులు మల్లేష్ గౌడ్ తెలిపారు



సత్యమేవ జయతే – సంగారెడ్డి సంగారెడ్డి : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలదే హవా ఉంటుందని సంగారెడ్డి బిసి నాయకులు మల్లేష్ గౌడ్ స్పష్టం చేశారు. సంగారెడ్డి పట్టణంలోని ఆయన మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీసిల జెండా ఎగరడం ఖాయమని, మరో 20 ఏండ్లు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీసిలే అని స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌కు ప్రజలు ఓటు వేసే పరిస్థితి లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ మరోసారి ప్రజలను బురిడి కొట్టించేందుకు పక్కా ప్రణాళికతో వస్తున్నదని, ఆ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి సమైక్యాంధ్ర కీలుబొమ్మ అని, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రుణం తీర్చుకుం టున్నారని విమర్శించారు. చంద్రబాబు కనుసన్నల్లోనే రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రానికి నష్టం కలిగించేలా సాగునీటి ప్రాజెక్టులకు అనుమతులు ఇస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్‌లపై అనుచితంగా విరుచుకుపడుతున్న రేవంత్‌రెడ్డి తన హెూదాకు తగ్గట్లు మాట్లడడం లేదని, ఈ విషయమై ప్రజలు విస్తృతంగా చర్చించుకుంటున్నారని తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ ఇస్తామని కాంగ్రెస్, బీజేపీలు కాలయాపన చేస్తున్నాయని, గత స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో నాలుగు బీసీ, రెండు ఓసీ, ఒకటి ఎస్టీకి కేటాయించినట్లు గుర్తు చేశారు. సంగారెడ్డి మున్సిపాలిటీలో కూడా 23 మంది బీసీ అభ్యర్థులకు టికెట్లు ఇవ్వాలని డిమాండ్. మున్సిపాలిటీ ఏర్పడినప్పటి నుంచి సంగారెడ్డి 38 వార్డులు ఉంటే దాంట్లో బిసిలకి 42 శతం బిసిలకి హక్కు కల్పించాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందేందుకు పోలీసు, ప్రభుత్వ యంత్రాంగాన్ని వినియోగించుకుంటుందని, దానికి ప్రతిగా బీసీ నాయకులు, కార్యకర్తలు సమష్టి కృషితో పనిచేసి ఎన్నికల్లో విజయబావుటా ఎగరేవేయాలని అన్నారు.

## కేసీఆర్ కల సాకారం.. నేడు యాదాద్రి థర్మల్ ప్రాజెక్టు మొదటి యూనిట్ జాతికి అంకితం

### - ప్రారంభోత్సవ ంలో పాల్గొననున్న డిప్యూటీ సీఎం, ముగ్గురు మంత్రులు

### - వైటీపీఎస్ ఉత్పత్తి చేసిన 1600 మెగావాట్ల విద్యుత్తు రాష్ట్రానికే..

### - దార్శనికుడి నాటి ముందుచూపే.. నేటి వెలుగు జిలుగులు



సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : తెలంగాణ ఆవిర్భావానికి ముందు అంధకారంలో ఉన్న రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభాన్ని అధిగమించి రైతులకు పూర్తి స్థాయి లో విద్యుత్తును సరఫరా చేసి, మిగులు విద్యుత్తు రాష్ట్రంగా నిలిపి, రాష్టం లో వెలుగు జిలుగులు నింపిన నాటి సీఎం కేసీఆర్ కల సాకారం కానున్నది. శుక్రవారం యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లోని మొదటి యూనిట్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ముగ్గురు మంత్రులతో కలిసి ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు. బీఆర్ఎస్ హయాం లో నాటి సీఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నల్లగొండ జిల్లాలోని దామరచర్ల మండలంలో రూ.25 వేల కోట్ల తో ఐదు యూనిట్లతో 4వేల మెగావాట్ల పవర్ ప్లాం టుకు 2015 జూన్ 8న టీఎస్ జెన్‌కో ఆధ్వర్యంలో శ్రీ కారం చేట్టా రు. కేసీఆర్ మానసపుత్రిక గా పేర్కొన్న ఈ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులను ప్రభుత్వ రంగసంస్థ అయిన బీహెచ్ఈఎల్‌కు అప్పగించారు. అన్ని అనుమతులతో 2017 అక్టోబర్‌లో ఐదు ప్లాంట్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. కరోనా కారణంగా ఇతర రాష్ట్రాల కార్మికులు తమ స్వస్థలాలకు వెళ్లడంతో పనులు మొదట్లో వేగంగా కొనసాగినా మధ్యలో రెండేండ్లు జాప్యం జరిగింది.

కరోనా అనంతరం పనులు వేగంగా చేపట్టడంతో రిజర్యాయర్లు, బాయిలర్లు, కూలింగ్ టవర్లు, సబ్‌స్టేషన్ల పనులన్నీ పూర్తయ్యాయి. దీంతో పాటు రూ.100 కోట్లతో 8 కిలోమీటర్ల పరిధిలో రైల్వేలైన్లు పనులను కూడా పూర్తి చేశారు. పవర్‌ప్లాంటు నిర్మాణ పనులను కేసీఆర్ నిత్యం పర్యవేక్షిస్తూ త్వరగా పూర్తయ్యేలా అధికారుల మధ్య సమన్వయం చేస్తూ మూడు సార్లు పవర్ ప్లాంట్ పనులను పరిశీలించారు. దీనితో ప్లాంటులో మొదటి, రెండో యూనిట్ల పనులు 90శాతం పూర్తి కావడంతో ట్రయల్ రన్‌కు సిద్ధమైంది. మిగతా యూనిట్ల పనులు కూడా 70శా తం పూర్తయిన సమయంలో చెన్నై, ముంబయికి చెందిన సామాజిక వేత్తలు ఎన్‌జీటీలో కేసు వేయడంతో విద్యుత్తు ఉత్పత్తికి బ్రేక్ పడింది. ఇంతలో ఎన్నికలు జరిగి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభు త్వం మొదట రెండోయూనిట్‌ను ప్రారంభించి 800 మెగావాట్ల విద్యుత్తును ప్రారంభించింది. దీంతో పాటు నేడు (శుక్రవారం) మొదటి యూనిట్‌ను కూడా ప్రారంభించనున్నారు. శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మరో ముగ్గురు మంత్రులు కలిసి ప్లాంటును ప్రారంభించి, జాతికి అంకితం చేయనున్నారు. నాడు సీఎం కేసీఆర్ చూపిన దార్శనికత కారణంగా నేడు రాష్ట్రానికి 1600 యూనిట్ల విద్యుత్తు అందనుంది. విద్యుత్తు కొరతను అధిగమించేందుకు ఆధారం కానుంది.

– అవరోధాలు అధిగమించి..

తెలంగాణ ఆవిర్భావం అనంతరం కేసీఆర్ సీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఏడాదిలోనే విద్యుత్తు రం గంపై ప్రత్యేక దృష్టి సారించి పవర్ ప్లాంటు ఏర్పాటుకు కృష్ణా, మూసీ నదుల తీరంలో ఉన్న దామరచర్ల మం దలంలో యాదాద్రి వపర్ ప్లాంట్‌ను ఏర్పాటుకు శ్రీకా రం చుట్టారు. 25 వేల కోట్లతో నాలుగువేల మెగావాట్ల పవర్ ప్లాంటు ఏర్పాటుకు 2014లో కేసీఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం భూసేకరణలో అనేక ఆటంకాలు ఎదురైనా వాటిని చాకచక్యంగా పరిష్కరించారు. ప్లాంటు కింద 5668 ఎకరాల భూమిని సేకరించగా, అందులో 4676 ఎకరాలు అటవీశాఖ భూమి ఉంది. ఇందులో 702 ఎకరాల్లో ఎంక్రోచర్లు సాగుచేసుకుంటున్నారు. వారికి కూడా మానవతా దృక్పథంతో ఆరు లక్షల నష్టపరిహారం అందజేశారు. ప్లాంటు కింద నష్టపోయిన రెండు తండాలకు ఆర్ఎండ్ఆర్ ప్యాకేజీ అందజేశారు. 550 మంది భూ నిర్వాసితులను గుర్తించి పరిహారం అందజేశారు.. ఆ సమయంలో కేసీఆర్ తాను కూడా భూ నిర్వాసితుడినేనని, వారి బాధలకు తనకు తెలుసంటూ ఎవరికీ అన్యాయం జరుగకుండా చూస్తానని చెప్పి, అందరినీ ఒప్పించి ప్లాంటు పనులు ప్రారంభించి పనులను పూర్తిచేశారు. నాడు దార్శనికుడు శ్రీకారం చుట్టి, ప్రారంభించిన వెలుగు జిలుగుల ప్రాజెక్టు నేడు జాతికి అంకితం చేయడంతో విద్యుత్తు ఉత్పత్తి చేసేందుకు సిద్ధమైంది.

## వైటీపీఎస్ మొదటి యూనిట్ ప్రారంభం

## - జాతికి అంకితం చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

### - పాల్గొన్న మండలి చైర్మన్, మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే





సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : నల్లగొండ జిల్లా దామర్లచర్ల మండలం వీర్లపాలెం వద్ద గల యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని స్టేజ్ –1 లోని 800 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం కలిగిన ఒకటవ యూనిట్‌ను శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అలాగే రూ.970 కోట్ల వ్యయంతో వైటీపీఎస్‌లో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. ఈ డిసెంబర్ చివరి నాటికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని అన్ని యూనిట్లను పూర్తిచేసి 2026 జనవరి నుండి పూర్తిస్థాయిలో విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందుకుగాను నిర్దేశించిన క్యాలెండర్ ప్రకారం పని చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

అదేవిధంగా టౌన్‌షిప్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాల, ఆస్పత్రులు నిర్మించి, అంబులెన్స్ ఏర్పాటు చేసి పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా మేలు జరిగేలా చూడాలన్నారు. బొగ్గు లారీలు, బూడిద లారీలతో రోడ్లు దెబ్బతిన్న కారణంగా సీసీ రోడ్లను మంజూరు చేయడం జరిగిందని, యుద్ధ ప్రాతిపదికన సీసీ రోడ్ల నిర్మాణాన్ని పూర్తిచేయాలని, ఇందుకు సంబంధించి నష్ట పరిహారం, భూ సేకరణకు సంబంధించిన పనులు సైతం వెంటనే పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర జెన్‌కో సీఎండీ డాక్టర్ హరీశ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వైటీపీఎస్ ప్రస్తుత పరిస్థితిని వివరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి, రోడ్లు–భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్, హైడల్ డైరెక్టర్ బాలరాజు, కోల్ డైరెక్టర్ నాగయ్య, థర్మల్ డైరెక్టర్ వై.రాజశేఖర్ రెడ్డి, జెన్‌కో సివిల్ డైరెక్టర్ అజయ్, జెన్‌కో హెచ్‌ఆర్ డైరెక్టర్ వి.కుమార్ రాజు, వైటీపీఎస్ పర్యవేక్షక ఇంజినీర్, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ది ఆపన్న హస్తం కాదు మొండి చెయ్యి.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర విమర్శలు




సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీది ఆపన్న హస్తం కాదు మొండి చెయ్యి అని బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నుండి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వరకు ఎందరో ఎస్సీ మంత్రులున్నా, స్పీకరున్నా ఎస్సీలకు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వంలో మొండి 'చేయే' మిగులుతున్నది అని ఆర్ఎస్పీ ధ్వజమెత్తారు. కేసీఆర్ పాలనలో ఇట్లెన్నడూ జరగలేదు అని ఆయన గుర్తు చేశారు.

నేడు రేవంత్ ప్రభుత్వం ఎస్సీలకు ప్రత్యేక గైడ్ లైన్స్ తీసుకొచ్చింది. ఇంజనీరింగ్ కాలేజీలో చేరాలంటే ఫీజు విద్యార్థులే కట్టాలంట.

ఇది కూడా కేవలం ఎస్సీలకు మాత్రమే ప్రత్యేక నిబంధన అంట. లక్ష రూపాయల ఫీజు ఎస్సీ విద్యార్థులు ఎలా కడుతారు? ఎందుకింత కోపం పేదల మీద రేవంత్ రెడ్డి..? అని ఆర్ఎస్పీ నిలదీశారు.

గత ఏడాది వరకు ఇంజనీరింగ్ విద్యార్థులకు ట్యూషన్ ఫీజు, మెయింటనెన్స్ ఫీజు అన్నిటిని ప్రభుత్వం ఫీజు రియింబర్స్‌మెంట్ కింద కాలేజ్ అకౌంట్‌కి పంపేవారు. కానీ ఈ ఏడాది నుండి కాలేజీకి చెల్లించే ఫీజు రియింబర్స్‌మెంట్ డబ్బులు, విద్యార్థుల అకౌంట్‌కి పంపిస్తామని చెబుతుంది. గత సంవత్సరం వరకు కాలేజీ యాజమాన్యాలు ఒక్క రూపాయి ఫీజు అడగకుండానే అడ్మిషన్ ఇచ్చేవారు. కానీ ఇపుడు %జూ్రాజజు% మంచి ర్యాంకు తెచ్చుకుని కన్వీనర్ కోటాలో సీటు పొందినా, ఖచ్చితంగా కాలేజీ ఫీజు కడితేనే అడ్మిషన్ ఇస్తామని చెబుతున్నారు. ఏమన్నా అంటే చూడండి ప్రభుత్వమే గైడ్ లైన్స్ ఇచ్చింది అని యాజమాన్యాలు చెబుతున్నాయని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్‌లో మీరు విద్యాజ్యోతుల పథకం పెట్టింది ఇలా మోసం చేయడానికేనా అని ఖర్గేను ఆర్ఎస్పీ నిలదీశారు. కేవలం ఎస్సీలే ఏం పాపం చేశారు? వారు ఇంజనీరింగ్ చదువులు చదువద్దా? ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వంటి కోర్సులు చేయద్దా? సీట్ అలాట్‌మెంట్ ఆర్డర్‌లో కూడా ఈ విషయాన్ని ప్రభుత్వం/అధికారులు చెప్పలేదు ఎందుకు? అన్ని వర్గాలను కాకుండా కేవలం ఎస్సీలకే ఈ అనాగరిక నిబంధన ఎందుకు? బండి సంజయ్, కిషన్ రెడ్డి, రాంచందర్ రావు ఎస్సీ వర్గీకరణ చేశామని ఒక పక్క చెబుతూ, మరో పక్క ఈ ఫీజుల దోపిడీ ఏమిటీ? కేసిఆర్ ప్రభుత్వంలో ఏనాడు ఇలాంటి అన్యాయం జరగలేదు. రేవంత్ రెడ్డి, మిగతా మంత్రులు రాజీనామా చేయండి లేదా లేదా ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు న్యాయం చేయండి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

సత్యమేవ జయతే
శనివారం 02 ఆగస్టు 2025

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



1పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం గ అధ్యక్షుడు తెలుగు జంగం నాగన్న సతిమణి రాములమ్మ శుక్రవారం తెల్లవారు జామున గుండెనొప్పితో మృతి చెందింది.విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వారి కుటుంబ సభ్యులకు తక్షణ సహాయంగా మేఘన్న ఆత్మీయ భరోసా ద్వారా రూ 5000 తన పిఎం గోపాల్ ద్వారా మృతురాలి భర్త నాగన్న కు అందజేశారుకార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు సుదర్శన్, ముదిరాజ్ సంఘం నాయకులు కృష్ణయ్య, తిరుపతి, నిరంజన్, టైలర్ కుర్మయ్య, మాజీ ఎంపిటిసి బాలప్ప, సైదులు, డి కృష్ణయ్య, వెంకయ్య, రాములు, పెద్దమందడి నాగభూషణం, బుద్ధారం శేఖర్, నిలేందర్ తదితరులు పాల్గొన్నారు

## గౌని వారి వివాహ వేడుకలో పాల్గొన్నడాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి



పెబ్బేరు మండలపార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని బుచ్చా రెడ్డి గారి కుమారుడు గౌని ఓంప్రకాష్ రెడ్డి సోని వారి రిసెప్షన్ జెవిఆర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి హాజరైన డాక్టర్ జిల్లేల ఆదిత్య రెడ్డి గారు వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు నేషనల్ కోఆర్డినేటర్ గారు నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు, తోమాలపల్లి కృపాకర్ రెడ్డి ఎండి బాబా జనపెట నాగరాజు ఈశ్వర్ రెడ్డి పాతపల్లి చంద్రశేఖర్ అయ్యవారిపల్లి ఆనంద్ సాగర్ కురుమూర్తి శశిధర్ రెడ్డి, తిప్పాయిపల్లి నవీన్ గౌడ్ భరత్ విజయ్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి రాజు నాయక్ పి అనిల్, ఆరీఫ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ పగిడాల శ్రీనివాస్

### యాపర్ల జిహెచ్ఎం ప్రధానోపాధ్యాయులుగా కొనసాగుతూ నేడు ఉద్యోగ విరమణ సన్మాన గ్రహీత.....

### పలుస శంకర్ గౌడ్



జిహెచ్ఎం ప్రధానోపాధ్యాయులు ని సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన. తూడి మేఘ రెడ్డి వనపర్తి శాసనసభ్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్లికాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లాపూర్వారితో పాటు ఉపాధ్యాయ సంఘాల సభ్యులు వివిధ ప్రజా సంఘాల నాయకులు పూర్వపు వివిధ స్థాయిలలో ఉద్యోగ విరమణ పొందిన సభ్యులు ఉపాధ్యాయులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాజా మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు.



నెల్లికుదురు అమూల్య గార్డెన్స్ లో జరిగిన జడల సదానందం - జ్యోతి కుమార్తె వివాహ మహోత్సవంలో భాగంగా ఇనుగుర్తి బీ ఆర్ ఎస్ పార్టీ. నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు బేతమళ్ళ చంద్రయ్య ప్రధాన కార్యదర్శి గండు నాగన్న
మాజీసర్పంచ్ జాటోత్ అరుణ హరిచంద్రు, మాజీ ఉపసర్పంచ్ గుండ్ర పెళ్ళి దేవేందర్,పెంతల యాకన్న వారిదగ్గరి ఆత్మీయులుకందునూరి ఆగన్న,సొల్లేటి ఉపేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# మేం ఎవర్నీ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోలేదు..

### - మంత్రి కోమటిరెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ ఘాటు వ్యాఖ్యలు



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల అనర్హత వేటుపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు గురువారం తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌కు సూచించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో స్పీకర్ నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. సుప్రీంకోర్టు డెడ్‌లైన్ ప్రకారం.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు వేస్తూ స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాల్సిందేనని న్యాయకోవిదులు అభిప్రాయపడుతున్నారు. లేకపోతే కోర్టు ధిక్కరణ చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని చెప్తున్నారు.

సుప్రీంకోర్టు ఆదేశాలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో ఎవరూ చేరలేదు.. మేము బీఆర్ఎస్ నుండి ఎవరినీ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోలేదు అని వ్యాఖ్యానించారు. కోమటిరెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ పార్టీ ఘాటుగా స్పందించింది. ఉప ఎన్నికలు వస్తాయనే భయం అప్పుడే కోమటిరెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీలో మొదలైంది అని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. అందుకే కాంగ్రెస్ నేతలు మతి భ్రమించి మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ ధ్వజమెత్తింది. ఈ సందర్భంగా పార్టీ మారిన ఎమ్మెల్యేల పేర్లు ప్రస్తావిస్తూ.. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ పలు ప్రశ్నలు సంధించింది. ఈ పది మంది ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలోకి ఎవరు ఆహ్వానించారు..? ఎవరు చేర్చుకున్నారు..? అని బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నించింది.

- కోమటిరెడ్డికి బీఆర్ఎస్ పార్టీ సంధించిన ప్రశ్నలు ఇవే..

1) పార్లమెంటు ఎన్నికల్లో దానం నాగేందర్‌కు కాంగ్రెస్ బీ-ఫాం ఇచ్చిన గాడిద కొడుకు ఎవడు?

2) ప్రతిపక్ష బీఆర్ఎస్ ప్రతిపాదనలు కాదని, అరికెపూడి గాంధీకి పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పదవి ఇచ్చిన సన్నాసి ఎవడు?

3) కడియం శ్రీహరి ఇంటికి వెళ్లి, కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించిన సుప్పనాతి ఎవరు?

4) కాలె యాదయ్యకు కాంగ్రెస్ కండువాలు కప్పి, కాంగ్రెస్ పార్టీకి ప్రచారం చేయించిన దగుల్బాజీ ఎవరు?

5) ఇంటికి వెళ్లి మరీ పోచారం శ్రీనివాస్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలోకి పిలిచి, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గేతో కండువా కప్పించిన పిట్టలదొర రేవంత్ రెడ్డి కాదా?

6) ఒరిజినల్ కాంగ్రెస్ లీడర్ అయిన జగిత్యాల జీవన్ రెడ్డి రాజకీయంగా నా గొంతుకోశారని రోజూ దుమ్మెత్తిపోస్తున్నది సంజయ్‌ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నందుకు కాదా?

7) బీఆర్ఎస్ పార్టీలోకి తిరిగి వెళ్ళొద్దని బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిని బెంగళూరు తీసుకెళ్లి, కాళ్లు పట్టుకున్న చిల్లరగాడు ఎవడు?

8) ప్రకాష్ గౌడ్‌కు కాంగ్రెస్ కండువా కప్పి, దాన్ని దేవుడి కండువా అని అబద్ధాలాడిన నల్లికుట్లోడు ఎవడు?

9) గూడెం మహిపాల్ రెడ్డిని ఇంటికి పిలిపించుకుని కాంగ్రెస్ జెండా కప్పిన అష్టదరిద్రుడు ఎవడు?

10) ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్‌కు ఉన్న ఏకైక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుని కాంగ్రెస్‌లో చేర్చుకుని పత్రికల్లో పిచ్చి రాతలు రాయించి శునకానందం పొందినోడు ఎవడు?

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుల పంపిణీ

### సన్నబియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది

### ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అధికారంలో ఉన్న పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం అందించలేదని,అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని,సన్నబియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు.శుక్రవారం పెబ్బేరు పట్టణంలోని సహారా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి హాజరై లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...దేశంలో సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.జిల్లాలో అర్హులైన పేదవారికి ఆహార భద్రత కల్పించి,ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలను అందజేసేందుకు కృత నిశ్చయంతో ఉన్నట్లు పేర్కొన్నారు.రాష్ట్రంలో చాలా కాలం తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డులు పంపిణీ చేస్తోందని తెలిపారు.సన్నవడ్లు పండించే రైతులం దరికీ బోనస్ ఇవ్వడంతో పాటు రెండు లక్షల రుణమాఫీ కూడా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు.గత ప్రభుత్వంలో ప్రజలు రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకొని ఆఫీసుల చుట్టూ తిరిగి అలిసిపోయారే తప్ప ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదన్నారు.కారు, ట్రాక్టర్ ఉందని రేషన్ కార్డు కోత పెట్టవద్దని, వారి ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకొని రేషన్ కార్డులు ఇవ్వాలని అధికారులకు సూచించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్కడ ఎన్నికలు ఉంటే అక్కడ సంక్షేమ పథకాలు అమలు చేసిందని విమర్శించారు.ఎన్నికలతో సంబంధం లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. దేశంలో సన్నబియ్యం ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని సీఎం రేవంత్ రెడ్డిని కొనియాడారు.కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ...ప్రతి లబ్ధిదారుడు రేషన్ కార్డును భద్రపరచుకోవాలని,ప్రతి సంక్షేమ పథకానికి ఇది ఉపయోగంగా ఉంటుందని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు. ప్రజలు ఎప్పుడైనా నూతన రేషన్ కార్డుల కొరకు గానీ,కుటుంబ సభ్యుల పేర్లు చేర్చుటకు గాను దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. రేషన్ కార్డులు పొందిన వారు క్రమం తప్పకుండా తమ కోటా బియ్యాన్ని పొందాలన్నారు. ప్రభుత్వం నాణ్యమైన బియ్యాన్ని అందిస్తుందని, ప్రజలు వాటిని వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు,అధికారులు,ప్రజాప్రతినిధులు,రేషన్ కార్డుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టు దామెర రాజేందర్ పై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలి

### -ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్

### -కలెక్టర్ ను కలిసిన జర్నలిస్టు

హన్మకొండ జిల్లాలో ఇటీవల సీనియర్ జర్నలిస్టు దామెర రాజేందర్ పై ఐనవోలు పోలీసులు పెట్టిన తప్పుడు కేసును వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,వల్లాల జగన్,బండి విజయ్ కుమార్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుడుతాడి బాపురావు, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు టీవీ రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్ తదితరులు గురువారం హన్మకొండ జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. జర్నలిస్టు దామెర రాజేందర్ పై ఐనవోలు పోలీసులు బనాయించిన తప్పుడు కేసు వివరాలను వారు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ,రాజేందర్ గతంలో దాదాపు పదేండ్లు వివిధ పత్రికల్లో రిపోర్టర్ గా పనిచేశారని, ప్రస్తుతం సొంత పత్రికను నడుపుతున్నారని,ఐనవోలు తహశీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై రాజేందర్ పత్రికలో వరుస కథనాలు ప్రచురించారని తెలిపారు. దీనిని మనసులో పెట్టుకున్న ఐనవోలు తహశీల్దార్ రాజేందర్ పై కుట్రపన్ని పథకం ప్రకారం ఓ యూట్యూబర్ సహాయంతో పోలీసులతో కుమ్ముక్కై కావాలని తప్పుడు కేసు నమోదు చేయించి జైలుకు పంపించారని ఆరోపించారు. నీతి, నిజాయితీతో వార్తలు రాస్తున్న జర్నలిస్టులపై ఇలాంటి తప్పుడు కేసులు పెట్టడం




సరైంది కాదని అన్నారు. కావాలని ఒకరిద్దరు రాజేందర్ పై సోషల్ మీడియా వేదికగా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, తప్పుడు ప్రచారాలు చేస్తున్న యూట్యూబర్ ను వదిలేసి ఏ తప్పు చేయని జర్నలిస్టు రాజేందర్ పై పోలీసులు అక్రమంగా కేసు బనాయించి వేధిస్తున్నారని అన్నారు.ఈ కుట్రపూరిత అక్రమ కేసు వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టు రాజేందర్ పై పోలీసులు పెట్టిన కేసును ఉపసంహరింపజేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఐనవోలు తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన భూములు, ప్లాట్ల అక్రమ రిజిస్ట్రేషన్ లపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. జర్నలిస్టులపై పోలీసులు పెట్టిన అక్రమ కేసులకు బాధ్యులైన ఐనవోలు తహశీల్దార్, ఎస్ ఐలను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి జర్నలిస్టు దామెర రాజేందర్ పై అక్రమ కేసు తొలగించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయాల్సి వస్తుందని మామిడి సోమయ్య హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొలమాని గోపాల్, పాలడుగుల సురేందర్, సభ్యులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే అమృతం -సూపర్వైజర్ పీవీ రమణ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్:తల్లి పాల వారోత్సవాలను వేపల్లగడ్డ గ్రామంలో శుక్రవారం ఐసీడీస్ కొత్తగూడెం అర్బన్ ప్రాజెక్టు సూపర్వైజర్ పీవీ రమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 1నుండి7 వరకు జరుపుకుంటారని అన్నారు తల్లి పాల వారోత్సవాల ర్యాలీని గ్రామంలో నిర్వహించారు బిడ్డ పుట్టిన గంటలోపే పాలిచ్చేలా తల్లికి సాయం చేయాలన్నదే వారోత్సవాల ఉద్దేశం అని అమ్మపాలు అమృతం నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయి అని ప్రకృతి సిద్ధంగా లభించే పాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయి అన్నారు తల్లి పాల ల్లో వివిధ రకాల పోషకాలుంటాయి అవి శిశువు పెరుగుదలకు ఉపకరిస్తాయి అన్నారుఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు నిర్మల,శారద,కళావతి,పద్మ,మాధవి, సరస్వతి, అనిత, సరోజ, హేమలత, వీరమ్మ, రుక్మిణి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## పొలం బాట పట్టిన ఎమ్మెల్యే కోరం కనకయ్య .

### రైతు కూలీ అక్క చెల్లమ్మలతో కలిసి ఎమ్మెల్యే సహపంక్తిభోజనం.



.టేకులపల్లి మండలం పర్యాటనలో భాగంగా మధ్యాహన్నం భోజనం విరామ సమయంలో బేతంపుడి గ్రామంలో రోడ్డు వెంబడి పొలాలో నాటు వెసే రైతు కూలీ అక్క ,చెల్లమ్మల వద్ద కారు ఆపి వారితో కలిసి సంపక్తి భోజనం చేసి ,స్వయంగా పొలం లో నారు పీకి ,వరి నాటు వేసిన ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య .

# తాజా ఫ్రూట్స్‌తోనే వేసవిలో ఆరోగ్యం..

## - మండే ఎండకు పండే రక్ష - పండ్లు, పండ్ల రసాలతో శరీరానికి పోషకాలు



మండే కాలమ్‌లో.. పండే బలం..!! మరి ఈ పండ్లలో ఉన్న పోషకాలు ఏంటో తెలుసా..?వేసవి నుంచి ఈ పండ్ల ద్వారా ఎలా రక్షణ పొందవచ్చో తెలుసా..?ఫిట్‌నెస్ కోసం యోగా, వాకింగ్, జాగింగ్, జిమ్ చేయడం, ఫిట్‌నెస్ సెంటర్లకు పరుగులు తీయడం మాత్రమే కాదు.

మండే కాలమ్‌లో.. పండే బలం..!! మరి ఈ పండ్లలో ఉన్న పోషకాలు ఏంటో తెలుసా..?వేసవి నుంచి ఈ పండ్ల ద్వారా ఎలా రక్షణ పొందవచ్చో తెలుసా..?ఫిట్‌నెస్ కోసం యోగా, వాకింగ్, జాగింగ్, జిమ్ చేయడం, ఫిట్‌నెస్ సెంటర్లకు పరుగులు తీయడం మాత్రమే కాదు.. ఆయా కాలాల్లో విరివిగా లభించే పండ్లను, పండ్ల రసాలనూ తీసుకోవడంతో ఆరోగ్యాన్ని ఫిట్‌గా ఉంచుకోవచ్చు. అంతేకాదు ఈ ఎండాకాలంలో 'పండంటి' ఆరోగ్యాన్ని మీ సొంతం చేసుకోవాలంటే 'మండే ఎండకు పండే రక్ష' అని మీరు తెలుసుకోక తప్పదు. అందుకే ఈ వేసవిలో లభించే పండ్లను, వాటిలో ఉండే పోషకాలను మీ కోసం అందిస్తున్నాం..

**పుచ్చకాయతో ఎంతో చలువ..**

వేసవిలో లభ్యమయ్యే పుచ్చకాయ శరీరాన్ని చల్లబరచడంలో బాగా ఉపకరిస్తుంది. అత్యధిక శాతం నీరు కలిగి ఉండే పుచ్చ ప్రధానంగా వేసవిలో ఎంతో మేలు చేస్తుంది. ముదురు ఎరుపు లేక గులాబీ రంగు పుచ్చకాయ గుజ్జులో కెరోటినాయిడ్స్, బీటా కెరోటిన్లు పుష్కలంగా ఉంటాయి. వీటిని శరీరం 'ఏ' విటమిన్‌గా మార్చుకుంటుంది. ఇంకా పుచ్చకాయలో బీ6, 'సీ', పీచు పదార్థాలు బాగా లభిస్తాయి. నీటి శాతం ఎక్కువగా ఉండటంతో శరీర ఉష్ణోగ్రతను తొందరగా తగ్గించి చల్లబరచడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. సుక్రోజో, గ్లూకోజ్, ఫ్రక్టోజ్‌లు పుచ్చకాయలో ఎక్కువగా లభిస్తాయి.

**పోషకాల సపోట..**

సపోట మంచి పౌష్టికరమైనదని వైద్యులు చెబుతారు. కాల్షియం, ఐరన్‌లు ఈ పండు లో సమృద్ధిగా లభిస్తాయి. బీ1, బీ6, బీ12తో పాటు విటమిన్ ఈ విటమిన్ కూడా సపోటలో లభిస్తుంది. ఈ పండులో నీటి నిల్వ ఎక్కువగా ఉండటంతో వేసవి తాపం తీర్చడంలో బాగా ఉపకరిస్తుంది. జీర్ణం అయ్యేందుకు కాస్త ఎక్కువ సమయం తీసుకున్నా శరీరానికి ఎంతో మేలు చేసే పండుగా సపోటకు పేరుంది.

**దానిమ్మతో రక్తహీనత దూరం..**

దానిమ్మ పండు రక్తహీనతను దూరం చేస్తుంది. రక్తం సరిపడ లేక ఇబ్బంది పడుతున్న వారు దానిమ్మ రసాన్ని ప్రతి రోజూ ఓగ్లాసు తాగితే రక్త హీనత నుంచి బయటపడొచ్చు. అలాగే ఈ పండు వేసవిలో వడ దెబ్బ నుంచి రక్షణ కల్పిస్తుంది. ఈ పండులో పొటాషియం 666 మిల్లీ గ్రాములు, పాస్ఫరస్ 102 మిల్లీగ్రా, మెగ్నీషియం 34 మిల్లీ గ్రా, కాల్షియం 28 మిల్లీ గ్రా ఉంటాయి.

**అరటితో జీర్ణం..**

అరటి పండు సులభంగా జీర్ణమై రక్తంలో కలుస్తుంది. ఇది మలబద్ధకాన్ని నివారించడంలో బాగా పని చేస్తుంది. శరీరంలోని కొలెస్ట్రాల్ తగ్గించి అధిక రక్తపోటును కంట్రోల్‌లో ఉంచుతుంది. మినరల్స్, పొటాషియం అరటిలో ఎక్కువగా లభిస్తాయి. ఈ పండులో 70.1 గ్రాముల నీరు ఉంటుంది. ప్రోటీన్లు 1.2 గ్రాములు, కొవ్వు 0.3 గ్రాములు, పిండిపదార్థాలు 27.2 గ్రాములు, కాల్షియం 17 మిల్లీ గ్రాములు, ఇనుము 0.4 మిల్లీ గ్రాములు, సోడియం 37 మిల్లీ గ్రాములు, పొటాషియం 88మిల్లీ గ్రాములు, జింక్ 0.15 మి.గ్రాలు, క్రోమియం 0.004 మి.గ్రాలు, కెరోటిన్ 78 మైక్రోగ్రాములు, థయామిన్ 0.0.5 మిల్లీ గ్రాములు, శక్తి 116 కిలో కాలరీలు ఉంటాయి.

**పైనాపిల్‌లో ఎన్నో విలువలు..**

పైనాపిల్‌లో బోలెడన్ని విలువలున్నాయి. 100 గ్రాముల పైనాపిల్(అనాస) పండులో 87.8 శాతం నీరు ఉంటుంది. 0.4 గ్రాముల ప్రోటీన్లుంటాయి. కొవ్వు 0.1 గ్రాము మాత్రమే ఉంటుంది. పిండి పదార్థాలు 10.8 గ్రాములు, కాల్షియం 20 మిల్లీ గ్రాములు వంద గ్రాముల పైనాపిల్‌లో లభిస్తాయి. అలాగే పాస్ఫరస్ 9 మిల్లీ గ్రాములు, ఇనుము 2.4 మిల్లీగ్రాములు, సోడియం 34.7 మిల్లీ గ్రాములు, పొటాషియం 37 మిల్లీ గ్రాములు, మాంగనీస్ 0.56 మిల్లీ గ్రాములు, కెరోటిన్ 18 మైక్రో గ్రాములు, శక్తి 46 కిలో కాలరీలు ఉంటాయి. వేసవి కాలంలో చల్లదనాన్ని చేకూర్చే ఈ పండును ఎక్కువగా జ్యూస్ రూపంలోనే సేవిస్తారు.

**జామతో జీవకణాల వృద్ధి..**

జామ పండులో యాంటీ యాక్సిడెంట్లు చాలా ఎక్కువగా ఉంటాయి. జామ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇవి ఎంత ఎక్కువగా తింటే అంతమంచిదని వైద్యులు చెబుతున్నారు. మనిషి వయసుతోపాటే శరీరంలో ఉండే కొన్నిరకాల జీవ కణాలు పాడిబారిపోతాయి. జామలో ఉండే యాంటీ యాక్సిడెంట్లు ఈ ప్రత్యేకమైన కణాలను పాడవకుండా కాపాడుతాయి. వయసు పెరుగుతున్న కొద్దీ ఏర్పడే డీ-జనరేటివ్ వ్యాధులను, క్యాన్సర్ వ్యాధిని, ముసలితనాన్ని దరిచేరకుండా చేస్తుంది. బాగా ఎక్కువగా యాంటీ యాక్సిడెంట్లు లభించే 100 గ్రాముల పండులో 496 మిల్లీ గ్రాముల యాంటీయాంటీ యాక్సిడెంట్లు లభిస్తాయి.

**శరీర వేడి తగ్గించే కర్బూజ..**

దోస జాతికి చెందిన ఈ పండు తినడం వల్ల వేసవిలో ఎంతో చలువ చేస్తుంది. శరీరంలో వేడిని గణనీయంగా తగ్గించడంలో కర్బూజ దిట్ట. కేలరీలు లేని తీపిదనం కర్బూజలో లభిస్తుంది. ఆకలి మందగించడం, బరువు తగ్గడం, మలబద్ధకం, మూత్రనాళ సమస్యలు, ఎసిడిటీ, అల్సర్‌లాంటి సమస్యలున్నవారు ఈ పండు గుజ్జును తగిన నీళ్లలో కలుపుకుని తాగితే ఎంతో మేలు చేస్తుంది. ఆకలి పెంచడంతో పాటు అలసటా తీరుస్తుంది. రక్తపోటు, గుండె పనితనం పెంచడంలో బాగా సహకరిస్తుంది. కిడ్నీల్లో రాళ్లు ఏర్పడకుండా నివారిస్తుంది. ఎముకలకు బలం చేకూర్చడంతో పాటు శరీరానికి విటమిన్ 'సీ', ఫోలిక్ ఆమ్లం ఎక్కువగా అందుతాయి.

**యాపిల్‌కు సాటిలేదు..**

రోజుకో యాపిల్ తింటే అసలు డాక్టర్‌తో పనే ఉండదు. పెక్టిన్ అనే రసాయనం దండిగా లభించే ఈ పండు పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. క్రమం తప్పకుండా ఎక్కువ కాలం తింటే బ్యాక్టీరియా ఎక్కువగా వృద్ధి చెంది కొన్ని రకాల కొవ్వు ఆమ్లాల ఉత్పత్తిలో సాయం చేస్తుంది. యాపిల్ తినడం ద్వారా పేగులకు హాని చేసే సూక్ష్మక్రిముల నియంత్రణ జరుగుతుంది. అంతేకాదు దేహాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు అవసరమైన బ్యూటీరేట్ రసాయనాన్ని యాపిల్ పండు ఉత్పత్తి చేస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. రక్తాన్ని వృద్ధి చేయడంలో ఈ పండుకు మరేదీ సాటిరాదని వైద్యులు సూచిస్తున్నారు. వేసవిలోనూ చాలా ఉపయోగకరం.

**నిమ్మకు తిరుగులేదు..**

రోగ నిరోధక శక్తిని ఇనుమడింపజేయడంలో నిమ్మకు మరే పండూ సాటిరాదని వైద్యులు చెబుతున్నారు. ఇందులో ఉండే యాంటీ యాక్సిడెంట్ గుణాలు వ్యాధికారక క్రిములతో పోరాడే శక్తిని పెంచుతాయి. జీర్ణక్రియను వృద్ధి చేయడంతో పాటు చర్మ సౌందర్యాన్ని పెంచుతుంది. ఇందులో పిండి పదార్థాలు 9 గ్రా, చక్కెర 2.5 గ్రా, పీచు పదార్థాలు 2.8 గ్రా, కొవ్వు పదార్థాలు 0.3 గ్రా, మాంసకృత్తులు 1.1 గ్రా, నీరు 89 గ్రా, విటమిన్ సి 53 మిల్లీ గ్రాములు, సిట్రస్ యాసిడ్ 5 గ్రాములు ఉంటాయి. ఎండా కాలంలో ప్రతీవ్యక్తికి నిమ్మ రసం ఎంతో ఉపశమనం ఇస్తుంది. శరీర ఉత్తేజానికి సహకరిస్తుంది.

**రక్త ప్రసరణ పెంచే ద్రాక్ష..**

ద్రాక్ష పండ్లలో రక్త ప్రసరణను పెంచే గుణముంది. శరీర వ్యవస్థల్లో కీలకమైన పాత్ర పోషించే మూత్ర పిండాల పనితనాన్ని పెంచడంతో పాటు కిడ్నీల్లో రాళ్లు రాకుండా ఈ పండ్లు కాపాడతాయి. అజీర్తి, మలబద్ధకం తగ్గించడంలో ద్రాక్ష పండ్లకు ఏవీ సాటిరావు. నోరు, గొంతు భాగాలకు ఈ పండ్లలో ఉండే అనేక విటమిన్లు, ఖనిజాలు రక్షణ కల్పిస్తాయి. వీటిలో ఉండే పాలిఫినాల్‌లు కొలెస్ట్రాల్‌ని అదుపు చేయడంలో, క్యాన్సర్‌ను ఎదుర్కోవడంలో సహకరిస్తాయి. సోడియం, ఉప్పు పదార్థాలు ద్రాక్షలో చాలా ఎక్కువగా ఉంటాయి. ఈ ద్రాక్ష పండ్ల ద్వారా శరీరానికి విటమిన్ 'సీ'తోపాటు విటమిన్ 'కే' కూడా అందుతుంది.

**బొప్పాయిలో 'ఏ' విటమిన్ పుష్కలం..**

బొప్పాయిలో 'ఏ' విటమిన్ పుష్కలంగా లభిస్తుంది. కెరోటిన్, ఏ, బీ, సీ, ఈ విటమిన్లు కూడా ఇందులో బాగానే లభిస్తాయి. ఇక ఖనిజాలు, ఫ్లేవోనాయిడ్లు, ఫొలేట్లు, పాంథోనిక్ ఆమ్లాలు, పీచు పదార్థాలు వంటి పోషకాలు బొప్పాయిలో దొరుకుతాయి. మామిడి తర్వాత అధికంగా 'ఏ' విటమిన్ బొప్పాయిలోనే లభిస్తుంది. బీ1, బీ2, బీ3, సీ విటమిన్, కాల్షియం, ఇనుము, భాస్వరంవంటి ఖనిజాలు బొప్పాయిలో సమృద్ధిగా ఉంటాయి. ఇందులో ఉండే బీటాకెరోటిన్ కంటి సంబంధిత వ్యాధులు రాకుండా తోడ్పడుతుంది. అస్తమా, కీళ్ల వ్యాధులు రాకుండా కాపాడుతుంది.

**మామిడితో మజా..**

మామిడిలో క్యాన్సర్ కణాలను అరికట్టే గుణం ఉంది. ఇందులో ఉండే పాలీఫినోల్ ఇందుకు ఉపకరిస్తుంది. తాజా మామిడిలో 15శాతం చక్కెర, ఒక శాతం మాంసకృత్తులు, ఏ,బీ,సీ విటమిన్లు ఉంటాయి. పిండి పదార్థాలు 17.00 గ్రాములు, చక్కెర 14.8 గ్రాములు, పీచు పదార్థాలు 1.8 గ్రాములు, కొవ్వు పదార్థాలు 0.27 గ్రా, మాంసకృత్తులు 51 గ్రా, థయామిన్ 0.058 గ్రా, సియాసిన్ 0.584 గ్రా, పాంటోథినిక్ ఆమ్లం 0.160 మిల్లీ గ్రా, విటమిన్ బీ6 0.134 మిల్లీ గ్రా, సీ విటమిన్ 27.7 మిల్లీ గ్రా, కాల్షియం 10 మిల్లీ గ్రా, ఇనుము 0.13 గ్రా, మెగ్నీషియం 9 గ్రా, బాస్వరం 11 మిల్లీ గ్రా, పొటాషియం 156 మిల్లీ మామిడి పండులో ఉంటాయి.

# ఈ అలవాట్లు మీ ఆరోగ్యానికి హానికరం..!





పౌష్టికాహారం తినడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, భోజనం చేసిన తర్వాత బ్రష్ చేయడం.. అన్నీ ఆరోగ్యకరమైన అలవాట్లు అనిపించవచ్చు. ఇవి హెల్తీ అలవాట్లే అయినా.. మన దైనందిన జీవితంలో పాటించే కొన్ని ఆరోగ్యకరమైన అలవాట్లు, మన శరీరానికి హాని చేస్తాయి. నిజానికి, కొన్ని ఆరోగ్యకరమైన రోజువారీ అలవాట్లు మీ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. మనం ఆరోగ్యం అని పాటించే.. అన్‌హెల్తీ హ్యాబిట్స్ ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

**తిన్న తర్వాత.. బ్రష్ చేయడం..**

కొంతమందికి తిన్న వెంటనే బ్రష్ చేసే అలవాటు ఉంటుంది. ఏదైనా ఎసిడిక్ ఆహార పదార్థా తిన్న తర్వాత.. అరగంట పాటు బ్రష్ చేయకూడదని నిపుణులు చెబుతున్నారు. నారింజ, ద్రాక్షపండ్లు, నిమ్మకాయ వంటి సిట్రిక్ యాసిడ్ ఉన్న పండ్లు.. పంటి ఎనామిల్‌ను బలహీనపరుస్తాయి. సిట్రస్ పండ్లు తిన్నతర్వాత.. బ్రష్ చేస్తే పళ్లపై ఎనామిల్ దెబ్బతింటాయి.

**వీకెండ్ రోజు ఎక్కువగా నిద్రపోతున్నారా..?**

వారం అంతా పని చేసి అలసిపోయి... కొంతమంది వీక్‌ఎండ్స్‌లో ఎక్కువగా నిద్రపోతూ ఉంటారు. జర్నల్ ఆఫ్ క్లినికల్ ఎండోక్రినాలజీ మెటబాలిజమ్‌లో ప్రచురించిన అధ్యయనం ప్రకారం వీక్‌ఎండ్‌లో అతిగా నిద్రపోవడం ఆరోగ్యానికి హాని చేస్తుంది.

దీని కారణంగా.. అనేక వ్యాధుల ముప్పు పెరుగుతుంది. వీక్ ఎండ్‌లో నిద్రను పూడ్చుకునే బదులు, ప్రతి రోజు రాత్రి 7 నుంచి 8 గంటలు ప్రశాంతంగా నిద్రపోండి.

**భోజనం స్కిప్ చేస్తున్నారా..?**

కొంతమంది బరువు తగ్గడానికి, క్యాలరీ ఇన్‌టేక్ తగ్గించుకోవడం కోసం మధ్యాహ్నం పూట భోజనం మానేస్తూ ఉంటారు. కాని ఈ అలవాటు మంచిది కాదు. ఒక పరిశోధన ప్రకారం, రోజంతా తరచుగా తినే వారి కంటే క్రమం తప్పకుండా భోజనం దాటవేసే వ్యక్తులు ఎక్కువ బరువు పెరుగుతారు. మధ్యాహ్నా భోజనాన్ని స్కిప్ చేస్తే.. ఆకలి తర్వాత పెరుగుతుంది, దీని కారణంగా మీరు ఎక్కువగా తింటారు.



**వ్యాయామం తర్వాత ప్రొటీన్ షేక్..**

వ్యాయామం తర్వాత.. ప్రోటీన్ షేక్ తాగితే కండరాల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది, నొప్పిని తగ్గిస్తుంది. కానీ మీరు పని తర్వాత, రాత్రి పూట వ్యాయామం చేసి ప్రొటీన్ షేక్ తీసుకోవడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. భోజనం, ప్రొటీన్ రెండూ మీ కడుపుకు హెవీగా ఉంటాయి. ఇది జీర్ణం కావడమూ చాలా కష్టంగా ఉంటుంది.

యాపిల్ తొక్క తీస్తున్నారా..?

చాలా మంది ఆపిల్‌పై తొక్క తీసి తింటూ ఉంటారు. కానీ ఆపిల్ చర్మంపై దాదాపు రెండింతలు ఫైబర్, 25% ఎక్కువ పొటాషియం, 40% ఎక్కువ విటమిన్ ఎ ఉంటాయి. యాపిల్‌లోని దాదాపు 100% క్వెర్సెటిన్ పై తొక్కలో ఉంటుంది. యాపిల్ తొక్కతో పాటు తినాలని నిపుణులు సూచిస్తూ ఉంటారు.

**ఈ అలవాట్లు మానుకోండి..**

చాలా మంది డైట్ సోడా మంచిదని తాగుతూ ఉంటారు. డైట్ సోడా ఎక్కువగా తాగితే బరువు పెరిగే అవకాశం ఉంది.

జిమ్‌లో ఎక్కువ వ్యాయామం చేయడం మంచిదని భావిస్తారు, కానీ ఇలా చేయడం వల్ల కండరాలు రిపేర్ చేయడానికి సమయం దొరకదు, ఇది నిద్రకు భంగం కలిగించవచ్చు.

బాటిల్ వాటర్ తాగడం, బాటిల్‌లో బ్యాక్టీరియా, రసాయనాలు ఎక్కువగా ఉన్నాయని పరిశోధనలో తేలింది, బదులుగా ఫిల్టర్ చేసిన, శుద్ధి చేసిన పంపు నీటిని తాగండి.

**గమనిక:** ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం.

# ఎండాకాలంలో మీ గుండె ఆరోగ్యంగా ఉండాలంటే..!



వాతావరణం కూడా గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. అందుకే ప్రతి సీజన్ లో గుండెను ఆరోగ్యంగా ఉంచే చిట్కాలను ఫాలో కావాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎద్దలు చాలా సరదాగా గడుపుతారు. అయినప్పటికీ వేడి మన ఆరోగ్యాన్ని ముఖ్యంగా మన గుండెను దెబ్బతీస్తుంది. వేడి గుండెను ఎన్నో రోగాల బారిన పడేస్తుంది. వేడి వాతావరణంలో రక్త నాళాలు విస్తరించడానికి, గుండె రక్తాన్ని పంప్ చేయడానికి బాగా కష్టపడుతుంది. ఇది రక్తపోటును తగ్గిస్తుంది. ఇది తేలికపాటి తలనొప్పి, మూర్ఛ, కొన్ని సందర్భాల్లో గుండెపోటుకు కూడా దారితీస్తుంది.

అంతేకాదు వేండి నిర్జలీకరణానికి దారితీస్తాయి. ఇది రక్తం గడ్డకట్టడం, గుండె దడ పెరగడం, గుండె ఒత్తిడి ప్రమాదాన్నిపెంచుతుంది. అందుకే ఎండాకాలంలో గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం హైడ్రేటెడ్ గా ఉండాలి. పలుచని, కాటన్ దుస్తులను వేసుకోవాలి. మీ శారీరక కార్యకలాపాల పట్ల జాగ్రత్త వహించాలి. మందును ఎక్కువగా తాగకూడదు. ఒత్తిడిని అదుపులో ఉంచుకోవాలి. ఎండాకాలంలో గుండె ఆరోగ్యంగా ఉండాలంటే ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం..

**హైడ్రేటెడ్ గా ఉండండి**

ఎండాకాలంవేడి మనకు సాధారణం కంటే ఎక్కువ చెమట పట్టేలా చేస్తుంది. ఇది నిర్జలీకరణానికి దారితీస్తుంది. నిర్జలీకరణం మీ రక్తం చిక్కగా మారడానికి కారణమవుతుంది. దీంతో మీ గుండె రక్తాన్ని పంప్ చేయడానికి బాగా కష్టపడుతుంది. అందుకే ఇలాంటి సమస్య రావొద్దంటే పుష్కలంగా ద్రవాలు ముఖ్యంగా నీటిని తాగడం చాలా ముఖ్యం. శారీరకంగా చురుగ్గా ఉంటే రోజుకు కనీసం 8 గ్లాసుల నీటిని తాగండి. మీరు హైడ్రేట్ గా ఉండటానికి పండ్లు, కూరగాయలు వంటి వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉండే ఆహారాలను తినండి.

**శారీరక కార్యకలాపాలు**

ఎండాకాలంలో చాలా మంది బయటకు వెళ్లి స్విమ్మింగ్, హైకింగ్ లేదా బైకింగ్ వంటి కొన్ని శారీరక కార్యకలాపాలను ఆస్వాదిస్తుంటారు. కానీ ఇవి మీ గుండెను రిస్క్ లో పడేస్తాయి. ముఖ్యంగా గుండె జబ్బులు ఉన్నవారికి. మీరు ఏం చేయాలి? ఏం చేయకూడదో డాక్టర్ ను అడిగిన తర్వాతే చేయండి. ఏదైనా పని చేసేటప్పుడు మైకంగా అనిపించినా లేదా ఛాతీ నొప్పి వచ్చినా వెంటనే హాస్పటల్ కు వెళ్లండి.

**వాతావరణానికి తగ్గ దుస్తులు**

ఎండాకాలంలో మీ గుండెను రక్షించడానికి తగిన దుస్తులను వేసుకోవడం చాలా అవసరం. వదులుగా ఉండే, లేత రంగు దుస్తులు చల్లగా ఉండటానికి, మీ శరీరం వేడెక్కకుండా ఉండటానికి సహాయపడతాయి. టోపీలు, సన్ గ్లాసెస్ కూడా సూర్యుని హానికరమైన కిరణాల నుంచి మీ తల, కళ్లను రక్షించడానికి సహాయపడతాయి. మీరు ఎక్కువ సేపు బయట ఉంటే మీ చర్మాన్ని రక్షించడానికి సన్‌స్క్రీన్ ను ఉపయోగించండి. మందును అతిగా తాగడం అస్సలు మంచిది కాదు. ఎందుకంటే మందు మీ గుండె ఆరోగ్యాన్ని రిస్క్ లో పడేస్తుంది. మందును ఎక్కువగా తాగడం వల్ల అధిక రక్తపోటు, సక్రమంగా లేని హృదయ స్పందన, మీ గుండె కండరాలు దెబ్బతింటాయి. ఒకవేళ తాగినా లిమిట్ లోనే తాగండి. అలాగే హైడ్రేట్ గా ఉండండి. శారీరక ఆరోగ్యం ఎంత ముఖ్యమో మానసిక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం. ముఖ్యంగా గుండె విషయానికొస్తే.. ఒత్తిడి, ఆందోళన, నిరాశ అన్నీ మీ గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. అందుకే వీలైనంత ఎక్కువ సేపు రెస్ట్ తీసుకోండి. అలాగే పుస్తకాన్ని చదవడం, యోగా చేయడం, వాకింగ్ కు వెళ్లడం వంటి పనులను చేయండి.

# కుల రక్కసి కరాళ నృత్యం అంతం చేద్దాం!



కర్నూలు జిల్లాలో కులరక్కసి కరాళ నృత్యం చేస్తోంది. కెవిపిఎస్ ఆధ్వర్యంలో జరిగిన సర్వేలో వళ్ళు గగుర్పొడిచే నిజాలు బయటపడ్డాయి. సుమారు ఎనభైతొమ్మిది గ్రామాల్లో పదిహేను రకాల కులవివక్షలు కనిపించాయి. అరవైనాలుగు గ్రామాల్లో దళితులకు దేవాలయ ప్రవేశంలేదు. ముప్పయి గ్రామాల్లో దళితులు రచ్చబండపై కూర్చోవడానికి వీల్లేదు. ఇప్పటికీ అక్కడ ఏడు గ్రామాల్లో టీ కొట్లలో రెండు గ్లాసుల పద్ధతి కొనసాగుతూ ఉంది. ఆరు గ్రామాల్లో దళితుల్ని హొటళ్ళలోకి అసలే అనుమతించరు. ఇరవైఏడు గ్రామాల్లో చాకలివారు దళితుల బట్టలు ఉతకరు. తొమ్మిది గ్రామాల్లో క్షురకులు దళితులకు క్షవరం చేయరు. ఈ పనుల కోసం వారు సమీపంలోని పట్టణాలకు వెళుతున్నారు.

"జుట్టు కత్తిరించడం మంగలి యొక్క పవిత్రమైన ధర్మం కాదు. ఇది ఒక వ్యాపారం. చెప్పులు కుట్టడం మాదిగవాడి పవిత్ర ధర్మం కాదు. అది కూడా వ్యాపారమే! ప్రదర్శించే పూజలు, హొమాలు, ఉత్సవాలలో కూడా అది జరుగుతోంది. ఇది బ్రాహ్మణుడి పవిత్రమైన ధర్మమేమీ కాదు. అలా అనుకోవడం మన అజ్ఞానం. మన అజ్ఞానం మీదే బ్రాహ్మణుడికి తిని కూర్చునే పెద్ద వ్యాపారం జరుగుతూ ఉంది!" అని అన్నారు మహాత్మా జ్యోతిరావు ఫూలే. ఆధునికులుగా మనకు తోచకపోతే పోయింది. కనీసం కొందరు మహానుభావులు చెప్పిన దాంట్లోంచి సారాంశమైన గ్రహించాలి కదా? ఇదే విషయం మీద డాక్టర్ రామ్ మనోహర్‌లోహియా ఏం చెప్పారో గమనించండి...

"బ్రాహ్మణులు, కోమట్లు, షేక్‌లు, సయ్యద్‌లు పెద్ద కులాలకు చెందినవారు. కమ్మరి, కుమ్మరి, మంగలి, చాకలి, సాలె, మాల, మాదిగలు చిన్న కులాల వారు. వీరి సంఖ్య 90శాతం దాకా ఉంది. కుల భేదాల వల్ల వీరి మేధస్సు బందీ అయిపోయింది. వీరిని పైకి తెస్తే తప్ప, దేశ పునర్నిర్మాణం జరగదు. కాళ్ళూ, చేతులూ కదిలించకపోతే శరీరానికి పక్షవాతం వచ్చినట్లు... దేశానికీ పక్షవాతం వచ్చింది. దేశంలోని ఈ 90శాతం ప్రజలకు రెండువేల సంవత్సరాలుగా పక్షవాతం వచ్చింది. సమాజంలో వీరిని ఎక్కడికక్కడ పాతరేసి స్థిరపరిచారు. కదలిక లేకుండా చేశారు. బానిసత్వానికి మూల కారణం ఇదే. ఇప్పటికైనా మారకపోతే మరోసారి బానిసలమయ్యే ప్రమాదముంది." ఇలాంటి హెచ్చరికల్ని మనం ఇప్పటికైనా పట్టించుకోవాలా? వద్దా? ఇరవై ఒకటవ శతాబ్దపు అత్యాధునికులమని గొప్పలు పోవడం కాదు, అందుకు తగిన విధంగా ఆలోచనా సరళిని మార్చుకోవాల్సి ఉంది.

మంత్రాలయ మఠంలో- చదువుకున్న దళితులైనా సరే, కేవలం ఉడ్చడానికే అర్హులు! ఆ పని తప్ప మరో పని చేయనివ్వరు. బిల్లులు రాయడానికి గానీ, రిసెప్షనిస్ట్‌లుగా పని చేయడానికి గానీ వారికి అవకాశమివ్వరు. అక్కడవారు చదువుకున్న చదువు వృథా కావల్సిందే! కొన్ని ఊళ్ళలో దళితులు మోటారు వాహనాలపై తిరగకూడదు. పెళ్ళి ఊరేగింపులు సైతం వాహనాలపై చేసుకోగూడదు. కాలి నడకన వెళ్ళాల్సిందే. మంచి నీటి బావుల్లోకి సైతం దిగనివ్వరు. బావిలోంచి నీరే తోడుకోనివ్వనప్పుడు, ఇక నీళ్ళలోకి దిగి పనులు చేయనిస్తారా? దళితులతో కలిసి సహపంక్తి భోజనం చేయడమన్నది ఊహకు అందని విషయం. మంత్రాలయ మండలంలోని బసాపురంలో పెత్తందార్ల కార్లు వెళుతూ ఉంటే ఎంతటి విద్యావంతులైన, దళితులయినా సరే... టక్కున లేచి నిలబడి వంగి నమస్కారం పెట్టాల్సిందే. కర్నూలు మండలం దేవమడ గ్రామంలోనూ ఇంకా కొన్ని చుట్టుపక్కల గ్రామాల్లోనూ గ్రామ వాలెంటీర్‌లు దళితుల ఇండ్లకు వెళ్ళరు. వాళ్ళనే తమ ఇళ్ళకు పిలిపించుకుంటారు. ఊళ్ళోని ప్రతి ఇల్లూ తిరగడమన్నది గ్రామ వాలంటీర్ల ఉద్యోగ ధర్మం. దాన్ని పక్కన పెట్టి వ్యవహరించడం ఎంత తప్పూ? అయితే వారిని అడిగేవారు లేరు. మన తెలుగు రాష్ట్రాల్లోనే ఇంకా కొన్ని ప్రాంతాల్లో ఇంతటి వివక్ష కొనసాగుతూ ఉందంటే... మనుషులుగా మనమంతా తలవంచుకోవాలి. అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వోద్యోగులు, పరిపాలకులు సిగ్గుపడాలి!

కర్నాటకలో కొప్పల్ జిల్లా మయాపూర్ గ్రామంలో అగ్రవర్ణం వారు దళిత కుటుంబానికి ఇరవై అయిదు వేల రూపాయల జరిమాన విధించారు. ఎందుకంటే ఒక దళితుడు గుడి బయట నిలబడి, కళ్ళు మూసుకుని దేవుడికి దండం పెట్టుకుంటున్నాడు. ఆ సమయంలో వెంట ఉన్న అతని రెండేండ్ల కొడుకు గబుక్కున గుళ్ళోకి వెళ్ళిపోయాడు. తను దళితుడినని, తను గుళ్ళోకి వెళ్ళకూడదని ఆ పసివాడికి తెలియదు. ఆ రోజు ఆ పసివాడి పుట్టిన రోజు. అందుకే వాణ్ణి తీసుకుని తండ్రి గుడికి వెళ్ళాడు. వాణ్ణి చల్లగా చూడమని కోరుకుంటూ ఆ దళితుడు దండం పెట్టుకుంటూ ఉండగా... ఆ "ఘోర ప్రమాదం" జరిగిపోయింది. ఒక దళితుడు గుళ్ళోకి జొరబడ్డాడని, గుడి మైల పడిందనీ, దాన్ని ప్రక్షాళన చేయాలని... అందుకు 25వేలు ఖర్చు అవుతుందనీ పూజారులు బెదిరించారు. తనకు అంతశక్తి లేదని, తను ఒక నిరుపేదనని దళితుడు ఎంత మొత్తుకున్నా లాభం లేకపోయింది. అగ్రవర్ణ అహంకారం తగ్గలేదు. పెద్ద గలాటా జరిగింది. ప్రభుత్వాధికారుల చొరవతో విషయం సద్దుమణిగింది. ఇంగిత జ్ఞానం లేక, మానవత్వం లేక మనుషులు ప్రవర్తిస్తున్నప్పుడు - గోరుతో పోయేది గొడ్డళ్ళదాకా వస్తుంది. ఇది 2021 సెప్టెంబర్ సంఘటన. ఇలాంటి సంఘటనే తమిళనాడులో జరిగింది. ఒక గుళ్ళోకి దళిత మహిళను రానియ్యలేదు. ఆ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్‌కు తెలిసింది. వెంటనే ఆ గుడికి సంబంధించిన ఇరవైమంది పూజారుల మీద ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు పెట్టించి వారిని జైలుకు పంపాడు. ఇతర రాష్ట్రాలలో కూడా అలా చేయగలిగే అవకాశం ఆయా మంత్రులకు, ముఖ్యమంత్రులకు ఉంటుంది. రాజ్యాంగం గురించి అందరూ గొప్పగా మాట్లాడుతారు కానీ, ఎవరైనా అలా చేస్తున్నారా?

మహిళల అభ్యున్నతికై తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ స్త్రీలకు బస్సు ప్రయాణం ఉచితం చేశాడు. ఒకరోజు కన్యాకుమారి జిల్లా వాణీయం కుడి గ్రామానికి చెందిన సెల్వం అనే డెబ్బయేండ్ల మహిళ తన చేపల బుట్టతో బస్సు ఎక్కింది. చేపలు వాసన వస్తున్నాయంటూ కండక్టర్ బలవంతంగా ఆమెను బస్సు నుండి దింపేశాడు. అవి నిలువ చేపలు కావని, ఆ రోజు పట్టినవేనని, చేపలన్నాక కొంచెం వాసనొస్తాయనీ, అయినా తను ఎక్కువ దూరమేమీ రావడం లేదని ఆ వృద్ధురాలు ఎంత మొత్తుకున్నా కండక్టర్ వినలేదు. 'పాపం పోనీయండి' - అని తోటి ప్రయాణీకులు చెప్పినా, అతను వినిపించుకోలేదు. బలవంతంగా దింపేశాడు. ఆమె కుళచ్చళ్ బస్టాండ్‌లో అందరికీ తనకు జరిగిన అన్యాయం చెప్పుకుంది. ఆనోటా ఆనోటా అది సోషల్ మీడియాకెక్కింది. రవాణాశాఖ అధికారులకు, తర్వాత ముఖ్యమంత్రికీ తెలిసింది. ఆ వృద్ధురాలి హక్కును కాదన్నందుకు ఆ బస్సు కండక్టర్, డ్రైవర్‌లను సస్పెండ్ చేశాడు స్టాలిన్. అణగారిన వర్గాలకు ఎక్కడికక్కడ న్యాయం జరగాలంటే చిత్తశుద్ధి ఉన్న నాయకులు కావాలి. ఉట్టి 'భాషణ్'లిచ్చే నాయకులు వృథా కదా మిత్రోఁ?

మనుస్మృతి ప్రకారం మహిళలందరూ శూద్రులే. మహిళలకు పుట్టిన వారంతా శూద్రులే అవుతారు కానీ, మళ్ళీ అందులో బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు ఎలా పుట్టగలరూ? పుట్టిన వాళ్ళందరూ శూద్రులే అయినప్పుడు అగ్ర-నిమ్న వర్గాలెందుకూ? ఇదంతా బుద్ధి తక్కువ వ్యవహరంగా అనిపించడం లేదూ? అది అలా ఉండనిచ్చి మరొక విషయం చూద్దాం. హిందూ దేవుళ్ళలో బ్రాహ్మణులు లేరు. అధిక భాగం క్షత్రియులే. అలా అయినప్పుడు బ్రాహ్మణ వర్గానికి మొదటి స్థానం ఎవడిచ్చాడు? ఇదంతా కాదు. మహిళలు శూద్రులయినప్పుడు, ఉన్న జనాభా అంతా శూద్రులే - అందరూ సమానులే. విజ్ఞాన శాస్త్రం అదే చెప్పింది - మానవజాతి అంతా ఒక్కటే కాబట్టి, అందరూ సమానులే - అని అంది. మనుధర్మ శాస్త్ర ప్రకారం కూడా మనుషులంతా సమానులే- అని మనం అర్థం చేసుకోవాలి. మనమంతా బాల్యంలో బాలకులం. యవ్వనంలో యువకులం. వృద్ధాప్యంలో పండుటాకులం... అంతే! మనువును తిరస్కరిస్తేనే ఎవరికైనా కాస్త బుద్ధిజ్ఞానం పెరుగుతుంది. రైల్లో ప్రయాణిస్తున్నప్పుడు ఒక పెద్దాయన పక్కనున్న యువకుణ్ణి ఊహించని ప్రశ్న అడిగాడు. మీ కేస్ట్ ఏమిటీ అని! యువకుడు అందగాడే కాదు తెలివైనవాడు కూడా. విషయం గ్రహించి వెంటనే 'సాఫ్ట్‌వేర్' అండీ అన్నాడు.

"భలే జోకులేస్తావు బాబూ నేను అడిగింది వేరు. నువ్వు చెప్పేది వేరు. పోనీ, మీ నాన్నగారి కులమేమిటీ" అని మళ్ళీ అడిగాడు పెద్దాయన.

"ఆయనా? ఆయన ఎలక్ట్రికల్ అండీ" అన్నాడు యువకుడు. 'పోనీలే - నీకు చెప్పాలని లేనట్లుంది! ఈ మధ్య ఏమిటో కుర్రవాళ్ళు చిత్రమైన జవాబులు చెపుతున్నారు. కులం చెప్పుకుంటే నామోషీయేమో" - అని ముఖం మాడ్చుకుని, ముఖం కూడా తిప్పుకున్నాడు.

"మీరు పెద్దవారు. మీకు తిక్కతిక్కగా సమాధానాలు చెప్పాలని నాకు లేదు. విషయేమిటంటేనండీ... భగవద్గీతలోని నాలుగో అధ్యాయంలో పదమూడవ శ్లోకం ఒకసారి నెమరు వేసుకోండి. మీకే అర్థమవుతుంది!" అన్నాడు.

"అవునూ ఏముందు అందులో?" ఈ కుర్రాడికి గీతలోని విషయాలు కూడా తెలుసా? అని ఆశ్చర్యపోతూ అడిగాడు.

"గుర్తులేకపోతే ఫరవాలేదు. ఇంటికెళ్ళాక చూసుకోండి!" నవ్వుతూ బదులిచ్చాడు యువకుడు.

"సరే బాబూ చెబుదూ అందులో ఏముందో" అన్నాడు పెద్దాయన.

"ఏముందంటే... కులమనేది పుట్టుకతో కాదు, చేసే వృత్తితో వస్తుంది- అని ఉంది. దాని ప్రకారమే చెప్పానండీ అంతే - మిమ్మల్ని ఆటపట్టించాలని కాదు - మీకేమో కోపం వచ్చేసింది" అని నవ్వుకొనసాగించాడు. పెద్దాయనకు ఎక్కడో కలుక్కుమంది. 'జ్ఞానం' వయసు పెరిగితే రాదు - బుద్ధి పెరిగితేనే వస్తుందని అప్పుడే తెలుసుకున్నాడు. పాత తరహాలో ఇక మాట్లాడ గూడదని కూడా అనుకున్నాడు.

మనుస్మృతి ప్రకారం- (త్రిన్ష:9/93) పురుషులు 24-30ఏళ్ళ వయసులో 8-12ఏళ్ళ వయసులో ఉన్న బాలికల్ని పెండ్లి చేసుకోవాలి. ఇదే కాదు 3-4 ఏళ్ళ బాలికలకు 7-8ఏళ్ళ బాలురకు కూడా పెళ్ళిళ్ళు చేసిన ఆచారం ఈ దేశంలో కొనసాగింది. మరి సమకాలీనంలో దాన్ని కొనసాగించడం లేదు కదా? అందుకే సంప్రదాయం ముసుగులో పనికిరాని ఆచారాల్ని వదిలేయాలి. అన్నీ ఆలోచించే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మనుస్మృతిని దహనం చేశాడన్న విషయం గుర్తుంచుకోవాలి!

**నేను విప్లవ కారుణ్ణి. అన్ని దేశాలూ నావే. నిజమైన విప్లవ కారుడు ఓ అద్భుతమైన ప్రేమికుడై ఉంటాడని నేను చెప్తే మీకు కాస్త ఆశ్చర్యంగానే ఉండొచ్చు. కానీ, ప్రేమించే గుణాన్ని కోల్పోయిన వాడు ఎన్నటికీ గొప్ప విప్లవకారుడు కాలేడు. ప్రపంచంలో ఎక్కడ ఎవరికీ అన్యాయం జరిగినా మనం గాఢంగా ప్రతి స్పందించడం చాలా అవసరం. ప్రతి వారికీ ఉండి తీరాల్సిన అద్భుతమైన లక్షణం అదే!**

## పుత్తడిబొమ్మ



పరిమళిస్తూ పువ్వులు పూస్తున్నాయ
పవన తరంగాలు పలుకరిస్తున్నాయ
పిల్లకాలువ పరుగులు పులకరిస్తున్నాయ
కోకిలమ్మ పాటలు వీనులవిందు
చేస్తున్నాయ
కానీ మనసు దోచిన పుత్తడిబొమ్మ
కానరాదే?
మమతల కోవెలలోని తలపులు
తెరవలేదే?

గోదారమ్మ హెుయలు
పరుగులెడుతున్నాయ
చెట్లు కదిలి వానచినుకులు
తడిపేస్తున్నాయ
అందెల సవ్వడులు ఘల్లుమంటున్నాయ
అందమైన కురులు
సిగ్గులొలుకుతున్నాయ
కానీ మనసు దోచిన పుత్తడిబొమ్మ
కానరాదే?
కొలనులో విరిసిన తామరులు
పలుకలేదే?

ఇంద్రధనుస్సులోని రంగులు
కుంచెకంటాయ
పురివిప్పి మయూరములు
ఆటలాడుతున్నాయ
గువ్వా గోరింకలు గూటికి చేరుతున్నాయ
కానీ మనసు దోచిన పుత్తడిబొమ్మ
కానరాదే?
కమ్మని కలలుగన్న నా కంటికి
నిదురలేదే?

లేగదూడలు పాలకు చిందులేస్తున్నాయ
కడలి కెరటాలు తీరాన్ని తాకుతున్నాయ
తారకలు నింగిలో
మిలమిలమెరుస్తున్నాయ
కానీ మనసు దోచిన పుత్తడిబొమ్మ
కానరాదే?
తరుముతున్న తరంగాలు నిలకడగ
నిలువలేదే?

ఉత్తరాలన్నీ పుస్తకాలుగా మారుతున్నాయ
చెదలు పట్టిన కాగితాలు
చిరిగిపోతున్నాయ
ఎదురుచూపులతో కళ్ళు
అలసిపోతున్నాయ
కానీ మనసు దోచిన పుత్తడి బొమ్మ
కానరాదే?
కథ కంచికి చేరుతుంటే చివరి చరణం
పాడలేదే!

## బాలసాహిత్యంలో కాల్పనిక కథల పాత్ర

తెలుగులో కథ లేదా కత ఒక సాహితీ ప్రక్రియ. తెలుగు అకాడమీ నిఘంటువు ప్రకారం కథ అనగా కొంత సత్యాంశతో కూడిన కల్పిత గద్యగ్రంథం. కథ అంటే నీతి. కథ ఒక రీతి. కథ అంటే నిజాయితీ. పిల్లలను చేరదీసి కథలు చెప్తే ఆ కథలే పిల్లలను వేలుపట్టి నడిపిస్తాయి. నీతి చంద్రికలై దారి చూపుతాయి. రోబోటిక్ యుగంలో ఉన్నా అంతరిక్షం లో విహరించిన బేతాళ కథలు చెప్పాల్సిందే. చందమామ వంటి పుస్తకాలు చదవాల్సిందే ఎందుకంటే ఆ కాల్పనిక శక్తే మానవజాతిని ఇంతవరకు నడిపించింది. పసిమనసుల్లో ఎన్నో ఆలోచనలు రేకెత్తింపచేసింది. ఎందుకు? ఏమిటి? ఎలా అన్న ప్రశ్నలు ఉదయింపచేసి పరిష్కారాలను ప్రసరింప చేసింది. అందుకే కథలు చెప్పకు అని పిల్లలను చిన్నబుచ్చకూడదు. వాళ్ళు చెప్పింది సావధానంగా వినాలి. మెచ్చుకోవాలి అప్పుడే వారి కళ్ళల్లోని వెలుగును మనం చూడగలుగుతాం. కథలు మేలుకొలుపులు. వినేకొద్దీ ఇంకా వినాలనిపిస్తాయి. చదివేకొద్దీ ఇంకా చదవాలనిపిస్తాయి. చెప్పేకొద్దీ ఇంకా చెప్పాలనిపిస్తాయి. తాతయ్య కథ చెప్తూ ఉంటే చందమామకి కునుకు రావాలి కాని మనవలకి రాదు. జీవితాంతం చెప్పినా తరగని కథలు పిల్లలకి దారిచూపే వెలుగురేఖలు. "జ్ఞానం కంటే ఊహాశక్తి చాలా గొప్పది" అన్నాడు ఆల్బర్ట్ ఐన్‌స్టీన్. ఈ మాట అక్షరాల నిజం. పిల్లల్లో ఊహాశక్తిని పెంపొందించడానికి కథ చెప్పడం ఓ చక్కని మార్గం. ఆయన మరొక మాట కూడా చెప్పారు" మీ పిల్లలు తెలివైనవాళ్ళుగా ఎదగాలను కుంటే వాళ్లకు మంచి కాల్పనిక కథలను చదివి వినిపించండి అని. కాల్పనిక కథలకు ఉండే గొప్పతనం అటువంటిది. అనగా అనగా అనగానే పిల్లలు ఊహా ప్రపంచంలోకి వెళ్ళిపోతారు కథలోని పాత్రల్లో తమని తాము ఊహించుకుంటారు. దృశ్యాన్ని చూస్తే అనుభూతి లభిస్తుంది కానీ ఆలోచించే అవసరం ఎక్కువ ఉండదు. అయితే కథ చెప్పడం, చదవడం, వినడం వల్ల పిల్లల్లో కాల్పనిక జగత్తు విస్తృతవౌతుంది. సృజనాత్మక సామర్థ్యం పెరుగుతుంది. కథ వింటూ ఎన్నో ప్రశ్నలు అడుగుతూ ఉంటారు. దానివల్ల ఆలోచనా పరిధి పెరుగుతుంది. ప్రశ్నించే తత్వంతో పాటు సమస్యలను పరిష్కరించే సామర్థ్యం పెరుగుతుంది. అన్నిటికీ మించి వివిధ పదాలను పరిచయంచేస్తూ భాషా సంపత్తిని పెంచడానికి కథలు దోహదపడతాయి.పిల్లల్లో కల్పనాశక్తి అధికంగా ఉంటుంది. వాళ్లు చిత్రవిచిత్రంగా ఊహించగలరు. ఆ ఊహలకు ప్రాణం పోయగలిగితే ఆ కల్పనాశక్తి బయటకు లాగగలిగితే వాళ్ళు కవులుగా, కళాకారులుగా, భావకులుగా తయారుకాగలరు. మానవత కలిగిన మంచి మనుషులుగా రూపు దిద్దుకుంటారు. సరియైన సూచన కాని ఆధారంకాని లేకుండా వారి కల్పనకు ఊపిరిపోయలేము. కొన్ని ఆధారాలు ఇచ్చి కథలు అల్లమనాలి. ఈ కథలు మనం అనుకున్న విధంగా ఉండాలని భావించకూడదువారికి ఇష్టమైన రీతిలో ఊహించనివ్వాలి. వాటిని భాషా నైపుణ్యపు అభ్యసనాలుగా మార్చగూడదు.మాస్టారూ మేం పిల్లలం పువ్వుల్లాంటిపిల్లలం, పిట్టల్లాంటి పిల్లలం, మమ్మల్ని పువ్వులానే చూడండి గుభాళిస్తూ వికసిస్తాం. పిట్టల్లానే ప్రేమించండి రెక్కలువిప్పి దూసుకెళతాం మమ్మల్ని భయపెట్టకండి ఆలోచించనివ్వండి ఆకాశపుటంచులు చూస్తాం. మాకు స్వేచ్ఛనివ్వండి పురివిప్పి రంగులజల్లు కురిపిస్తాం. మమ్మల్ని ఆడుకోనివ్వండి ఆటల్లోనే పాఠాలు నేర్చుకుంటాం. పాడుకోనివ్వండి పాటల్లోనే ప్రపంచాన్ని తెలుసుకుంటాం అంటోంది పిల్లల అంతరంగం. అందుకే



ఉపాధ్యాయులైనా తల్లిదండ్రులైనా వారికి తగిన స్వేచ్ఛనిచ్చి భయంలేకుండా మాట్లాడనివ్వాలి. కథలవల్ల పఠనాసక్తి పెరుగుతుంది. వ్యక్తిత్వ నిర్మాణం జరగాలంటే కాల్పనిక కథలు తప్పనిసరిగా చదివించాలి. అందుకే బాలసాహిత్యంలో కాల్పనిక కథలకే పట్టం కట్టడం జరిగింది. అందులోనూ పేదరాసిపెద్దమ్మ కథలన్నా, పంచతంత్ర కథలన్నా, భేతాళ కథలన్నా పిల్లలు చెవికోసుకుంటారు. రాకుమారులు మాంత్రికుల కథల్లో చాలాసార్లు పేదరాసి పెద్దమ్మ కనిపిస్తుంది. మంచి వాళ్లందరికీ తలలో నాలుకలా ఉండే ఆమెకి తెలియని విషయమే ఉండదు. తన దగ్గరికి వచ్చేవారికి తగిన సలహాలనిస్తూ సమస్యలనుంచి గట్టెక్కిస్తుంది. ఇలాంటి కథలు చదవడం, వినడం వల్ల పరోపకారబుద్ధి సమస్యా పరిష్కారం పిల్లల్లో అలవడతాయి. పిల్లల్ని ఊహాలోకాల్లో విహరింపచేసే కథల్లో ముఖ్యమైనవి జానపద కథలు. ఇవి చదవడం వల్ల రాజుల సాహసాలు, విశాల హృదయం, ముందుచూపు, మంత్రుల బుద్ధికుశలత, విదూషకుల హాస్యచతురత వంటివి జానపద కథల్లో చదివి పిల్లలు ఉత్తేజితులౌతారు. రోజువారీ దినచర్యలో విసుగెత్తిపోయినపుడు ఊహాశక్తి మందగిస్తుంది సరిగ్గా అలాంటప్పుడే రెక్కలు కట్టుకుని ఎక్కడికైనా ఎగిరిపోవాలనిపిస్తుంది. ఆ సమయంలో కాల్పనిక కథ చదివినట్లయితే అకస్మాత్తుగా ఏ పిల్ల పిశాచమో ప్రత్యక్షమై అడవిలోకి తీసుకెళ్లి మర్రిచెట్టు తొర్రలోని రత్న రాశులని చూపించవచ్చు. కోరిన చోటికి చిటికెలో చేర్చే పావుకోళ్లు సొంతం కావచ్చు. రెక్కల గుర్రాలు, పుష్పకవిమానాలు, పరకాయప్రవేశాలు ఇంకా అనేకానేక అలౌకిక అనుభూతుల్ని కలుగజేసే సమ్మోహనాశక్తి కాల్పనిక కథలకుంది. "చీమలచేత, పక్షులచేత మాట్లాడించడంలోనే గొప్పతనముంది" అంటారు గోల్డ్‌స్మిత్ అనే రచయిత. పిల్లలు సాధారణంగా జానపద కథలు ఇష్టపడతారు. జానపదకథలన్నీ అద్భుతరసాన్ని కలిగి ఉంటాయి. ఈ కథలు పిల్లల్ని కొత్త ప్రపంచంలోకి తీసుకుని పోతాయి. వాళ్ళల్లో ఊహాశక్తిని పెంపొందింపచేస్తాయి అందువల్ల పిల్లలు ఎక్కువగా ఇష్టపడతారు. మామూలుగా కనిపించనటువంటి ఆకాశంలో ఎగిరే చాప, మంత్రదండం, నీళ్లను మంత్రించి జల్లితే మనిషి జంతువుగా మారడం లాంటివి పిల్లలకి ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. భేతాళ కథలని కూడా పిల్లలు ఎంతగానో ఇష్టపడతారు. ఈ కథల్లోని భేతాళుని ప్రశ్నలకు రకరకాల సమాధానాలు ఊహిస్తారు పిల్లలు. పిల్లల ఊహలకందని విధంగా జవాబు చెప్తాడు విక్రమార్కుడు. అదే పిల్లలకి ఆసక్తిని కలిగిస్తుంది. ఈ కథల్లో తార్కికభావన ధర్మసందేశం మొదలగునవి ఉంటాయి. ఈ రకమైన కాల్పనిక కథలు పిల్లల మనసులమీద చెరగని ముద్రవేస్తాయి. అదే విధంగా వారి వ్యక్తిత్వ వికాసానికి కూడా ఎంతగానో దోహదపడతాయి. చదువులో రాణించినా రాణించకపోయినా ఈ బాలసాహిత్యం చదివినవారు మాత్రం గొప్ప వ్యక్తులుగా తయారు అవుతారు. పిల్లల మనోవికాసానికి, ఆనందానుభూతికి, కలలను సాకారం చేసుకోవడానికి కాల్పనిక కథలు ఎంతగానో దోహదపడ తాయనడంలో ఎలాంటి సందేహం లేదు.అందుకే కాల్పనిక కథలకు బాలసాహిత్యంలో ప్రత్యేకమైన స్థానముంది.

# నల్లమలలో జంగిల్ సఫారీ.. అందమైన అడవులు, వన్యమృగాలు.. ఇంకెన్నో అద్భుతాలు





నల్లమల అడవి సుమారు 10 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో కృష్ణా -పెన్నా నదుల మధ్య ప్రాంతంలో విస్థరించి ఉంటుంది.తూర్పు కనుమలలో నల్లమల అడవులు ఒక భాగం. పల్నాడు జిల్లా లోని గుత్తికొండ నుండి నల్లమల అడవులు ప్రారంభమౌ తాయి. నల్లమల మధ్యభాగం లోని నాగార్జునసాగర్ - శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ దేశంలోనే రెండవ అతిపెద్ద పులుల అభ్యయారణ్యం. దీనిపరిధి సుమారు 3 వేల ఐదు వందల చదరపు కిలోమీటర్లు. ఇక్కడ దాదాపుగా 73 వరకు పులులు వందల సంఖ్యలో చిరుత పులులు,ఎలుగుబంట్లు ఉన్నాయని ఫారెస్ట్ అధికారులు తెలియజేశారు. నల్లమలమరోవైపు నల్లమల అభయారణ్యంలో జీవ వైవిధ్యంపై శాస్త్రవేత్తల పరిశోధనలు జరుపుతున్నారు. సున్నిపెంటలోని బయోడైవర్సిటీ కేంద్రంగా ఈ పరిశోధనలు సాగుతున్నాయి. గత కొంత కాలంగా నల్లమలలో వన్యప్రాణుల సంతతి పెరుగుతూ వస్తోంది. దట్టమైన అడవులు కూడా విస్తరిస్తున్నాయని రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచం లో మరెక్కడా లేనటువంటిది,కేవలం నల్లమల అడవులలో మాత్రమే కనిపించే అరుదైన మూషిక జింక నల్లమల అడవుల ప్రత్యేకం.ఇవి మూడు సెంటీమీటర్ల నుండి ఎనిమిది సెంటీమీటర్ల వరకు పెరుగుతాయి.రెండు నుండి మూడు కిలోలు మాత్రమే బరువు పెరుగుతాయి.వీటిని అధికారులు అంతరించిపోయిన జాతిగా నమోదు చేశారు.ఐతే అనూహ్యంగా గడచిన ఐదేళ్ళలో తొలిసారి మూషిక జింకలను మళ్ళీ గుర్తించారు.ఇంకా జింకలు ,కణితి లు, సాంబార్ డీర్ లు ,దుప్పులు ,కొండగొర్రెలు ఇక్కడ ఆవాసం ఏర్పరచుకొన్నాయి. నల్లమలలో అత్యంత అరుదైన శ్రీలంకన్ ఫ్లైయింగ్ స్నేక్, అరుదైన జాతికి చెందిన గద్ద లను ,వందలాది రకాల సాలీడు లను మరెన్నో రకాల అరుదైన కీటకాలను శాస్త్రవేత్తలు నల్లమల అభయారణ్యంలో కనుగొన్నారు.వీటిలో మెటోక్రొమాస్టిస్ నైగ్రోఫి యొరేటో, మారస్ శ్రీశైల యెన్సిస్(సాలీడు), నాగార్జునసాగర్ రేజర్(పాము), స్లెండర్ కోరల్ స్నేక్ (పాము), ఫ్రీనికస్ ఆంధ్రాయెన్సిస్(సాలీడు), పోయిసిలోథీరియా నల్లమలైయెన్సిస్(సాలీడు), సిరాప్టిరస్ లాటిప్స్ (కీటకాలు), డారిస్తీన్స్ రోస్ట్రాటస్(గొల్లభామ), శ్రీలంకన్ ఫ్లైయింగ్ స్నేక్, టు స్పాటెడ్‌బార్బ్ అనే అరుదైన చేప, నీటి పిల్లులు, కొండ గొర్రెలు ముఖ్యమైనవి. నల్లమలలో మొత్తం సుమారు 55 క్షీరద జాతులు,200 పైగా పక్షుల రకాలు, 18 రకాల ఉభయచర జీవులు, సరీసృపాలు, లక్షకు పైగా కీటక జాతులు ఉన్నాయి.ఇంతటి సుందరమైన నల్లమలలో విహరించి సందర్శకులకు అడవుల ప్రాముఖ్యత పర్యావరణ పరిరక్షణ గురించి తెలుసుకోవడం తో పాటు వారికి వినోదం , విజ్ఞానం కూడా అందించాలనే లక్ష్యంతో అటవీ శాఖ, ఆంధ్రప్రదేశ్ ఎకో టూరిజం సంయుక్తంగా ఏర్పాటు చేసిందే తుమ్మలబయలు లోని జంగిల్ సఫారీ. జులై ఆగస్ట్ నెలలు మినహా మిగతా రోజులలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సఫారీ అందుబాటులో ఉంటుంది. ఒకేసారి ఆరుగురిని వాహనంలో తీసుకెళ్తారు. ఆరుగురికి కలిపి ప్యాకేజీ ధర రూ.2400గా ఉంది. సందర్శకులు ఆన్ లైన్ లో గానీ,ఆఫ్ లైన్ లో గానీ టికెట్లు పొందవచ్చు.

జులై ఆగస్ట్ నెలలు మినహా మిగతా రోజులలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సఫారీ అందుబాటులో ఉంటుంది. ఒకేసారి ఆరుగురిని వాహనంలో తీసుకెళ్తారు.నల్లమల లో జంగిల్ సఫారి.అడవులు,అడవి జంతువుల గురించి వినడమే తప్ప ప్రత్యక్షంగా చూడాలని కలలు కనే వారి కోసం ఏ.పి ఫారెస్ట్ అండ్ ఏ.పి ఎకో టూరిజం శాఖలు సంయుక్తంగా దోర్నాల-శ్రీశైలం రోడ్డులోని తుమ్మలబయలు వద్ద జంగిల్ సఫారీని ప్రారంభించింది.

రెండు గంటల పాటు సాగే ఈ సఫారీలో ఎన్నో మధురస్మృతులు మీ సొంతం చేసుకోవచ్చు.పెద్ద పులి మీ ప్రక్కనుండే వెళ్ళొచ్చు, చిరుత పులి మీ వాహనం పై దూకవచ్చు, ఎలుగు బంటి వెక్కిరించవచ్చు,మూషిక జింక మురిపించవచ్చు. అంతటి అద్భుత అవకాశాన్ని మీకు కల్పిస్తుంది తుమ్మలబయలు లోని నల్లమల అడవులు జీవవైవిధ్యానికి చిరునామ. ఎత్తైన కొండలు, పాతాళాన్ని తలపించే లోయలు ,మహావృక్షాలు, ఔషద మొక్కలు,పచ్చికబయళ్ళు, పారే శెలయేళ్ళు, వన్యప్రాణులు, కరమృగాలు, పక్షులు ,కీటకాల తో పాటు వేలాది జీవజాతులతో అలరారే అందమైన అడవి.

## మెదక్ కోట చరిత్ర ప్రసిద్ధమైనవి



మెదక్ కోట ఒక వారసత్వ నిర్మాణం మరియు మెదక్ పట్టణం యొక్క ప్రసిద్ధ పర్యాటక ఆకర్షణ. ఈ కోట తెలంగాణ ప్రాంతంలో చారిత్రక మరియు నిర్మాణ ప్రాముఖ్యతను కలిగి ఉంది. మెదక్ కోట ఒక కొండ పైభాగంలో గూడు కట్టుకునే భారీ నిర్మాణం.ఈ అపారమైన కోట సుమారు 800 సంవత్సరాల క్రితం మెదక్ లో నిర్మించబడింది, ఇది అప్పటి జిల్లాకు ప్రధాన కార్యాలయంగా ఉంది. ఈ కోట దాని విలక్షణ నిర్మాణంతో ఒకరి దృష్టిని కలిగి ఉంది .12 వ శతాబ్దంలో కాకతీయ పాలకుడు ప్రతాపా రుద్ర హయాంలో ఈ కోట నిర్మించబడింది మరియు దీనిని మొదట తెలుగులో 'మెతుకుదుర్గం' అని పిలిచేవారు. ఇది కాకతీయులకు మరియు తరువాత కుతుబ్ షాహిలకు కమాండ్ పోస్టుగా పనిచేసింది. ఈ కోటలో కుతుబ్ షాహిస్ నిర్మించిన ప్రాంగణంలో 17 వ శతాబ్దపు మసీదు, అలాగే ధాన్యాగారాలు ఉన్నాయి.

**ముఖ్యాంశాలు**

మీరు ఈ అందమైన కోట పైభాగానికి చేరుకోవాలనుకుంటే, 500 కంటే ఎక్కువ మెట్లు మీ కోసం ఎదురుచూస్తున్నందున మీరు మీ శక్తిని పెంచుకోవాలి. ఇది భూమట్టం నుండి సుమారు 90 మీటర్ల ఎత్తులో మరియు కొండ ప్రాంతంలో 100 ఎకరాలలో విస్తరించి ఉంది.మెదక్ కోటలో మూడు ప్రధాన ద్వారాలు ఉన్నాయి, అవి "ప్రథమ ద్వారం", "సింహా ద్వారం", ఈ ప్రవేశ ద్వారాల పైభాగంలో రెండు స్నార్లింగ్ సింహాలను కలిగి ఉంది, అయితే "గజద్వారం" లేదా ఎలిఫెంట్స్ ప్రవేశంలో రెండు ఏనుగులు గంభీరంగా ఇంటర్‌లాక్ చేయబడిన శిల్పం ఉన్నాయి.

ప్రధాన ద్వారం గొప్ప పాలకుడు శ్రీకృష్ణ దేవరాయ నిర్మించిన విజయనగర సామ్రాజ్యం యొక్క చిహ్నం అయిన డబుల్ హెడ్ "గండభేరుండం" ను కలిగి ఉంది. ఇక్కడ, ఒక 17 వ శతాబ్దపు ఫిరంగిని గుర్తించవచ్చు, ఇది 3.2 మీటర్ల పొడవు, దానిపై త్రిశూలం చెక్కబడి ఉంటుంది.ఈ కోట సహజ స్థలాకృతిని ఉపయోగించుకుంటుంది, ఎందుకంటే రాతి ఉపరితలం సహజ రక్షణను అందిస్తుంది. పురాతన మెదక్ కోటలో ఒక చిన్న సరస్సు, బారక్(సిపాయిలు ఉండే శాల)మరియు గిడ్డంగి కూడా ఉన్నాయి.

**ఎలా చేరుకోవాలి**

మెదక్ కోట మెదక్ పట్టణంలో ఉంది, ఇది హైదరాబాద్ నుండి రహదారి ద్వారా చేరుకోవచ్చు, ఇది దాదాపు 96 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇది హైదరాబాద్ నగరం నుండి ఒకటిన్నర గంటల ప్రయాణంలో చేరుకోవచ్చు.

**ఎక్కడ ఉండాలి**

మెదక్ వద్ద హరితా వసతి గదులు మెదక్ కోట గోడలకు దగ్గరగా నిర్మించబడ్డాయి, అద్భుతమైన వారసత్వ నేపథ్యం మధ్య అసమానమైన వాతావరణాన్ని అందిస్తున్నాయి. ఇక్కడ చక్కగా నిర్వహించబడుతున్న హరితా హెరిటేజ్ హోటల్ సూట్లు వసతి కోసం ఈ హోటల్‌ను ఎంచుకునే పర్యాటకులకు గరిష్ట సౌకర్యాన్ని అందిస్తాయి.

# హనీమూన్‌కు వెళ్లాలనుకుంటే.. ఈ అందమైన దేశాలున్నాయి కదా..!









కొత్తగా పెళ్లైన జంటలు సమ్మర్లో హనీమూన్ వెళ్లాలనుకుంటున్నారా? విదేశాల్లో విహరించాలని ప్లాన్ చేస్తున్నారా.. అయితే ప్రపంచంలోనే ఈ సుందర ప్రదేశాల్లో మీకు నచ్చిన వాటిని సెలెక్ట్ చేసుకోండి.. మీ పార్ట్నర్‌తో రిలేషన్‌ను మరింత స్ట్రాంగ్‌గా మార్చుకోండి..

వేసవిలో హనీమూన్‌కు వెళ్లాలనుకుంటే.. ఈ అందమైన దేశాలున్నాయి కదా..!

నూతన వధూవరులు లేదా జంటలు వేసవిలో విదేశీ టూర్ ప్లాన్ చేస్తున్నట్లయితే ఇక్కడ పేర్కొన్న దేశాలను ఒకసారి పరిశీలించండి. ఈ దేశాల్లో మీ ఏకాంతానికి లోటుండదు. అలాగే అవి మీ ప్రియమైనవారితో పాటు మిమ్మల్నీ మంత్రముగ్ధులను చేస్తాయనడంలో సందేహం లేదు. అక్కడి సందర్శనా స్థలాలు, ఉత్కంఠభరితమైన సహజ దృశ్యాలు, రోమన్ ఆర్కిటెక్చర్, శృంగారభరితమైన ప్రదేశాలు మిమ్మల్ని మరింత రెచ్చగొడతాయి. ఆ దేశాలేవో ఇక్కడ చూద్దాంపదండి.

ఇటలీ..ప్రపంచంలోని అత్యంత శృంగారభరితమైన గమ్యస్థానాల్లో ఇటలీ ఒకటి. ఇది ఐరోపాలోని అద్భుతమైన దేశం కూడా. ఇది నూతన జంటల ఏకాంతానికి తగిన ప్రదేశంగా చెప్పవచ్చు. ఇటలీలోని వెనిస్, మిలన్, ఫ్లోరెన్స్ వంటి అద్భుతమైన నగరాలు శృంగారభరితమైన గమ్యస్థానాలను కలిగి ఉంది.

మీరు భారతదేశం వెలుపల హనీమూన్ గురించి ఆలోచిస్తుంటే తప్పకుండా ఇటలీని ఎంచుకోవచ్చు. అలాగే, మే నుండి సెప్టెంబర్ వరకు ఇటలీని సందర్శించడానికి ఉత్తమ సమయం. ఢిల్లీ లేదా ముంబై నుండి ఇటలీకి నేరుగా వెళ్లొచ్చు.

గ్రీస్..గ్రీస్..గ్రీస్‌లో సుమారు 6 వేల వరకు అద్భుతమైన దీవులు ఉన్నాయి. వాటిల్లో 227 మాత్రమే నివాసయోగ్యమైనవి. అక్కడి క్రిస్టల్ క్లియర్ బీచ్‌లు, ఎత్తైన పర్వతాలు, బహుసుందరమైన రిసార్టులు, పురాతన శిధిలాలు తప్పకుండా ఆకట్టుకుంటాయి.

దీంతో ఈ ప్రదేశం కొత్త దంపతులకు విహరించడానికి చెప్పుకోదగ్గ విధంగా ఉంటుంది. ఇక్కడ ప్రైవసీ కోరుకునేవారికి ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఇది కూడా మే నుండి సెప్టెంబర్ వరకు సందర్శించడానికి ఉత్తమంగా ఉంటుంది. అక్కడ ఏథెన్స్, పార్థినాన్, మెటియోరా, మ్యూజియాలు, ప్లాకా, టెంపుల్ ఆఫ్ హెఫెస్టస్ ప్రధాన ఆకర్షణలు.

**స్పెయిన్..**

స్పెయిన్..స్పెయిన్ అన్యదేశ బీచ్‌లు, మంచు పర్వతాలు, ఆహ్లాదకరమైన రాత్రులకు ప్రసిద్ధి చెందింది. అక్కడ అనేక సందర్శనీయ ప్రదేశాలను చూడొచ్చు. స్పెయిన్‌లో మీ ప్రియమైనవారితో కలిసి లగ్జరీ హోటళ్లు లేదా రిసార్ట్‌ల్లో విడిది చేస్తే జీవితాంతం గుర్తుండిపోయే మధురక్షణాలు సొంతం చేసుకోవచ్చు. అవి జంటల విడిదికి సరైనవి. స్పెయిన్‌లోని ప్రతి టూరిస్ట్ స్పాట్ అద్భుతమైన డిజైన్, ఆర్కిటెక్చర్‌లు కలిగి ఉంటాయి. ఇది మే నుండి జూలై వరకు సందర్శించవచ్చు. అక్కడ టెనెరిఫే, కానరీ ఐలాండ్, మాడ్రిడ్, టోలెడో, కోస్టా గలీసియా, అలికాంటే ప్రధాన ఆకర్షణలుగా ఉన్నాయి. వాటిని తప్పక సందర్శించండి. (

**స్విట్జర్లాండ్..**

స్విట్జర్లాండ్..ప్రపంచంలోని అత్యంత ఆకర్షణీయమైన విదేశీ గమ్యస్థానాల్లో స్విట్జర్లాండ్ ముందువరుసలో ఉంటుంది. అది అద్భుతమైన ప్రకృతి దృశ్యాలకు, మైమరపించే హిమాలయ పర్వతాలకు ప్రసిద్ధి చెందింది. దీంతో ఇక్కడ హనీమూన్ చేసుకోవాలనుకునే జంటలు చాలా మంది ఉంటారు. అలాగే స్విట్జర్లాండ్ అద్భుతమైన సాహసయాత్రలకు కూడా పేరుగాంచింది. అక్కడ ట్రెక్కింగ్, మౌంటెనింగ్, బైకింగ్ వంటి సాహసాలు చేయొచ్చు.ఇది జూన్ నుండి సెప్టెంబర్ వరకు గొప్ప వీక్షణలను కలిగి ఉంటుంది. చూడాల్సినవాటిల్లో లూసర్న్ మ్యూజిక్ ఫెస్టివల్, జెనీవా, జ్యూరిచ్, లౌసాన్‌ను అస్సలు మిస్ చేసుకోవద్దు.

**లండన్..**

లండన్..ఇంగ్లండ్ రాజధాని లండన్ కొత్త దంపతులకే కాకుండా ఎవరికైనా ఇట్టే నచ్చుతుంది. ఈ నగరం ప్రధానంగా అనేక రోమన్ శైలి భవనాలను కలిగి ఉండటంతో చూడముచ్చటగా ఉంటుంది. ఇది ఏటా 15.3 మిలియన్ల అంతర్జాతీయ సందర్శకులను ఆకర్షిస్తుంది. దీంతో ఇది విదేశీ గమ్యస్థానాల్లో ఎలా ఉంటుందో మీరే అర్థం చేసుకోవచ్చు. లండన్‌ను సందర్శించడానికి మే నుండి అక్టోబర్ వరకు బాగుంటుంది. లండన్‌ను సందర్శించినప్పుడు లండన్ ఐ, టవర్ ఆఫ్ లండన్, బ్రిటిష్ మ్యూజియం, క్రిస్టల్ పార్క్, గోల్డర్స్ హిల్స్ పార్క్ వంటివి చూసి తీరాల్సిందే. ఇవన్నీ కొత్త జంటలకు మంచి వెకేషన్ అందించడమే కాకుండా వారు ఏకాంతంగా గడపడానికి గొప్ప పర్యాటక ప్రదేశాలుగా నిలుస్తాయి

# శివ శక్తి రేఖ ఉండే శివాలయాలు ఏవి.. అవి ఎక్కడున్నాయంటే...





మన దేశంలోని అనేక శివాలయాలు జ్యోతిర్లింగాలతో సంబంధాలను కలిగి ఉన్నాయి. అందులోనూ రామేశ్వరం నుంచి కేదార్‌నాథ్ మధ్య ఏడు శివాలయాలున్నాయి. అవన్నీ ఒకే రేఖపై ఉండటం విశేషం. ఈ 7 శివాలయాలకు, జ్యోతిర్లింగాలకు ఉన్న సంబంధమేంటో ఇప్పుడు తెలుసుకుందాం.. భారతదేశంలో పూర్వకాలం నుంచి ఎన్నో పురాతన ఆలయాలు ఉన్నాయి. వాటి నిర్మాణాలు, అందులో కొన్ని రహస్యాలు ఇప్పటికీ మిస్టరీగానే మిగిలిపోయాయి. వాటిలో అన్నింటికంటే ముఖ్యమైనవి శివాలయాలు, జ్యోతిర్లింగాలు.

ఈ దేవాలయాల్లో అనేక రహస్యాలు దాగున్నాయి. ముఖ్యంగా ఉత్తరభారతంలోని కేదార్‌నాథ్ ఆలయం నుంచి దక్షిణ భారతదేశంలోని రామేశ్వరం మధ్య లోతైన రహస్యాలున్నట్లు పెద్దలు చెబుతారు. కేదార్‌నాథ్, రామేశ్వరం రెండూ కూడా శివాలయాలే. ఈ రెండు ఆలయాల మధ్య దూరం దాదాపు 2,382 కిలోమీటర్లు. ఈ రెండు జ్యోతిర్లింగాల మధ్య ఏడు శివాలయాలున్నాయి. ఇవి కేదార్‌నాథ్, రామేశ్వరాన్ని కలుపుతాయని చాలా మంది నమ్ముతారు.

ఈ ఏడు ఆలయాలు ఒకే సరళ రేఖలో ఉండటం గమనార్హం. అంతేకాదు పంచభూతాలు(అగ్ని, నీరు, గాలి, భూమి, ఆకాశం) అని పిలిచే 5 దేవాలయాలు కూడా ఉండటం మరో విశేషం. ఈ సందర్భంగా 7 శివాలయాలు కేదార్‌నాథ్ మరియు రామేశ్వరాన్ని ఎలా కలిపాయో ఇప్పుడు తెలుసుకుందాం...

**దాదాపు 4 వేల ఏళ్ల క్రితం..**

ఈ ఏడు శివాలయాలు ఒకే సరళరేఖలో ఉండటం యాదృచ్ఛికం అయితే కాదు. ఎందుకంటే ఈ శివాలయాలు దాదాపు 4 వేల సంవత్సరాల క్రితం నిర్మించబడ్డాయి. ఈ సమయంలో ఒక ప్రదేశం అక్షాంశం, రేఖాంశాలను కొలిచేందుకు టెక్నాలజీ అందుబాటులో లేవు. అయినా కూడా ఈ ఆలయాలు స్పష్టమైన సరళ రేఖలో నిర్మించబడ్డాయి.

ఈ ఆలయాన్నీ ఒకే వరుసలో ఉన్నాయి. ఇవన్నీ వేర్వేరు సమయాల్లో స్థాపించబడినవి. అయితే ఈ ఆలయాలు ఏమైనా ప్రత్యేకమైన ఆలోచనతో నిర్మించబడ్డాయా లేదా అది కేవలం యాదృచ్ఛికంగా జరిగిందా అనేది చెప్పడం కొంత కష్టం.

అయితే ఈ ఆలయాల నిర్మాణం జరిగినప్పుడు అక్షాంశ, రేఖాంశాలను బట్టి ఏడు శివాలయాలను 'శివశక్తి రేఖ' అని పేర్లతో పిలిచారు. ఈ రేఖకు ఒక చివర ఉత్తరాన కేదార్‌నాథ్, దక్షిణాన రామేశ్వరం జ్యోతిర్లింగాలు ఉన్నాయి. ఈ శివ రేఖ ఉత్తరం నుంచి దక్షిణాన్ని కలుపుతుంది.

**కేదార్‌నాథ్ ఆలయం..**

ఉత్తరాఖాండ్‌లోని రుద్ర ప్రయాగ్ జిల్లాలో కేదార్‌నాథ్ ఆలయం ఉది. ఈ ఆలయాన్ని అర్ధ జ్యోతిర్లింగం అంటారు. ఈ ఆలయాన్ని జనమేజయుడు నిర్మించాడని, ఆది శంకరాచార్య పునర్నిర్మించాడని చెబుతారు. ఈ దేవాలయంలో భక్తులకు ఆరు నెలలు మాత్రమే దర్శించుకునందుకు అనుమతిస్తారు. మిగిలిన ఆరు నెలలు ఈ ఆలయ తలుపులు మూసుకునే ఉంటాయి. ఈ ఆలయం 79.0669 డిగ్రీల రేఖాంశంలో ఉంటుంది.

**కాళేశ్వరం..**

తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గోదావరి నదీ తీరాన కాళేశ్వరాలయంలో త్రిలింగదేశంగా ఈశ్వరుడు పూజలందుకుంటున్నాడు. అంటే మూడు లింగాల భూమి అని అర్థం. ఇక్కడి రెండు శివ లింగాలు శివుడు మరియు యమ చిహ్నంగా పరిగణించబడతాయి.

**శ్రీకాళహస్తీశ్వర ఆలయం..**

ఈ దేవాలయం ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లాలోని శ్రీకాళహస్తిలో ఉంది. ఇది తిరుపతి పుణ్యక్షేత్రం నుంచి దాదాపు 40 కిలోమీటర్ల లోపు దూరంలో మాత్రమే ఉంది. ఈ దేవాలయం పంచ భూతాలలో వాయు మూలాకానికి ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయం 79.6983 డిగ్రీల రేఖాంశంలో ఉంది.

**ఏకాంబరేశ్వర ఆలయం..**

ఈ ఆలయంలో పరమేశ్వరుడు భూమి మూలక రూపంలో పూజలందుకుంటారు. ఈ శివాలయాన్ని పల్లవ రాజులు నిర్మించారని చరిత్ర ద్వారా తెలుస్తోంది. ఆ తర్వాత చోళులు, విజయనగర రాజులు దీన్ని మెరుగుపరిచారు. ఈ ఆలయం 79.42'00' రేఖాంశంలో ఉంది.

**అరుణాచలేశ్వరుని ఆలయం..అరుణాచలేశ్వరుని ఆలయం..**

ఈ శివాలయాన్ని తమిళ రాజ్యానికి చెందిన చోళవంశస్తులు నిర్మించారు. ఈ ఆలయం 79.0677 డిగ్రీల రేఖాంశంలో ఉంది. ఇక్కడి శివుడిని పూజించడం వారికి అనేక శుభ ఫలితాలు కలుగుతాయని చాలా మంది నమ్ముతారు.

ఈ ఆలయం చుట్టూ గిరి ప్రదక్షిణలు చేయడం వల్ల శుభ ఫలితాలొస్తాయని పండితులు చెబుతారు. ముఖ్యంగా పౌర్ణమి తిథి వేళ ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

**నటరాజ ఆలయం..**

తమిళనాడులోని చిదంబరంలో ఉన్న ఈ శివాలయం ఖగోళ మూలాకానికి ప్రసిద్ధి చెందింది. ఇక్కడ శివుడిని నటరాజ రూపంలో కొలుస్తారు. ఈ ఆలయం 79.6935 డిగ్రీల రేఖాంశంలో ఉంది.

**రామేశ్వరం..**

రామేశ్వరంలోని ఈ ఆలయంలో శివలింగాన్ని శ్రీరాముడు ప్రతిష్ఠించాడని, ఈ ఆలయాన్ని పాండవులు నిర్మించారని చరిత్ర ద్వారా తెలుస్తోంది. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఇది కూడా ఒకటి. ఈ ఆలయం 79.3174 డిగ్రీల %జు% రేఖాంశంలో ఉంది.

## ప్రతిరోజూ ఈ పనులు చేస్తే లక్ష్మీదేవిని ప్రసన్నం చేసుకోవచ్చు...!





మనలో ప్రతి ఒక్క వ్యక్తి మంచి ఆదాయం కావాలని కోరుకుంటాడు. అయితే లక్ష్మీదేవి అనుగ్రహం ఉన్న వారికి మాత్రమే వారి జీవితంలో భారీగా సంపద లభిస్తుంది. ఎందుకంటే సంపదకు దేవతగా లక్ష్మీదేవినే భావిస్తారు. హిందూ పురాణాల ప్రకారం, లక్ష్మీదేవి ఆశీస్సులు ఉండే వారికి తమ జీవితంలో ఎప్పటికీ ధనానికి, ధాన్యానికి కొరత అనేదే ఉండదు. అందుకే అందరూ లక్ష్మీదేవిని నిత్యం భక్తి శ్రద్ధలతో కొలుస్తారు. అయితే ఆ తల్లి ఎక్కువ సమయం ఒకే చోట ఉండదు. అందుకే ఆ లక్ష్మదేవి మీ ఇంట్లో ఎక్కువ సమయం ఉండేందుకు శాస్త్రాల ప్రకారం కొన్ని పనులు చేయాలి. అప్పుడే లక్ష్మీదేవి ప్రత్యేక అనుగ్రహం మీపై ఉంటుంది. మీ ఇంట్లో ఆనందం, శ్రేయస్సు కూడా ఉంటాయి.

శాస్త్రాల ప్రకారం తులసి దేవిని లక్ష్మీ స్వరూపంగా భావిస్తారు. తులసి మొక్క ఉన్న ఇంట్లో విష్ణుమూర్తి అనుగ్రహం కచ్చితంగా ఉంటుంది. అందుకే మీ ఇంట్లో తులసి మొక్కను నాటాలి. ప్రతిరోజూ తులసి మొక్కకు పూజ చేసి నీరు సమర్పించాలి. తులసిని ఇంటికి ఈశాన్య దిశలో నాటాలి. ఆదివారం, బుధవారాల్లో తప్ప తులసి మొక్కను తాకడం వల్ల మీ శరీరం శుద్ధి అవుతుందని, రోగాలు దూరమవుతాయని చాలా మంది నమ్ముతారు. తులసి దర్శనం వల్ల పాపాలు తొలగిపోతాయి. ఈ కారణంగా మీ ఇంటి ప్రాంగణంలో తులసి మొక్కను నాటాలి. శాస్త్రాల ప్రకారం, మీ ఇంట్లో ప్రతికూల శక్తులను తొలగించడానికి ఆవు పేడతో చేసి బెరణిపై ధూపం కాల్చాలి. ఆ పొగ ఇంట్లోని ప్రతి మూలకు చేరేలా చూడండి. ఈ పనిని ప్రతి మంగళవారం, గురువారం, శనివారం రోజున చేయాలి. దీని వల్ల మీ ఇంట్లో ప్రతికూల శక్తులు తొలగిపోయి సానుకూల వాతావరణం ఏర్పడుతుంది. అంతేకాదు మీ ఇంటి పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలి.దీపం వెలిగించాలి..లక్ష్మీదేవి ప్రత్యేక అనుగ్రహం కావాలనుకునే వారు ప్రతి శనివారం సాయంత్రం ఇంటి ప్రధాన ద్వారం దగ్గర అరలి చెట్టు కింద ఆవాల నూనె దీపం వెలిగించాలి. అరటి చెట్టు కింద దీపం వెలిగించిన తర్వాత ఆ చెట్టుకు మూడుసార్లు ప్రదక్షిణలు చేయాలి. ఇలా చేయడం వల్ల లక్ష్మీదేవి ప్రత్యేక అనుగ్రహం మీపై ఉంటుంది.శాస్త్రాల ప్రకారం, ప్రతి నెలా మీ వేతనంలో కొంత భాగాన్ని దేవుని పేరు మీద ఆలయానికి విరాళంగా ఇవ్వాలి. దీని వల్ల దేవుడి దయ మీపై ఉండేలా చేస్తుంది. మీ దగ్గర ఉన్న ఆదాయాన్ని కొంత భాగం సామాజిక సేవకు, మరికొంత భాగం ఖర్చులకు, పెట్టుబడులకు ఉపయోగించాలి. ఇలా చేయడం వల్ల మీరు లక్ష్మీదేవి ఆశీస్సులను పొందుతారు.పైన చెప్పిన నాలుగు పరిహారాలను ప్రతిరోజూ భక్తి శ్రద్ధలతో చేయడం వల్ల లక్ష్మీదేవి అనుగ్రహాన్ని పొందొచ్చు. మీరు కూడా లక్ష్మీదేవి ప్రత్యేక ఆశీస్సులు కావాలంటే ఇవి ప్రయత్నించండి.. మంచి ఫలితాలను పొందండి...

## బద్రినాథ్ రహస్యాలేంటో తెలుసా... ఈ గుడిని 6 నెలల పాటు ఎందుకని మూసేస్తారంటే...




హిందూ మతాన్ని విశ్వసించే వారిలో ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఒక్కసారైనా ఛార్‌థామ్ యాత్రను చేయాలని కోరుకుంటారు. ఇప్పటికే ఏప్రిల్ మాసంలో ఈ యాత్రకు వేలాది మంది భక్తులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఈ చార్‌థామ్ యాత్రలోని పవిత్ర పుణ్యక్షేత్రాలలో బద్రినాథ్ ఒకటి. హిందూ పురాణాల ప్రకారం, శ్రీ మహా విష్ణువుకు సంబంధించిన ప్రధాన ప్రదేశం. బద్రినాథ్ విష్ణువుకు సంబంధించిన 24 అవతారాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. ఇందులో నర, నారాయణు బ్బుషులే నివాసం ఉండేవారు.

హిందూ మత విశ్వాసాల ప్రకారం, నారాయణుడు ఈ ప్రాంతంలో నరునితో కలిసి తపస్సు చేశాడు. ఇదిలా ఉండగా బద్రినాథ్ ఆలయానికి సంబంధించిన ఎన్నో విశేషాలు.. వింతలు.. రహస్యాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం...

**మూడు ప్రధాన ద్వారాలు తెరచుకోవాలంటే...**

ఈ ఏడాది బద్రినాథ్ ఆలయ తలుపులు 27 ఏప్రిల్ 2023న తెరవనున్నారు. సాధారణంగా ఏ గుడి తలుపులైనా తాళపు చెవితో తెరుస్తారు. కానీ బద్రినాథ్ ఆలయ తలుపులు మాత్రం మూడు తాళాల ద్వారా తెరవబడుతుంది. ఇందులో మరో ఆసక్తికరమైన విషయమేమిటంటే.. ఈ మూడు కీలు ముగ్గురు వేర్వేరు వ్యక్తుల దగ్గర ఉంటాయి. స్థానికుల సమాచారం మేరకు.. ఒక తాళపు చెవి తెహ్రీ రాజ్ కుటుంబ పూజారి దగ్గర ఉంటుంది. మరో కీ బద్రినాథ్ థామ్ మెహతార్ వద్ద ఉంటుంది. ఇంకో తాళపు చెవి హక్ భండారీ ప్రజల దగ్గర ఉంటుంది. ఈ గుడి తలుపులను కేవలం ఒక తాళపు చెవితో తెరవలేరు. మూడు తాళపు చెవులు ఉంటేనే ఈ బద్రినాథ్ ఆలయ తలుపులు తెరచుకుంటాయి.

**నెయ్యి చెక్కు చెదరకుండా ఉంటే...**

బద్రినాథ్ ఆలయ తలుపులు మూసివేయడానికి ముందు శ్రీ మహా విష్ణువు విగ్రహానికి నెయ్యి పూస్తారు. అనంతరం ఆరు నెలల తర్వాత ఈ ఆలయ తలుపు తెరిచినప్పుడు పండితులు మాత్రమే ముందుగా గుడిలోకి ప్రవేశిస్తారు. అప్పుడు విగ్రహానికి పూసిన నెయ్యి చెక్కు చెదరకుండా ఉండిపోతే దేశం సుభిక్షంగా ఉంటుందని నమ్ముతారు. మరోవైపు నెయ్యి తక్కువగా లేదా పొడిగా ఉంటే దేశంలో అధిక వర్షపాతం సంభవిస్తుందనడానికి సంకేతంగా భావిస్తారు.

ప్రతి సంవత్సరం బద్రినాథ్ ఆలయంతో సహా కేధారనాథ్, గంగోత్రి, యమునోత్రి ఆలయాల తలుపులు ఆరు నెలల పాటు భక్తుల దర్శనానికి నోచుకోకుండా మూసివేయబడతాయి. హిందూ మత విశ్వాసాల ప్రకారం, బద్రీనాథ్ విశ్వంలోని ఎనిమిదో వైకుంఠంగా పిలువబడుతుంది. ఇక్కడ శ్రీ మాహా విష్ణువు 6 నెలలు నిద్రపోతారు. మరో నెలలు మాత్రమే మేల్కొని ఉంటారు. అంతేకాదు శీతాకాలంలో విపరీతంగా మంచు కురవడం వల్ల ఈ ఆలయ తలుపులు మూసివేయబడతాయి.

**బద్రినాథ్ యాత్ర వల్ల కలిగే ప్రయోజనాలు..**

బద్రినాథ్ ఆలయం ఉత్తరాంచల్‌లోని అలకానంద నది ఒడ్డున నర, నారాయణ అనే రెండు పర్వతాల మధ్య ఉంది. ఇక్కడ నర–నారాయణ విగ్రహాల్ని పూజిస్తారు. ఈ ఆలయంలో శ్రీ హరి విగ్రహం చతుర్భుజ ధ్యానంలో కూర్చున్న శాలిగ్రామ రాతితో చేయబడింది. ఇక్కడికొచ్చిన వారు తమ మనసులో ఏం కోరుకున్న అది కచ్చితంగా నెరవేరుతుందని నమ్ముతారు. బద్రినాథ్ ఆలయాన్ని సందర్శించే భక్తులపై విష్ణువు, లక్ష్మీదేవి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని నమ్ముతారు. ఛార్‌థామ్ యాత్రలో బద్రినాథ్ థామ్ యాత్ర కూడా చాలా ముఖ్యమైనది. ఇది విష్ణు నివాసమే కాదు.. ఇక్కడ విష్ణువుతో పాటు లక్ష్మీదేవి అనుగ్రహాన్ని పొందొచ్చు.

## ఈ నెలలో జగన్నాథ రథయాత్రతో పాటు ఇంకా ఏయే పండగలొచ్చాయంటే...!




హిందూ మతంలో ప్రతి ఒక్క నెలకు ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. ఈ నేపథ్యంలోనే జూన్ మాసంలో కూడా అనేక పండుగలు, గ్రహ సంచారాలు జరగనున్నాయి. ఈసారి జూన్ మాసంలోనే ఆషాఢ ప్రారంభం కానుంది. ఇప్పటికే గురు ప్రదోష వ్రతం, ఏరువాక పున్నమి పండుగలు ముగిసిపోయాయి. సంకష్ఠి చతుర్థి, మిధున సంక్రాంతి, జగన్నాథ రథయాత్ర, వినాయక చతుర్థి, స్కంద షష్ఠి వంటి ముఖ్యమైన పండుగలు, ఉపవాస వ్రతాలు రానున్నాయి. ఈ సందర్భంగా ఈ నెలలో ఉపవాసాలు, పండుగ తేదీల గురించి తెలుసుకుందాం...

జూన్ 2023, గురువారం – నిర్జల ఏకాదశి ఉపవాసం, ప్రదోష వ్రతం
అమెజాన్‌లో క్లాతింగ్, స్మార్ట్ వాచీలు, జ్యువలరీ లగేజీలపై 60% వరకు తగ్గింపు
03 జూన్ 2023, శనివారం – వట్ పూర్ణిమ ఉపవాసం, ఏరువాక పున్నమి
04 జూన్ 2023, ఆదివారం – కబీర్ జయంతి
07 జూన్ 2023, బుధవారం – సంకష్ఠ చతుర్థి
10 జూన్ 2023, శనివారం – కాలాష్టమి
13 జూన్ 2023, బుధవారం – యోగిని ఏకాదశి
14 జూన్ 2023, గురువారం – మిధున సంక్రాంతి, ప్రదోష వ్రతం
16 జూన్ 2023, శుక్రవారం – మాస శివరాత్రి
17 జూన్ 2023, శనివారం – రోహిణి వ్రతం, అమావాస్య తిథి ప్రారంభం
18 జూన్ 2023, ఆదివారం – జ్యేష్ఠ అమావాస్య
19 జూన్ 2023, సోమవారం – ఆషాఢ నవరాత్రులు (గుప్త నవరాత్రులు)
20 జూన్ 2023, మంగళవారం – జగన్నాథ రథయాత్ర
22 జూన్ 2023, గురువారం – వినాయక చతుర్థి
25 జూన్ 2023, ఆదివారం – భాను సప్తమి
28 జూన్ 2023, బుధవారం – ఈద్–ఉల్–అజా(బక్రీద్)
29 జూన్ 2023, గురువారం – గౌరీ వ్రతం ప్రారంభం, దేవశయని ఏకాదశి
30 జూన్ 2023, శుక్రవారం – దేవశయని ఏకాదశి, వాసుదేవ ద్వాదశి
7 జూన్ 2023, బుధవారం – వృషభరాశిలో బుధుడి రవాణా జరగనుంది.
15 జూన్ 2023, గురువారం – మిధున రాశిలో సూర్యుడి సంచారం జరుగుతుంది.
17 జూన్ 2023, శనివారం – కుంభరాశిలో శని తిరోగమనం చెందుతుంది.
19 జూన్ 2023, సోమవారం – వృషభరాశిలో బుధుడి తిరోగమనం కానుంది.
24 జూన్ 2023, శనివారం – మిధునరాశిలో బుధుడి సంచారం కానుంది.